# దేవుని పేరేమి?

"దేవత" ("god") అనే పదానికి ఆరాధింపబడు వస్తువు అని అర్థం. అదే దేవుడు (God) అని చెప్పినప్పుడు, ఒకే సత్యవంతుడు సజీవుడైన దేవుని సూచిస్తుంది. దేవతలనబడినవి అనేకములున్నను "మనకు ఒక్కడే దేవుడున్నాడు. ఆయన తండ్రి; ఆయననుండి సమస్తమును కలిగెను; ఆయన నిమిత్తము మనమున్నాము" (1 కొరింథీ. 8:5, 6). పరలోకపు తండ్రి యొక్క వ్యక్తిగతమైన పేరు ఆయన నిర్గమ. 3:15లో తెలిపాడు: "యెహోవా [YHWH]… నిరంతరము నా నామము ఇదే, తరతరములకు ఇది నా జ్ఞాపకార్థక నామము." దేవుడు ఈ నాల్గు అక్షరాలను "YHWH" ఎలా ఉచ్చరించాడో (సాంకేతికంగా "Tetragrammaton") తెలియబడనిది. అయితే, వాటి భావం ప్రకాశిస్తుంది.

ఉచ్చరణ "యెహోవా" అయ్యున్నట్టయితే "ఆయన ఉండునట్లు చేయువాడు" అని అర్థం. అది దేవుని సృష్టింపగల శక్తి యొక్క ప్రకటన. అలాటి ఒక Being ఉన్నందుకు మనం ఎంత కృతజ్ఞతగలవారం! జీవించియుండడానికి మనం సంతోషిస్తాం. మరియు ఆయన సృజింపగల శక్తి లేకుండ మనం ఉండగలిగే వారం కాదు. "శాశ్వతుడైన దేవుడు నీకు [మనకు] నివాసస్థలము, నిత్యముగనుండు బాహువులు నీ (మన) క్రింద నుండును" (ద్వితీయో. 33:27).

ఆ నాల్గు అక్షరాల ఉచ్చరణ "యెహోవా" అయ్యుంటే, "ఆయన ఉంటునే ఉంటాడు" అని అర్థం, అది ఆయన అనంతానికి, ఆయన స్వయం సమృద్ధికి (చాలినతనానికి) మరియు ఆయన స్వాతంత్ర్యానికి ప్రకటనయై ఉంటుంది. "నేను తప్ప ఏ దేవుడును లేడు" (యెషయా 44:6); "యుగయుగములు నీవే దేవుడవు" (కీర్తన. 90:2). ఆయన ఎలా వచ్చాడో వివరించడానికి మన పరిమితియైన మనస్సులకు అసాధ్యమైయుంటుంది (హెబ్రీ. 11:6), అయితే ఆయన ఉన్నాడే అందుకు మనం ఎంత కృతజ్ఞతగలవారమై ఉండాలి – ఆయన ఉండియున్నాడు, ఉన్నాడు, ఉండబోతాడు! మనం ఉనికిలో లేకుండ అంతరించము అనే నిరీక్షణ ఆయన మీద ఆధారపడియుంది. ఆయన ఉంటూనే ఉండి, ఆయన మనలను ప్రేమిస్తున్నట్టయితే, మనం కూడా నిత్యముంటామనే నిరీక్షణ ఉంటుంది. "నేను జీవించుచున్నాను గనుక మీరును జీవింతురు" (యోహాను 14:19).

బైబిలు ప్రకారం, దేవుని వ్యక్తిగతమైన పేరును ఉచ్చరించిన మానవ జీవి – హవ్వ: కయీను యొక్క జన్మను ప్రకటించుచూ "యెహోవా [YHWH] దయవలన నేనొక కుమారుని కంటిని" (ఆది. 4:1). ఆమె మనుమడైన ఎనోషు యెహోవా [YHWH] నామమున ప్రార్థించాడు (ఆది. 4:26). అబ్రాహాము, ఇస్సాకు, యాకోబు, మరియు యితరులు ఆ నామాన్ని ఉచ్చరించారు (ఆదికాండం 14:22; 15:2; 24:27; 26:28; 27:27; 28:16; 30:24; 31:49), అయితే ఆ నాల్గు అక్షరాలలో YHWH

చుట్టబడియున్న గొప్ప అర్థం వారిలో ఎవరికిని తెలియదు (నిర్గమ. 6:3 చూడు). ఆ నాల్గు అక్షరాల (Tetragrammaton) ప్రాముఖ్యతను దేవునిచే వివరింపబడిన తొలి మనిషి మోషే: "ఉన్నవాడను అనువాడను," "నేను ఉన్నాను ఎందుకంటె నేను ఉన్నాను" (నిర్గమ. 3:14). దేవుడు తన సొంత వ్రేలితో రాతిమీద వ్రాసినప్పుడు తన పవిత్ర నామానికి గౌరవాన్ని నియమించాడు: "నీ దేవుడైన యెహోవా నామమును వ్యర్థముగా నుచ్చరింపకూడదు; యెహోవా తన నామమును వ్యర్థముగా నుచ్చరింపు వానిని నిర్దోషిగా ఎంచడు" (నిర్గమ. 20:7).

"ఆ నామాన్ని" దూషించిన మనుష్యుడు (లేవీయ. 24:11, 16) రాళ్లతో కొట్టి చంపబడ్డాడు. ఆ సంఘటననుండి "ఆ నామము" మానవ పెదవుల మీద ఉండకూడనంత పవిత్రమైనదనే "మూఢ" నమ్మకం బయలుదేరింది. ఏదియెలాగున్నా, ఆయన నామము పలుకకూడనిదిగా దేవుడు చేయలేదు; అది పరిశుద్ధంగా ఉంచాలని మాత్రమే ఆయన ప్రత్యేకించి చెప్పాడు. అయినప్పటికిని, "YHWH" యెహోవా అనే నామం ఎక్కడ వచ్చినా అక్కడ (LORD) **ప్రభువు** అని పెట్టే అలవాటును హెబ్రీయులు పెంపొందించు కున్నారు. తత్ఫలితంగా, ముందుగా ఎరిగియున్న సరియైన ఉచ్చరణ మానవ జ్ఞానంనుండి అంతరించింది. ఈనాటివరకు దేవుడు తొలిగా ఆ నాలుగు అక్షరాలను మోషేకు ఎలా ఉచ్చరించాడో ఎవనికిని తెలియదు.

ఆయన యేసుని లోకంలోనికి పంపినప్పుడు, "తండ్రిని ఘనపరచునట్లుగా అందరును కుమారుని ఘనపరచవలెనని" తండ్రి అభీష్టమయ్యింది, కుమారుని ఘనపరచనివాడు ఆయనను పంపిన తండ్రిని ఘనపరచడు అనే తీర్మానమయ్యింది (యోహాను 5:23). తత్ఫలితంగా, నేడు – క్రొత్త నిబంధన క్రింద – "ప్రభువైన యేసు పేరట" సమస్తాన్ని చేయాలి (కొలస్సీ. 3:17). క్రైస్తవ యుగంలో "YHWH" అనే నామమునకు బదులుగా యేసు నామమును ఉంచి, "ప్రతి నామమునకు పైనామము"గా దాన్ని నిలపడం తండ్రికి అభీష్టమయ్యింది (ఫిలిప్పీ. 2:9).

నూతన యూగారంభపు తొలి దినమున, ఆత్మ, – ప్రేరేపితుడైన పేతురు మారు మనస్సు బాప్తిస్మములనేవి YHWH అధికారంవలన కాకుండ, "యేసు క్రీస్తు నామమున" ఆజ్ఞాపించాడు (అపొ. 2:38). సమరయలో ఫిలిప్పు యొక్క సువార్త ప్రకటన YHWH నామమున కాకుండ, "యేసు క్రీస్తు నామమున" జరిగింది (అపొ. 8:12). నిజంగా, "ఆకాశము క్రింద మనుష్యులలో ఇయ్యబడిన మరి ఏ నామమున రక్షణ పొందలేము" (అపొ. 4:12).

"YHWH" అనే నాలుగు అక్షరాలుగల దేవుని పేరును హెబ్రీ పండితులు భాషా లిపిలోనికి మార్చుకొనక ముందు వారు "JHVH "గా వ్రాశారు. అనేక సంవత్సరాలు అ మాట యొక్క ఉచ్చరణ జాగ్రత్తగా తప్పించబడి, దాని స్థానంలో "LORD" అనే పదం వినియోగించబడింది. ఆ కాలమందు, 1518లో, పెట్రస్ గాలిటినస్ అనే పేరుగల ఒకనికి పదాల కలయిక అనే అలోచన వచ్చింది. ("Lord") ప్రభువు అనే హెబ్రీ పదం నుండి అచ్చు అక్షరాలను తీసికొన్నాడు "JHVH" అనే అక్షరాల్లోనికి చొప్పించాడు. "e" "o" మరియు "a" అనే అచ్చులను "JHVH" అనే అక్షరాలకు ఒక్కొక్క దాని ప్రక్క

ఒక్కొక్కొటిని ఉంచడంవలన “Jehovah” అనే పదం తొలిగా వ్రాయబడింది. “Jehovah” (యెహోవా) అనే పదం బైబిలుకు సంబంధించిన పదం కాదని అనేక మంచి ప్రజలు గ్రహించరు.[1] 1518 పూర్వం వినిపించని మనిషి చేసిన మిశ్రమ జాతి పదమది.

“అంతర్జాతీయ బైబిలు విద్యార్థులు” అని పిలువబడే ఉత్సాహ పూరితులగు మోసపోయిన ఒక తెగ 1931లో (కొలంబస్, ఓహియోలోని సమావేశం) వారి పేరు “యెహోవా సాక్షులుగా” మార్చుకున్నారు. బైబిలు సంబంధం కాని వారు వాడుకుంటున్నట్టు వారికి తెలియలేదు, అయితే, “యెహోవా” అనే పేరును ప్రతి నామముకంటె పై నామంగా వారు గౌరవించనారంభించారు. యేసుకంటె యెహోవాను ఘనపరచాలని వారు పూనుకున్నారు. “YHWH” నుండి తెచ్చిన “యెహోవా” అనే పదం రమారమి 6,823 సార్లు పాత నిబంధనలో కన్పించినా, అలాటిది క్రొత్త నిబంధనలో ఒక్కసారైనా కన్పించదు. బైబిలు అంతటి ప్రకారం నడవాలని యెహోవా సాక్షులు చెప్పుకొంటున్నందున, క్రొత్త నిబంధన లేఖకులు “యెహోవా” అనే పేరు ఉపయోగించక పోవడంతో ధర్మ సంకటంలో పడ్డారు. బైబిలును తాము సొంతంగా తర్జుమా చేసికొనడంవలన ఈ ధర్మ సంకటం నుండి వారు బయటపడ్డారు – క్రొత్త నిబంధనలోనికి “యెహోవా” అనే పేరును 237 సార్లు తెగువగలవారై చొప్పించారు.

క్రొత్త నిబంధన యుగంలో కుమారుని ఘనపరచాలని కోరిన దేవుడు ఈలాటి కల్పనలతో ఆనందించాడు. తాను కోరుకున్న విధంగా ఆయన క్రొత్త నిబంధనను వ్రాయించుకున్నాడు, అన్నిటిలో, ఆయన తన కుమారునికి ప్రాముఖ్యత నిచ్చాడు (కొలస్సీ. 1:18). తాము “క్రైస్తవుల”ని పిలిపించుకొంటూ సకల జనులు క్రీస్తును ఘనపరచాలని దేవుడు నేడు కోరుకొంటున్నాడు (1 పేతురు 4:16). “క్రీస్తు” పేరు లేకుండ “క్రైస్తవులనే” పేరేలేదు. “ప్రభువైన యేసు క్రీస్తు నామమున” తండ్రియైన దేవునికి కృతజ్ఞతాస్తుతులు చెల్లింప వలసిందిగా నేడు మనుష్యులందరు ఆజ్ఞాపింపబడ్డారు (ఎఫెసీ. 5:20).

---

సూచన

[1]A. B. Davidson, *The Theology of the Old Testament* (New York: Scribner, 1926), 47. Petrus Galitinus was a confessor of Leo X.

# దేవత్వమనగా నేమి?

"క్రొత్త నిబంధన పర్యాయ పదాలు" అనే తన ప్రామాణిక గ్రంథంలో, దేవుని పరిపూర్ణతలో వ్యక్తపరచే ఒకే క్రొత్త నిబంధన పదం *theotes* (కొలస్సీ. 2:9) అని రిచర్డ్ సి. ట్రంచ్ అన్నాడు.[1] దాన్ని "దేవత్వమని" (AV, ASVలోను), "దేవుడు" (NASB, NIVలోను) అని తర్జుమా చేయబడింది. దేవుడు (RSV) అనేది *theos* నుండి తీయబడింది, మరియు, "దేవుడు" "ప్రార్థించబడువాడు." "దేవత్వమనే" పదంలో ఎంత చేర్చబడిందనేది ఏ నరునికి తెలియదు. యోబును జోఫర్ యిలా సవాలు చేశాడు: "దేవుని గూఢాంశములను నీవు తెలిసికొనగలవా? సర్వశక్తుడగు దేవునిగూర్చి నీకు పరిపూర్ణజ్ఞానము కలుగునా?" (యోబు 11:7). "దైవభక్తిని గూర్చిన మర్మము గొప్పదైయున్నదని" వ్రాసిన పౌలు మాటలను ఎవడూ తర్కించడు (1 తిమోతి 3:16). తన జీవిత కాలంలో దేవుని గూర్చిన సంపూర్ణతను ఎప్పుడు గ్రహించగలననే యోచనను అతడు వదలివేసినట్టున్నాడు: "ఆహా, దేవుని బుద్ధి జ్ఞానముల బాహుళ్యము ఎంతో గంభీరము; ఆయన తీర్పులు శోధింపనెంతో అశక్యములు; ఆయన మార్గములెంతో అగమ్యములు" (రోమా 11:33).

అనుభవ పూర్వకమైన విధానంలో, తన్నుగూర్చి మనం ఎరగాలని దేవుడు కోరుతున్నాడు అలాగు ఎరిగితేనే మనం పరలోకం వెళ్లగలం. "అద్వితీయ సత్యదేవుడవైన నిన్నును, నీవు పంపిన యేసుక్రీస్తును ఎరుగుటయే నిత్యజీవము" (యోహాను 17:3). అసాధ్యమైన దానిని ప్రేమగల దేవుడు మననుండి కోరడం లేదు. మరియు ఆయన ఆజ్ఞలు భారమైనవి కావు (1 యోహాను 5:3). ఆ మార్గమున పోవు మూఢుడైనను దేవుని గూర్చి రక్షింపబడగల జ్ఞానాన్ని పొందగలడు (యెషయా 35:8). "ఇందు నిమిత్తము మీరు అవివేకులు కాక ప్రభువుయొక్క చిత్తమేమిటో గ్రహించుకొనుడి" (ఎఫెసీ. 5:17).

## "ఎలోహిమ్" అనే పదం

*Theos* అనే గ్రీకు పదం "ప్రార్థింపబడువాడు" అనేదాన్ని సూచిస్తుంది. *'elohim* అనే హెబ్రీ పదంలో ఆలాటి తలంపే ఉంది, "భయపడవలసినవాడు" లేక "పూజింపదగిన వాడు"[2] అని అర్థమిస్తుంది. ఈ విధంగా ఎలోహిమ్ అంటే ఆరాధింపబడువాడు అనే భావం వచ్చింది. ఏదియెలాగున్నా, ఆ పదం వ్యాకరణ ప్రకారము బహువచనమైయుండి అక్షరార్థంగా నిర్గమ. 20:3లో ఉన్నట్టు "దేవుళ్లు" అని అక్షరార్థంగా తర్జుమా చేయ బడుతుంది: "నేను తప్ప వేరొక (*'elohim*) దేవుడు (దేవుళ్లు) నీకు ఉండకూడదు." ఆది కాండం1:1లో: ఖచ్చితంగా అదే రూపం కనబడుతుంది "ఆదియందు దేవుడు (*'elohim*) భూమ్యాకాశములను సృజించెను." ఈ బహువచన రూపాన్ని బట్టి, బైబిలు బహు దేవతా

వాదాన్ని బోధిస్తుందని తప్పుపట్టారు. ఆ ప్రకారమే, "ఆదియందు దేవుళ్లు భూమ్యాకాశము లను సృజించెను" అని ఆదికాండం 1:1ని తర్జుమా చేశారు. ఒకే సత్య దేవుడున్నాడని బైబిల్లోని మిగిలిన లేఖన భాగాలు గట్టిగా చూపుతున్నందున (ద్వితీయో. 6:4; 1 కొరింథీ. 8:6), ఏ పండితుడును ఆదికాండం 1:1ని "దేవుళ్లు" అని తర్జుమా చేయలేదు. ఆదికాండం 1:1 ఎక్కువ మంది దేవుళ్లు అనే సిద్ధాంతాన్ని బోధించనప్పుడు, *'elohim* అనే బహువచన పదం ఎందుకు? సంఖ్యకు సంబంధించిన బహువచనంతో పాటు, ఠీవితోకూడిన బహువచనం, గౌరవపదమైన బహువచనం పురాతనకాలం వారు వాడినట్టు పురాతన వస్తు శాస్త్రం సూచించింది. ఆదికాండం 42:30లో కూడా గౌరవ పదమైన బహువచనం వాడబడింది. అక్కడ "ఆ మనుష్యుడు, ఆ దేశము యొక్క ప్రభువులు, మాతో కఠినముగా మాటలాడెను" అని యోసేపు యొక్క సహోదరులు అక్షరార్థంగా అన్నారు. అయితే, తర్జుమాదారులు ఆ బహువచనాన్ని ఏకవచనానికి మార్చి "ఆ దేశపు ప్రభువు" అని తర్జుమా చేశారు.

దేవునికి (*'eloah*) అనే ఏకవచన పదం లేఖనాల్లో అరుదుగా వినియోగింపబడింది. అయితే బహువచన రూపం మాత్రం 2,570 సార్లు కన్పిస్తుంది. తర్జుమాదారులు ఏకరీతిగా అన్నిచోట్ల ఆదికాండం 1:1 వలెనే తర్జుమా చేసి ఆంగ్లంలో మాత్రం "God" అనే పదంలోని మొదటిదానికి పెద్ద అక్షరం పెట్టారు. ఏ దేవుడైనా లేక అనేక మంది దేవుళ్లు సృష్టికర్తలై ఉంటారని ఏ బైబిలు విద్యార్థియు ఆలోచింపడు.

## ముగ్గురైయున్న

*'Elohim* అనే బహువచనానికి మరొక ప్రాముఖ్యత ఉండవచ్చు. బైబిల్ దేవత్వం ఒక యూనిట్ అయ్యున్నా (*ehad* అని ద్వితీయో. 6:4లోను; *heis* అని 1 కొరింథీ. 8:6లోను), ఆయన ముగ్గురైయున్న – త్రిమూర్తియై ఉన్నాడు. ఆది. 1:26లో, "మనము మన స్వరూపమందు నరులను చేయుదము" అని దేవుడన్నాడు. దేవుని ఆత్మ సృష్టి కార్యములో భాగమైయున్నట్టు బైబిలు రెండో వచనం అంటుంది. తక్కిన వచనాలను బట్టి (యోహాను 1:3; కొలస్సీ 1:16) సృష్టిలో క్రీస్తుకు భాగముంది. గనుక దేవత్వమనేది స్పష్టంగా ముగ్గురుతోకూడిన వ్యక్తియై ఉన్నాడు. ముగ్గురు ఎలా ఒక్కడై, ఒక్కడు ముగ్గురైయున్నాడనేది బయలుపరచబడని విషయం (ద్వితీయో. 29:29), కాని బైబిలు వాస్తవం మాత్రం నిర్వివాదమైనది.

## తండ్రియైన దేవుడు

సమాధానమను బంధమందు సహోదరుల ఐక్యత కంటెను ఎక్కువ ప్రశస్తమైనవి లోబడని విశ్వాసపు అంశాలు, "ఆత్మయు ఒక్కడే ... ప్రభువు ఒక్కడే ... (మరియు) అందరికి తండ్రియైన దేవుడొక్కడే" అనేవి (ఎఫెసీ. 4:4–6). యేసు తాను తండ్రినని చెప్పుకోలేదు. (యెషయా 9:6 లోని "నిత్యుడగు తండ్రి" అనేది "నిత్యత్వానికి తండ్రి"

అని తర్జుమా చేస్తే ఆయన కాలంలేని తనాన్ని అది సూచిస్తుంది) యేసు యొక్క గ్రహింపులో, "తండ్రియనే" (Being) బీయింగ్ తనకు వేరుగా ఉన్నాడు. [యేసు] ఆయన మీద ఆనుకున్నాడు, ఆయనకు ప్రార్థన చేశాడు. యేసు యొక్క విన్నపం, "తండ్రీ" అని (17:1లో ఉన్నట్టు) ప్రారంభమయ్యింది. మరియు ఆయన ప్రసంగాల్లో శ్రోతలకు "మా తండ్రి" మరియు "మా పరలోకపు తండ్రి" అని తెలిపాడు (మత్తయి 5:45, 48). విశ్వం యొక్క దేవుని "మా తండ్రీ" అని సంబోధించుడని తన శిష్యులకు తెలిపారు (మత్తయి 6:9). బేతనీ సమాధుల దొడ్డివద్ద, యేసు కన్నులెత్తి, "–తండ్రీ, నీవు నా మనవి వినినందున నీకు కృతజ్ఞతాస్తుతులు చెల్లించుచున్నాను. నీవు ఎల్లప్పుడును నా మనవి వినుచున్నావని నేనెరుగుదును; ..." (యోహాను 11:41, 42).

సిలువ యొక్క వేదనకు యేసు సమీపిస్తూ ఉండగా, ఆయన యిలా అన్నాడు: "ఇప్పుడు నా ప్రాణము కలవరపడుచున్నది; నే నేమందును? – తండ్రీ, యీ గడియ తటస్థింపకుండ నన్ను తప్పించుము; అయినను ఇందుకోసరమే నేను ఈ గడియకు వచ్చితిని; తండ్రీ, నీ నామము మహిమపరచితినని చెప్పెను" (యోహాను 12:27, 28 ఎ). దేవత్వమంతా యేసు క్రీస్తేనన్న తప్పుడు భావన, యేసు ప్రార్థనకు జవాబు యిచ్చే శబ్దంచేత తప్పుగా రుజువు చేయబడింది – ఆ శబ్దం పరలోకంనుండి యిలా వచ్చింది: "నేను దానిని మహిమపరచితిని, మరల మహిమపరతును ..." (యోహాను 12:28బి). "కాబట్టి అక్కడ నిలుచుండి వినిన జనసమూహము – ఉరిమెను అనిరి. మరికొందరు – దేవదూత ఒకడు ఆయనతో మాటలాడెననిరి." దేవత్వంలోని యిద్దరు సభ్యుల మధ్య జరిగిన ఉత్తర ప్రత్యుత్తరాలను ఆ సంఘటన వివరిస్తుంది.

తండ్రికి అబ్బా అనే అరామి పదంలో అసాధారణమైన సన్నిహితత్వం మరియు పరిచయపు ఫీలింగ్‌ను కనుగొనడానికి కొందరు ప్రయత్నించారు. "అబ్బా" అని అరామిలో అన్నా, *pater* అని గ్రీకులో అన్నా ఫాదర్ అని ఆంగ్లంలో అన్నా సరిగ్గా ఒకే అర్థం. గొల్గొతా ప్రార్థనలో యేసు అరామి, గ్రీకు అనే రెండు భాషల్లోని పద రూపాలను ఉపయోగించాడు (మార్కు 14:36). తనకు వేరుగానున్న (Being) సజీవునకు, మరణము, జీవము అనేవాటిపై అధికారమున్నట్టు యేసు గుర్తించినవానికి ఆయన ప్రార్థించాడు. "తండ్రి"యని ఎవనిని ఆయన పిలిచాడో ఆయనకు పాపములు క్షమించు అధికార మున్నట్టును క్రీస్తు గుర్తించాడు. తన్ను చంపువారి కొరకు సిలువపైనుండి యేసు ప్రార్థించుతూ, "తండ్రీ, వీరేమి చేయుచున్నారో వీరెరుగరు గనుక వీరిని క్షమించమని" పలికాడు (లూకా 23:34). స్పష్టంగా "తండ్రియైన దేవుడు" అని పిలువబడే సర్వోత్కృష్టమైన (Being) సజీవుడు ఉన్నాడు. ఆయన "కుమారుడైన దేవునికిని," "పరిశుద్ధాత్మ దేవునికిని" వ్యత్యాసంగా ఉన్నాడు.

## కుమారుడైన దేవుడు

"... నరులను చేయుదము" (ఆది. 1:26) అని తండ్రియైన దేవుడు అన్నప్పుడు, సృష్టి నిర్మాణ కార్యక్రమములో కుమారుడైన దేవుడు సంబంధం కలిగియున్నట్టు

ముందుగానే గమనించడం జరిగింది. దేవత్వంలోని రెండవ వ్యక్తి పాత నిబంధనలో "యెహోవా దూతగా" తెలియబడినట్టు చాలామంది వ్యాఖ్యాన కర్తలు నమ్ముతారు (ఆది. 16:7; 22:15, 16; 31:11, 13; నిర్గమ. 3:2–4 చూడు). ఏదియెలాగున్నా, "యెహోవా దూత" – కుమారుడైన దేవుడైయున్నట్టయితే, ఆయన ఆరాధనను నిరాకరించే వాడు కాదు (న్యాయాధి. 13:16). యేసును గూర్చి తండ్రియైన దేవుడు, "దేవదూతలందరు ఆయనకు నమస్కారము చేయవలెనని చెప్పుచున్నాడు" (హెబ్రీ. 1:6). యెహోవా దూత ప్రముఖమైన వ్యక్తియేగాని, అతడు దేవత్వంలోని రెండవ వ్యక్తి కాడు.

అగ్ని గుండములో నెబుకద్నెజరు చూచిన నలుగురు మనుష్యులను గూర్చి మాట్లాడినప్పుడు ("నాల్గవ వాని రూపము దేవతల రూపమును పోలినదని" చెప్పాడు; దానియేలు 3:25) KJVలో దేవుని కుమారుని పోలినదనే తర్జుమాను చూచినవారు, షద్రకు, మేషకు, అబెద్నెగోలతో యేసు ఉన్నారని తలంచేలా కొందరిని చేసింది. ఆయన అయ్యుండవచ్చు, కాని అక్షరార్థంగా చూస్తే అది సరిగా ఉన్నట్టు గోచరించదు. నెబుకద్నెజరు ఎరిగినట్టు "నాల్గవవాని రూపము దేవతల రూపమును పోలినది" అనే తర్జుమా సరిపోతుంది. విగ్రహారాధికుడైన నెబుకద్నెజరు దేవత్వంలో రెండవ వ్యక్తియైన దేవుని కుమారుని గూర్చి ఎరగడం అసమంజసం.

పాత నిబంధన దినాల్లో దేవత్వంలోని రెండవ వ్యక్తి చురుకుగా పని చేస్తున్నట్టు స్పష్టంగా ఉంది. ఆయన సృష్టికర్తయై యుండడం మాత్రమే గాక, ఆయన ఇశ్రాయేలీ యులతో అరణ్యంలో ఉన్నాడు. ఆత్మ సంబంధమైన బండగా ఆయన వారిని వెంబడించాడు. ఆ బండలోనుండి నీళ్లను వారు త్రాగారు (1 కొరింథీ. 10:4).

ఒక భావంలో నరులందరు దేవుని కుమారులైయున్నారు (లూకా 3:38 చూడు), మరొక భావంలో దేవదూతలు దేవుని కుమారులనబడ్డారు (యోబు 1:6; 2:1); కాని యేసు మాత్రమే ప్రత్యేకమైన భావంతో దేవుని కుమారుడనబడ్డాడు (కీర్తన. 2:7; యోహాను 1:18). ఆయన ఒక్కడే జనతైక కుమారుడు, ఆయన అద్వితీయుడు. భౌతికంగా పరిశుద్ధాత్మవలన కన్యయైన మరియకు పుట్టాడు (లూకా 1:35). అయితే, ఈ బేత్లెహేము యొక్క ప్రవచన సంఘటన ("నేడు నేను నిన్ను కనియున్నాన"నే ప్రవచనం; కీర్తన. 2:7). ఆనంద భరితుడైన తండ్రికి సంబంధించింది కాదు. కానీ అది ప్రభువైన యేసు పునరుత్థానాన్నీ, దేవుని సముఖంలో కిరీటం ధరింపబడి యాజకుడుగా అభిషేకింపబడిన దానికి పరలోకపు ఆనందాన్ని అలంకార రూపంలో తెలిపేదైయుంది (అపొ. 13:33; హెబ్రీ. 1:5; 5:5).

దేవత్వంలోని రెండవ సభ్యుడుగా ఆయన ఎన్నడును అక్షరార్థంగా కనబడినవాడు కాడు. పుట్టినవాడైన కుమారుడు ఎన్నడును తండ్రియంత వయస్సు గలవాడైయుండడు. యేసు కనబడినవాడైనట్టయితే, ఆయన మొదటివాడైయుండడు (ప్రకటన 1:17). దేవుడు సృష్టించిన దానికి ఆయన ఆరంభమైనవాడు కాడు, కాని ఆయన దానిని ఆరంభించిన వాడైయున్నాడు (ప్రకటన 3:14). ఆయన తానే ఆరంభమైయున్నాడు (ప్రకటన 22:13). ఆయనకు ముందుగా ఉన్నదేదీ లేదు, ఎందుకంటే ఆయన కాలమునకు అతీతుడు (మీకా 5:2; ప్రకటన 1:17). అందువలన, అలంకార భావంలోనే యేసు దేవుని

కుమారుడుగా పిలువబడ్డాడు. ఆయన ఏ భావంతో దేవుని కుమారుడైయున్నాడో, ఆ భావంలో సమస్త నరులకు ఆయన ఎంతో హెచ్చయినవాడును, దేవదూతలకంటె ఎంతో హెచ్చయినవాడైయున్నాడు. ఆయన దేవునికంటె తక్కువవాడు కాడు. తండ్రియైన దేవుని కంటెను, పరిశుద్ధాత్మ దేవునికంటెను ఆయన తక్కువైన దేవత్వంగలవాడు కాడు. మరొక సంతోష భరితమైన ప్రవచనంలో, క్రీ.శ. 30లో పెంతెకొస్తున తన కుమారునికి పట్టాభిషేకం చేయబోయే సమయంలో పలికే మాటలు వ్రాయబడ్డాయి: "దేవా, నీ సింహాసనము నిరంతరము నిలుచును ..." (కీర్తన. 45:6). తండ్రియైన దేవుడు యేసును దేవా అని సంబోధిస్తున్నాడు. దీనిని హెబ్రీ రచయిత యిలా తెలిపాడు: "కుమారుని గూర్చియైతే దేవా, నీ సింహాసనము నిరంతరము నిలుచునది ..." అని ఆయన అన్నాడు (హెబ్రీ. 1:8). కీర్తన. 45:6 RSV తర్జుమాలో తండ్రి, యేసును "దేవా" అని పిలిచేది సంపూర్ణంగా ఎత్తి వేయబడడం దుఃఖకరం: "నీ దైవిక సింహాసనము నిరంతరము నిలుచును." RSV యేసుకు దైవిక సింహాసనాన్ని యిచ్చి, ఆయన దేవత్వాన్ని తీసివేస్తుంది.

క్రీస్తు నరావతారాన్ని గూర్చిన మరొక ప్రవచనం (ఆయన కన్య గర్భాన జన్మిస్తాడనేది; యెషయా 7:14) ఆయన దేవత్వానికి కావలసినది. ఎందుకంటే, ఆయన కన్య గర్భమందే జన్మించలేదనుకో, మనకంటే ఆయన ఎక్కువగా దైవమైయుండడు. ప్రవచనంలోని ఆ వచనమే ఆయనకు "ఇమ్మానుయేలను" పేరునిస్తుంది. అది ఆయన విషయంలో దేవత్వాన్ని సూచించింది: "దేవుడు మనతో ఉన్నాడు" (మత్తయి 1:23). కేవలం యింకా ఏ మర్త్యునికైనా, "ఆశ్చర్యకరుడు, ఆలోచనకర్త, బలవంతుడైన దేవుడు, నిత్యుడగు తండ్రి [నిత్యత్వానికి తండ్రి], సమాధానకర్తయగు అధిపతి" అనే యేసు యొక్క బిరుదులు తగనివైయుండేవే (యెషయా 9:6, 7).

కుమారుడైన దేవుడు నరరూపుదాల్చుతాడనే మరో ప్రవచనం మీకాచే యివ్వబడింది. బేత్లెహేములో జన్మించేవాడు అక్కడ ఆరంభమైనవాడు కాడని, ఆయన పురాతన కాలం మొదలుకొని శాశ్వత కాలం ప్రత్యక్షమౌతూనే ఉన్నాడని ఆ ప్రవక్త తెలిపాడు (మీకా 5:2).

యేసు దేవుని కుమారుడుగా స్పష్టమైన, అయితే, అలంకారికమైన వివరణ ముందుగానే యివ్వబడింది (కీర్తన. 2:7). యేసు బాప్తిస్మం పొందినప్పుడు, వినబడునట్లు తండ్రి ఆ బిరుదునే ఉపయోగించాడు, మరలా రూపాంతరపు కొండమీద కూడా ఆయన (తండ్రియైన దేవుడు) అదే బిరుదును ఉపయోగించాడు (మత్తయి 3:17; 17:5). అదే ప్రత్యేకమైన భావంతో, ఆయన నీళ్లమీద నడచిన పిమ్మట యేసు దేవుని కుమారుడని ఆయన శిష్యులు ప్రకటించారు (మత్తయి 14:33). అలాగే ఫిలిప్పుదైన కైసరయలో, నజరేయుడైన వడ్రంగికి దేవత్వం పేతురు యొక్క ఒప్పుకోలు ఆరోపించింది (మత్తయి 16:16).

యేసుకు యెహోవా సాక్షులు "ఒక దేవత" "a god" (యోహాను 1:1)గా తగ్గించిన లేఖన భాగాన్ని, బైబిలు పండితులు చేసిన సరియైన తర్జుమా యేసు "దేవుడు" అని చూపుతుంది. "ముగ్గురైయున్న" అనే భావనను తొలిగించాలనే ప్రయత్నంలో యెహోవా సాక్షులు బహు దేవతా వాదంలోనికి దిగారు. "దేవుని"నుండి యేసును "ఒక దేవత" (a god)కు తగ్గించడంలో (అసలైన గ్రీకు ప్రకారమని వారంటారు), 6వ వచనం గుండా

దాన్ని తీసికొని వెళ్లలేకపోయారు; ఎందుకంటే బాప్తిస్మమిచ్చు యోహాను "ఒక దేవత" ("a god") వద్దనుండి పంపబడిన మనుష్యుడని తర్జుమా చేయడానికి వారు తెగించారు (అక్కడ గ్రీకు మార్చబడలేదు). పైగా, యోహాను 20:28లో, "నా ప్రభువా, ఒక దేవత" అని తోమా యేసును గూర్చి అన్నట్టు తర్జుమా చేయడానికి వారికి ధైర్యం చాలదు (అక్కడ కూడా గ్రీకు అలాగే ఉండిపోయింది). యేసు కేవలం "ఒక దేవత" ("a god") అని నమ్ముతారేగాని, తోమా అలా తలంచినట్టు వారు చెప్పుకోరు.

ఆయనను దేవునితో సమానునిగా చేయజూచిన ఎవనినైనా యేసు యొక్క శత్రువులు ఎదిరించారు (యోహాను 5:18), అయితే క్రీస్తు యొక్క సహజ గుణం ఎలాటిదంటే – ఆయన దేవునితో సమానుడని చెప్పుకొనడంలో ఏ దోపిడి జరగలేదని పౌలు స్థిరపరచాడు (ఫిలిప్పీ. 2:6). ఈ భావంలో, తానును తండ్రియును ఏకమైయున్నట్టు యేసు అన్నాడు (యోహాను 10:30). వారు ఒక్క వ్యక్తి అయ్యుండడంలో ఏకమైయుండలేదు, కాని తన తండ్రి ఎంతగా దేవత్వపు లక్షణం కలిగియున్నాడో యేసు కూడా అంతే దేవత్వపు లక్షణం కలిగియుండడంలో ఏకమైయున్నారు.

తండ్రితో ఏకమైయున్నట్టు చెప్పుకున్నది తన్ను రాళ్లతో కొట్ట జూచినవారికి ఆయన "దేవుడు" అని చెప్పుకున్నట్టు స్పష్టంగా అర్థమయ్యింది (యోహాను 10:33). భూ సంబంధమైన కుమారుడు తన తండ్రివంటి రక్తమాంసాలు కలిగియున్నట్టే, తన తండ్రివంటి సహజ లక్షణాన్నే యేసు కలిగియున్నాడు (*charakter tes hupostaseos autou;* హెబ్రీ. 1:3) ఆయన తత్వము యొక్క మూర్తిమంతమునైయున్నాడు (the exact duplicate of His substance).

యేసు తన తండ్రి "వంటి" *(homoios)* వాడు అని నాల్గవ శతాబ్దంలో ఆరియస్ వాదించాడు, కాని తన "తండ్రివలె" ఆయన అదే (substance) మూర్తిమంతము కలిగినవాడని అథానియస్ అన్నాడు.[3] దేవుని యొక్క పరిపూర్ణతలో యేసు ఏ కొరత లేనివాడు, ఎందుకంటే దేవత్వము యొక్క సర్వ పరిపూర్ణత శరీరముగా ఆయనయందు నివసిస్తుంది (కొలస్సీ. 2:9).

## పరిశుద్ధాత్మ దేవుడు

భౌతిక సృష్టిలో నిర్మాణం తండ్రియైన దేవుడు, కుమారుడైన దేవుడు పాలుపొందడం మాత్రమేగాక, దేవుని ఆత్మ అని పిలువబడిన ఒక (Being) వ్యక్తి (ఆది. 1:2) కూడా భూమిని కప్పిన అగాధ జలములమీద అల్లాడుతూ ఉండేవాడు. ఈ (Being) వ్యక్తి ప్రాణులను సృజించడంలో పాల్గొన్నాడు (కీర్తన. 104:30; యోబు 33:4). న్యాయాధిపతులను, ప్రవక్తలను ప్రేరేపించుతూ, పరిశుద్ధాత్మ ఇశ్రాయేలీయుల మధ్య నివసించాడు (సంఖ్యా. 11:17, 25, 29; 2 సమూ. 23:2; హగ్గయి 2:5), అయితే ఇశ్రాయేలీయులు తిరుగుబాటు చేసి పరిశుద్ధాత్మను దుఃఖపరచారు (యెషయా 63:10, 11). పరిశుద్ధాత్మ తనను విడిచి పోకుండాలని దావీదు ప్రార్థించాడు (కీర్తన. 51:11).

ఈ (Being) వ్యక్తి, యేసు బాప్తిస్మం పొందినప్పుడు, పావురము ఆకారంలో ఆయన

మీదికి దిగివచ్చి నిలిచాడు (మత్తయి 3:16); ఈ విధంగా క్రీస్తు ఆత్మను కొలత లేకుండ కలిగియున్నాడు (యోహాను 3:34). ఆయన ప్రసంగాలు, కనికరంగల ఆయన కార్యాలు కొంతవరకు సాధ్యం చేయబడ్డాయి. ఎందుకంటే, "**ప్రభువు** ఆత్మ నా మీద ఉన్నద"ని ఆయన చెప్పాడు (లూకా 4:18; అపొ. 10:38 చూడు).

యేసు లోకాన్ని విడిచిపెట్టబోయే సమయాన్ని ఎరిగియుండి, పరిశుద్ధాత్మను గూర్చిన వాగ్దానం ఆయన తన అపొస్తలులకు చేశాడు. పరిశుద్ధాత్మ ఆదరణ కర్తయని, సత్య స్వరూపియైన ఆత్మ అని, లోకం ఆయనను పొందలేదని ప్రభువు వారికి తెలియజేశాడు (యోహాను 14:16, 17; KJV చూడు). ఆయన అపొస్తలులను సర్వ సత్యంలోనికి నడిపిస్తాడు, యేసు వారికి బోధించిన వాటి జ్ఞాపకాలను సంపూర్ణం చేస్తాడు. రాబోయే సంగతులను వారికి తెలుపుతాడు (యోహాను 14:26; 16:13). పరిశుద్ధాత్మ వారిమీదికి రావడాన్ని ముంపు ("బాప్తిస్మం"; అపొ. 1:5బి) అని పిలుస్తారు. ఆయననుండి వారు శక్తి పొందుతారు (8 వ.). అపొస్తలుల ద్వారా ఆయన పని చేయడాన్ని "ఆత్మసంబంధమైన పరిచర్య" అని అంటారు (2 కొరింథీ. 3:8). ఆయనను దూషించడం క్షమాపణ లేనిదై ఉంటుంది (మత్తయి 12:32). ఆత్మ దావీదునందు నివసించడానికి ఒక భావంలో కొంత వ్యత్యాసంగా, క్రొత్త నిబంధన సంఘ సభ్యులు పరిశుద్ధాత్మను పొందుతారు (యోహాను 7:39; అపొ. 2:38; 5:32; గలతీ. 4:6).

ఆత్మకు రక్తమాంసాలు ఉండవు (లూకా 24:39), అయినా, దేవత్వంలోని తక్కిన యిద్దరు సభ్యులకు వేరుగా పరిశుద్ధాత్మకు మనస్సు ఉంది (రోమా 8:27). ఆయనకు సమస్త విషయాలు తెలుసు (1 కొరింథీ. 2:11). ఆయన వినగలడు, మాట్లాడగలడు, ప్రార్థించగలడు (యోహాను 16:13; రోమా 8:26). ఆయన దుఃఖపడగలడు (ఎఫెసీ. 4:30). ఆయన కాలానికి అతీతుడు (హెబ్రీ. 9:14). ఆయనతో అబద్ధమాడితే దేవునితో అబద్ధమాడినట్టు (అపొ. 5:3, 4). దేవత్వంలోనున్న తక్కిన యిద్దరు సభ్యులకంటే ఆయన ఏ మాత్రము తక్కువ దేవత్వంగలవాడు కాడు. నీటి బాప్తిస్మము జరిగించేటప్పుడు పరిశుద్ధాత్మ యొక్క నామం కూడా ఉచ్చరించవలసిందిగా యేసు తెలిపాడు:

> అయితే యేసు వారియొద్దకు వచ్చి – పలోకమందును భూమిమీదను నాకు సర్వాధికారము ఇయ్యబడియున్నది. కాబట్టి మీరు వెళ్లి, సమస్త జనులను శిష్యులనుగా చేయుడి; తండ్రియొక్కయు కుమారునియొక్కయు పరిశుద్ధాత్మయొక్కయు నామములోనికి వారికి బాప్తిస్మమిచ్చుచు నేను మీకు ఏ యే సంగతులను ఆజ్ఞాపించితినో వాటినన్నిటిని గైకొనవలెనని వారికి బోధించుడి. ఇదిగో నేను యుగసమాప్తివరకు సదాకాలము మీతో కూడా ఉన్నానని వారితో చెప్పెను (మత్తయి 28:18–20).

## బాంధవ్యము

దేవత్వంలోని ముగ్గురు వ్యక్తుల మధ్యగల సంబంధమేమి? దేవుడైయుండడంలో, దేవ లక్షణం, స్వభావం కలిగియుండడంలో తండ్రి, కుమార, పరిశుద్ధాత్మలు ఒక్కటే అయ్యున్నా అధికారంలో వారు ఒక్కటే కాదు. ఇప్పుడు, క్రొత్త నిబంధన యుగంలో,

క్రీస్తు అన్నిటిని నింపువాడు (ఎఫెసీ. 1:23) మరియు సర్వములో సర్వమైయున్నవాడు (కొలస్సీ. 3:11). ఆయనను అమర్యాదగా చూడడం తండ్రిని అగౌరవంగా చూచినట్టే ఔతుంది (యోహాను 5:23); అయినా క్రీస్తు దేవునివాడు (1 కొరింథీ. 3:23); మరియు తండ్రి ఆయనకు శిరస్సైయున్నాడు (1 కొరింథీ. 11:3). దేవుడు యేసుకంటే గొప్పవాడు (యోహాను 14:28); ఆయన అందరికంటె గొప్పవాడు (యోహాను 10:29) మరియు అందరికి పైగా ఉన్నాడు (ఎఫెసీ. 4:6). పరలోకమందు సమస్తమును తనకు లోబరచిన తండ్రికి క్రీస్తు తానే లోబడియుంటాడు (1 కొరింథీ. 15:28).

తండ్రియు క్రీస్తును (కలిసి) – ఆత్మను లోకంలోనికి పంపారు (యోహాను 14:16; 15:26), మరియు పరిశుద్ధాత్మ చేయునదంతయు క్రీస్తును మహిమపరచడం (యోహాను 16:14). అందువలన, పరిశుద్ధాత్మకు చేసే ప్రార్థనలు సరియైనవి కావు. నేడు, దేవుని చిత్తంవలన, కుమారుని మీద ప్రతిదీ కేంద్రీకరించబడవలసి ఉంటుంది. తండ్రికి సర్వోత్కృష్టమైన ఆదిపత్యముంది, అయితే క్రైస్తవ యుగంలో, తన కుమారుని తనకంటె కూడా తాత్కాలికంగా హెచ్చించడం ఆయన చిత్తమైయుంది. ఈ పరిస్థితి తీర్పు జరిగేవరకు కొనసాగుతుంది ఎందుకంటే తండ్రి ఎవనికిని తీర్పు తీర్చడుగాని, కుమారుడు తీర్పు తీర్చుతాడు (యోహాను 5:22). అప్పుడు, కాలం అనేది కాలం లేని స్థితికి మార్చబడినప్పుడు, దైవికమైన అధికారపు ఏర్పాటు (తండ్రి నెంబర్ ఒకటి, కుమారుడు రెండు, పరిశుద్ధాత్మ మూడు) అనేది తిరిగి అమలులోనికి వస్తుంది.

---

సూచనలు

[1]Richard C. Trench, *Synonyms of the New Testament* (London: N.p., 1880; reprint, Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1978), 7. [2]William Gesenius, *A Hebrew and English Lexicon of the Old Testament*, trans. Edward Robinson, ed. Francis Brown, S. R. Driver, and Charles A. Briggs (Oxford: Clarendon Press, 1957), 43. [3]క్రీస్తు యొక్క నిత్య స్వభావంపై ఆరియస్ మరియు అథానియస్ అనే వారు భేదాభిప్రాయం కలిగియున్న సంఘ పితరులు. క్రీ.శ. 435లో నైసియా కౌన్సిల్ అధికార పూర్వకంగా ఆరియస్ యొక్క ఉద్దేశాన్ని ఖండించింది. దేవుని యొక్క నిత్యత్వపు దైవికమైన స్వభావాన్ని క్రీస్తు పంచుకోలేదని, ఆయన తక్కువగు స్థానంలో నిలిచియున్నవాడని, సృజింపబడినవాడని ఆరియస్ యొక్క ఉద్దేశం. ఈ ఉద్దేశం తప్పుగా తీర్మానించబడింది.

# దేవుని సహజ గుణములేవి?

## ఆయన ప్రేమ

దేవుని ప్రేమ దాని వెడల్పు, పొడవు, ఎత్తు, లోతులతో పరిశుద్ధాత్మవలన క్రైస్తవుల హృదయాలలోనికి ధారపోయబడినప్పుడు, దేవుని సంపూర్ణతను గూర్చిన గ్రహింపును తెస్తుంది (రోమా 5:5; ఎఫెసీ. 3:18, 19). ఆయన ప్రేమ మానవుని సమస్త జ్ఞానమునకన్న మించినదై ఎంతో గొప్పగా అలోచింపగల మనిషియొక్క అవగాహనను అధిగమిస్తుంది. ఆయన ప్రేమను అభినందించేలా కొన్ని ఉదాహరణలు మనకు సహాయపడతాయి.

**జంతువుల యెడల మనకున్న ప్రేమవలె**

"నీతిమంతుడు తన పశువుల ప్రాణమును దయతో చూచును భక్తిహీనుల వాత్సల్యము క్రూరత్వమే" (సామెతలు 12:10). నీతిమంతుడు తన జంతువుల యెడల శ్రద్ధ చూపుతాడు; అతడు వాటికి విశ్రాంతినిస్తాడు, నీళ్లు పెడతాడు, మేపుతాడు, ఏదైనా అసౌకర్యంగా ఉంటే దాని విషయంలో అక్కర చూపుతాడు. పక్షిని, కుక్కను, పిల్లిని, గుర్రాన్ని, ఎద్దును కలిగియున్నవారి విషయంలో యిది నిజం. ఆ పెంపుడు జంతువు పట్ల మనిషి కనుపరచే అక్కర ఎలాటిదో దేవుడు నరుల యెడల చూపు అక్కర అలాటిదై యుంటుంది.

గుర్రాన్ని లేక కంచరగాడిదను వశపరచుకొనడానికి, "వాటి నోరు వారుతోను కళ్లెముతోను బిగింపవలెను" (కీర్తన. 32:9). దేవుడు భౌతికమైన వస్తువులను (తాడు లేక వారును) మానవులకు ఉపయోగింపడుగాని, "ప్రేమ బంధముల"తో వారిని బంధిస్తాడు (హోషేయ 11:4). దేవుని అనుగ్రహము (రోమా 2:4), గుర్రపు జీనువలె లేక కళ్లెమువలె, దేవుని చిత్తానికి వారిని నడుపవలసియుంది. క్రీస్తు ప్రేమ (2 కొరింథీ. 5:14), యెద్దు యొక్క కాడివలె, తమ యజమాని కొరకు జీవించేలా మనుష్యులను బలవంతపెట్టాలి.

దేవుని ప్రేమ జంతువుల యజమానులలో ఉన్న ఫీలింగ్ (అనుభూతి) వంటిదై యుంటుంది. వారు, "కనికరముగల యజమానులుగా వాటి మెడ మీదనుండి కాడిని తీసి, అవి సుఖముగా మేత మేయునట్లు (వారు) దానిని ఎంతో దూరం వెనుకకు నెట్టి వేస్తారు."[1] "ఒకడు పశువుల మీదికి కాడిని తీసినట్లు నేను వారి కాడిని తీసి వారి యెదుట భోజనము పెట్టితినని" దేవుడు చెప్పుతున్నాడు (హోషేయ 11:4).

**పిల్లల యెడల మనకున్న ప్రేమవలె**

తండ్రి తన సొంత పిల్లలపట్ల అక్కర, బాధ్యత కనుపరచాలనేది సార్వత్రికంగా ఎరిగినదే. ఒక సమయంలో మోషే, తనకున్న సహనం అంతరించాక, తాను ఇశ్రాయేలీయులకు తండ్రి కాదు గనుక వారియెడల తండ్రి వంటి అక్కర తాను కనుపరచాలని ఎదురు చూడనక్కరలేదంటూ వాదించాడు. "నేను యీ సర్వజనమును గర్భమున ధరించితినా? నేనే వీరిని కంటినా? పాలిచ్చి పెంచెడి తండ్రి పసిపిల్లలను మోయునట్లు నేను వీరి తండ్రులకు ప్రమాణ పూర్వకముగా ఇచ్చిన దేశమునకు వీరిని నీ రొమ్మున ఎత్తుకొని పొమ్మని నాతో చెప్పుచున్నావు" అని మోషే అన్నాడు (సంఖ్యా. 11:12). మరోవైపు, తాను మార్చిన వారి పట్ల పౌలుకున్న ప్రేమ తండ్రివంటిదిగా పోల్చాడు. "అయితే స్తన్యమిచ్చు తల్లి తన సొంత బిడ్డలను గారవించునట్లుగా, మేము మీ మధ్యను సాధువులమైయుంటిమి ... మేము మీలో ప్రతివానిని హెచ్చరించుచు, ధైర్యపరచుచు సాక్ష్యమిచ్చుచు, తండ్రి తన బిడ్డలయెడల నడుచుకొనురీతిగా మీలో ప్రతివాని యెడల మేము నడుచుకొంటిమని మీకు తెలియును" (1 థెస్స. 2:7-12).

ఇశ్రాయేలీయుల యెడల తన ప్రేమను వర్ణించడానికి ఉదాహరణగా తాను తండ్రియైయున్నట్టు దేవుడు ఉపయోగించాడు: "ఇశ్రాయేలు బాలుడైయుండగా నేను అతనియెడల ప్రేమగలిగి నా కుమారుని ఐగుప్తుదేశములోనుండి పిలిచితిని" (హోషేయ 11:1). ఏదియెలాగున్నా, ఆయన ప్రేమకు ప్రతిక్రియ చేయబడలేదు. దేవుని పవిత్రంగా ప్రేమించడానికి దేవుని ప్రవక్త ఇశ్రాయేలీయులను పిలుస్తూనే ఉన్నాడు. అయితే, "బయలు దేవతలకు వారు బలులనర్పించిరి, విగ్రహములకు ధూపము వేసిరి" (హోషేయ 11:2). దేవుడు మంచి తండ్రియనేది వాస్తవమైనప్పటికిని వారు అలా జరిగించారు. "ఎఫ్రాయిమును చెయ్యిపట్టుకొని వానికి నడక నేర్పినవాడను నేనే; వారిని కౌగలించుకొనిన వాడను నేనే; నేనే వారిని స్వస్థపరచినవాడనైనను ఆ సంగతి వారికి మనస్సున పట్టలేదు" (హోషేయ 11:3). దేవుడు వారి ప్రతి అవసరతను తీర్చుతున్నాడన్న వాస్తవాన్ని కానకుండ పాపభరితమైన వారి స్వార్థపరత్వం వారికి గుడ్డితనం కలుగజేసింది. "నేను ఐగుప్తీయులకు కలుగజేసిన రోగములలో ఏదియు మీకు రానియ్యను; నిన్ను స్వస్థపరచు యెహోవాను నేనే" అని ఆయన వాగ్దానం చేశాడు (నిర్గమ. 15:26). తమ యెడల దేవుడు చూపిన ప్రేమను ఇశ్రాయేలీయులు గ్రహించలేక పోయారు: "... మీరు ఈ చోటికి చేరువరకు మీరు వచ్చిన మార్గమంతటిలోను మనుష్యుడు తన కుమారుని ఎత్తికొనునట్లు మీ దేవుడైన యెహోవా మిమ్మును ఎత్తికొని వచ్చిన సంగతి మీరెరుగుదురు ..." (ద్వితీయో. 1:31). మన యెడల ఆయన ప్రేమను గ్రహించడంలో తప్పిపోకుందముగాక (1 యోహాను 3:1 చూడు).

## ఆయన కనికరము

"ఆయన ఎంతో జాలియు కనికరమును గలవాడని మీరు తెలిసికొని యున్నారు" అని యాకోబు 5:11బి అంటుంది.

తొలి హంతకుడు సహితము కనికరము కొరకు వేడుకున్నప్పుడు, అత్యంత కనికరము గల దేవుడు, అతని కాపుదలకొరకు అతనిపై ఒక గురుతు వేశాడు (ఆది. 4:15). దేవుడు ఎన్నడు శిక్షించ కోరలేదు; ఎల్లప్పుడు దీవించాలనే కోరాడు.

> దుష్టులు మరణము నొందుటచేత నాకేమాత్రమైన సంతోషము కలుగునా? వారు తమ ప్రవర్తనను దిద్దుకొని బ్రదుకుటయే నాకు సంతోషము; ఇదే, ప్రభువగు యెహోవా వాక్కు... మరణము నొందువాడు మరణము నొందుటనుబట్టి నేను సంతోషించువాడను కాను. కావున మీరు మనస్సు త్రిప్పుకొనుడి అప్పుడు మీరు బ్రదుకుదురు ... (యెహెజ్కేలు 18:23-32).

2 దినవృత్తాంతములు 30లో, రెండవ నెలలో సహితం పస్కాను భుజించడానికి – ఎఫ్రాయిము, మనష్షే, ఇశ్శాఖారు, జెబూలూను జనులు సిద్ధపడనప్పుడు, హిజ్కియా వారికొరకు ప్రార్థించాడు: "పరిశుద్ధస్థలముయొక్క శుద్ధీకరణము చొప్పున తన్ను పవిత్రపరచుకొనకయే తన పితరుల దేవుడైన యెహోవాను ఆశ్రయింప మనస్సు నిలుపు కొనిన ప్రతివాని నిమిత్తము దయగల యెహోవా ప్రాయశ్చిత్తము చేయునుగాక అని ప్రార్థింపగా" (18, 19 వచనాలు) "యెహోవా హిజ్కియా చేసిన ప్రార్థన అంగీకరించి జనులను స్వస్థపరచెను" అని 20వ వచనంలో మనం చదువుతాం.

దురదృష్టంగా, దేవుని కరుణా వాత్సల్యములకు సంబంధించిన రమ్యమగు ఆదరణతో కూడిన ఉపదేశం దుర్వినియోగం చేయబడింది. అనేకులు ఏమన్నారంటే, "–ఎంత దుర్మార్గునినైనా – ఆయన ప్రేమించినట్టు ప్రేమించే దేవుడు – శాశ్వతంగా కాలడానికి యిష్టపడడులే!" అని తేలికగా మాట్లాడారు. నిజంగా, మనం గమనించవలసింది ఏమంటే, దేవుని కనికరానికి హద్దు ఉంది. "దేవదూతలు పాపము చేసినప్పుడు దేవుడు వారిని విడిచిపెట్టక, పాతాళలోకమందలి కటిక చీకటిగల బిలములలోనికి త్రోసి, తీర్పుకు కావలిలో ఉంచబడుటకు వారిని అప్పగించెను" అని 2 పేతురు 2:4లో మనం చదువుతాం. ఆయన పూర్వకాలమందున్న లోకమును విడిచిపెట్టలేదు (5 వ.), భక్తిహీనుల సమూహము మీదికి ఆయన జల ప్రళయము రప్పించాడు. అలా చేయడానికి ఆయన సంతోషపడ్డాడు, అయినా అది అవసరమయ్యింది.

సొదొమ గొమొర్రా అనే పట్టణాలను ఆయన భస్మం చేశాడు (6 వ.). ఆయన అలా చేయాలనుకున్నాడా? మిక్కటమైన ఆసక్తితో అబ్రాహాము యొక్క ప్రార్థనను ఆయన ఆలకించాడు: "ఏబది మంది నీతిమంతుల కొరకు ఆ పట్టణమును కాయుదువా?" "అవును." "నలభై అయిదుగురు కొరకు?" "సరి." "నలభైమంది కొరకు?" "సరి." "ముప్ఫై ... పదిమంది కొరకు?" "సరి." ఆ కడసారి సంఖ్య అంత కూడా అక్కడ నీతిమంతులు కనబడలేదు. గనుక ఆకాశమునుండి అగ్ని గంధకాలు దిగివచ్చాయి. ఆ నాశన దృశ్యం మహా కొలిమివలె ఉంది.

దేవుడు ఎవనిని ఎన్నడు (తానుగా) నరకానికి పంపడు. అక్కడికి వెళ్లేవాడు తన్ను తానుగా పంపుకుంటాడు. జనులు అక్కడికి వెళ్లకుండ నిరోధింపబడడానికి దేవుడు తనవంతులో తాను పని చేశాడు, యికనూ చేస్తూనే ఉన్నాడు. తన అద్వితీయ కుమారుని

ప్రాణాన్ని బలి దానముగా యిచ్చునంతగా దేవుడు దుష్టులైన మానవ జాతిని ప్రేమించాడు. (యోహాను 3:16).

నరకము యొక్క ఉనికి కరుణా వాత్సల్యాలకు వ్యతిరేకంగా వాదించదు. రక్షింపబడ నిరాకరించిన మనుష్యుల యొక్క కృతఘ్నతకును, ద్వేష బుద్ధికిని సాక్ష్యంగా అది నిలిచింది.

## ఆయన శాంత స్వభావం

"మనుష్యులందరియెడల సంపూర్ణమైన సాత్వికమును కనుపరచుచు, ఎవనిని దూషింపక, జగడమాడనివారును శాంతులునై యుండవలెనని ..." క్రైస్తవులు హెచ్చరింపబడ్డారు (తీతు 3:1, 2).

శాంత స్వభావము మనుష్యులందరిచే మెచ్చుకొనబడుతుంది, దేవునిచే అభినందింపబడుతుంది. మోటు స్వభావానికి ఆత్మఫలములు ఫలించేవారి మధ్య ఏ స్థానమూ ఉండదు. అది సాధు స్వభావానికి వ్యతిరేకమయ్యింది. ఒక మనుష్యుడు సాధు స్వభావం గలవాడని వర్ణింపబడినప్పుడు కొన్ని సత్ లక్షణాలు అతనియందు గోచరిస్తాయి. వాటిలో నిజాయితీ, జ్ఞానము, దాతృత్వము, ధైర్యం అనేవాటిని చేర్చవచ్చు. సమయస్ఫూర్తి, సద్భావన అనేవి కూడా శాంత స్వభావంలో భాగమైయుండవచ్చు.

శాంత స్వభావం మన తండ్రియైన దేవుని గుణలక్షణం గనుక క్రైస్తవులు శాంత స్వభావాన్ని పెంపొందించుకోవలసి ఉంటుంది. మనలను సృజించినవానికి మనం ఎంత రుణపడియున్నామో, మనం ఎంతగా పాపం చేసినవారమో గుర్తించినప్పుడు, మనుష్యులందరియెడల శాంత గుణముగలవారమైయుండాలి. తన అభివృద్ధిని దావీదు దేవుని శాంత గుణానికి ఆరోపిస్తున్నాడు: "నీ సాత్వికము నన్ను గొప్ప చేసెను" అని అతడన్నాడు (కీర్తన. 18:35).

"నీకు కోపమేల? ముఖము చిన్నబుచ్చుకొని యున్నావేమి? నీవు సత్క్రియ చేసినయెడల తలనెత్తుకొనవా? సత్క్రియ చేయనియెడల వాకిట పాపము పొంచియుండును; ... నీవు దానిని ఏలుదువనెను (ఏలవలెను)" అని దేవుడు పలికినప్పుడు ఆయన సాధు స్వభావము మూర్తీభవించింది (ఆది. 4:6, 7).

ఎక్కువ ప్రేమగా, కనికరముగా, సాధు స్వభావులమై మన దేవుడు మనలను ఉండగోరినట్లు రూపొందడానికి ప్రార్థించుదాం.

---

సూచనలు

[1]C. F. Keil and F. Delitzsch, *Commentaries on the Old Testament,* vol. X, *Minor Prophets* (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., n.d.), 138.

# పరిణామం యొక్క రెండు అభిప్రాయాలా?

1859లో చార్లెస్ డార్విన్‌చే *Origin of Species* ప్రచురింపబడిన తరువాత బైబిలుకు విజ్ఞాన శాస్త్రానికి గల బాంధవ్యంలో క్రొత్త యుగం ఆరంభమయ్యింది. ఆ పుస్తకం విభజనను కొనసాగిస్తూనే ఉంది: 1859కి ముందు విజ్ఞాన శాస్త్రవేత్తలు దాదాపుగా అందరు విశ్వం సృష్టికర్త యొక్క క్రమబద్ధమైన పనియని నమ్మేవారు; 1859నుండి, దాదాపుగా విజ్ఞాన శాస్త్రవేత్తలందరు విశ్వం ఉద్దేశం లేని ఆకస్మిక సంభవమని నమ్మ నారంభించారు.

## ప్రాణుల పరిణామం

లండన్‌లోని బ్రిటిష్ మ్యూజియంలో సేకరింపబడిన అనేక గొప్ప పుస్తకాలు ప్రదర్శింప బడ్డాయి. వాటిలో ప్రాముఖ్యమైనది అమర్యాదతో కూడిన డార్విన్ రచన యొక్క తొలి ప్రచురణ ఈలాటి మాటలతో పెట్టబడింది: “హద్దులేనన్ని రకములుగల జీవకోటి పరిణామం చెందిందనే డార్విన్ యొక్క వివరణ ప్రకృతి ప్రపంచాన్ని గూర్చి మానవ దృష్టిని విప్లవం గావించింది.” పరిణామం యొక్క విప్లవకారులు దేవుని సృష్టికర్తగా నిరాకరించారు, మరియు (ఆరంభం తెలియని) ప్రకృతి, క్రమంగా ప్రకృతియే, ఎన్నిక చేయడంతో, జంతు సంబంధమైన పితరులనుండి నరుడు పరిణామం చెందాడని అంగీకరించారు.

### ఆకస్మిక సర్దుబాట్లు[1]

ప్రకృతి సేకరణలను “చట్టము” అని పిలవడం దాన్ని పొగడడమే ఔతుంది. సంపూర్ణంగా ఆకస్మిక సంభవాల మీదను, అనుకూలతల మీదను ఆధారపడేదాన్ని “ఛాన్స్” (అవకాశం) అనాలే గాని “చట్టం” అనకూడదు. పైగా, ప్రకృతి యొక్క ఆకస్మిక సంభవాలు “అర్హులు బ్రతికింపబడడం” అనేదాన్ని వివరించవచ్చు. ఛాన్స్ (అదృష్టం) వలన ఎముకలను చేర్చికట్టే తెల్లని నరము, శోషరస సంబంధమైన గ్రంథులు, జీర్ణాశయము, బహు కీలకంగా అమర్చబడిన రెండు ఊపిరితిత్తులు లేక (మెదడు లేని ప్రకృతినుండి) మెదడు ఎలా ఉత్పన్నమయ్యాయో వివరించడానికిని మరియు ఎందుకు అనుకూలమైన మార్పులు సంభవించాయో వివరించడానికిని యింకను సహాయం అవసరమైయుంటుంది. పదిహేడవ శతాబ్దంలో ఆంగ్ల తాత్వికుడు యిచ్చిన ఉదాహరణ యింకను సమయోచితమై ఉంది: “ఉలులకంటె పదునైన మన ముందు పండ్లు ఎందుకు కొరుకుతాయి, నమలడానికి

వెనుక దంతాలు ఎందుకు వెడల్పుగా ఉండాలి?" అదృష్టవశాత్తు (ఆకస్మికంగా) బ్రతికి యుండేది దీనిని వివరించలేదు.

వృక్షమే గాని జంతువేగాని దాని జాతిని దాటివచ్చినట్టు ఏ రుజువూ లేదు. ఒక జాతిలోనే ఆయా మార్పులు జరుగుతాయి. జాతుల వెలుపల కలిపి పెంచడాల్లో మార్పులు జరుగుతాయి. కేవలం (ఆకస్మిక సంభవం) ఛాన్స్ వీటన్నిటిని పాలించడమైతే, కంచరగాడిద తిరిగి ఉత్పత్తి చేసికోగలగాలి. వాటి గొడ్డుబోతుతనం ప్రకృతి స్థిరమైన చట్టాలనేగాని ఆకస్మికపు సర్దుబాటులను సూచించదు.

మొక్క జొన్న పంటకైనా, చంద్రమండల సందర్శనానికైనా మనుష్యుడు జాగ్రత్తగా ప్లాన్స్ (ప్రణాళిక) చేయాలి. అయితే, ప్లాన్స్ ఏమీ లేకుండానే బుర్ర (మెదడు) లేని ప్రకృతి ఆకస్మిక సంభవంగా ప్రాణాన్ని సృజించిందని ఎక్కువ మంది శాస్త్రవేత్తలు నమ్ముతారు. ఏదియెలాగున్నా, నాస్తికులైన కొందరు పరిణామ వాదులు దాన్ని రుజువు చేయడానికి ప్రయత్నించరు: "జీవులతోకూడిన లోకం పోగుచేయబడిన దోషముల ఫలితమని మనం నమ్మగలమా? ఈ ప్రశ్నకు జవాబు కనుగొనడం భయంకరమైన కష్టమని నేను అంగీకరిస్తున్నాను."[2]

## మార్పులు

డచ్ వృక్ష శాస్త్రవేత్త ఆయిన హ్యూగో డి. వ్రియెస్ యిచ్చిన ప్రోత్సాహం లేకుంటే, ఉత్పత్తి కణాల్లో మార్పులు లేకుంటే, డార్విన్ సిద్ధాంతం (ప్రకృతిలో ఛాన్స్‌వలన కలిగేది) మాసిపోయేదేనని కొందరు నమ్ముతారు. సమస్త జాతుల్లో (జెనెరా, రకాలు, కుటుంబాల్లో కాదు) (జీనుకు) ఉత్పత్తి కణానికి సంబంధించిన మార్పులు జరుగుతాయి. డార్విన్ సిద్ధాంతంలో లోపించింది యిక్కడ సరఫరా చేయబడినట్టు నిరీక్షించబడింది. క్రూరమైన ఆయా జంతువులు చావక ఎలా బ్రతికి ఉన్నాయో డార్విన్ వివరించడానికి ప్రయత్నించాడు. అయితే అవి ఎలా వచ్చాయో చూపునకు న్యాయంగా ఉండే ఏ ఊహలు అతనికి లేకపోయాయి. ఉత్పత్తి కణాల్లో జరిగిన మార్పులవలన ఆయా జంతు, వృక్ష జాతుల తెగలు వచ్చాయనే రుజువు కొరకు (పరిణామవాదులు) నిరీక్షించారు.

అయితే, నిరీక్షణ నిరాశగా మిగిలిపోయింది. మార్పుల మధ్య జరిగిన పరిశోధనలలో జాతుల అభివృద్ధికొరకు ఎదుగుదల ముందుకు వెళ్లినట్టు మార్పులు (ఎల్లప్పుడు అక్కడక్కడ కొంచెంగాను, అల్పమైనవిగాను) చూపాయి. పైగా, జీవకణాల్లో మార్పులు ప్రాణానికి ముప్పు తెచ్చేవి కాకుంటే, సాధారణంగా హానికరమైనవే. అందువలన, డి. వ్రియెస్ కనిపెట్టింది డార్వినిజంను ప్రోత్సహించడానికి చాలనిదై ఉండిపోయింది. అయినా జోగిపడిపోతున్న ఏర్పాటుకు కొద్దిగా నూతన నమ్మిక కలిగించిందని తలంచుతూ ఎక్కువైనదానిగా దాన్ని భావించు.

"రకముల" గీతను దాటేవరకు, జాతుల అభివృద్ధిని అవి కనుపరచేవరకు జీవ పరిణామానికి రుజువుగా లేక ఆధారాలను చూపడంలో బలహీనమైనవై ఉంటాయి. అప్పుడు, వాస్తవంగా పరిణామము రుజువు చేయబడనిదైయుంది. "జీవ పరిణామం రైటని అంగీకరించడానికి మనకు హక్కు లేదు" అని పరిణామమందు విశ్వాసియైన

ఒక వ్యక్తి అన్నాడు.[3] అతడిలా కొనసాగించాడు:

> అటులే Lamarckism (పరిసరంవలన పొందిన లక్షణాలను వారసత్వంగా పొందడం, ఉత్పత్తికణాల మార్పువలన కాదు) మార్పులు గాని పరిణామం యొక్క మెఖనిజాన్ని గ్రహించడానికి సహాయపడలేదు. ఈ మెఖనిజం గూర్చి మనకేమియు తెలియలేదని గుర్తించే ధైర్యం మనకుండాలి.[4]

జీన్ రోస్టండ్ యొక్క పేర్ల పట్టికలో పరిణామానికి ఒప్పింపబడని రుజువు కన్పిస్తుంది. "పాలిజెనెసిస్," "ఆలిగోజెనెసిస్," మరియు "ఎజెనెసిస్" అని అతడు పరిణామ పుకారులను గూర్చి తెలిపాడు.[5] అతని పెద్ద మాటలు కేవలం చెప్పేదేమంటే, ప్రకృతిలో ఎక్కువైన తరువాత తక్కువైన పరిణామ కాలముంది; మరి యిప్పుడు ఏమి లేదు – అనేదే.

పైగా, ప్రయోజనకరమైన మార్పువలన జిరాఫీ పొడవుగా పెదిగిందని ఒకడు ఊహించగలిగినా, వేలకొలది మార్పులు జరగడానికి అనేక అవయవాలు అంతకాలం వేచియుండేవికావు. "చిన్న" మెడ పొడవయ్యే విధానంలో గాక, ఊహించబడిన మార్పుల స్వభావం ఎలా ఉంటుందంటే అవన్నీ ఒక్క తరంలోనే వృద్ధిపొందవలసి ఉంటుంది – లేకుంటే ఆ జాతి చచ్చియుండేదే. సాలెపురుగు గూడునల్లే విధానం ఇష్టానికి విడువబడిన మెఖానిజానికి సంబంధించిన ఉపకారపు భాగం కాదు. వీనస్ యొక్క "నోరు" ఈగలవలన కాదు. ఏ జీవి యొక్క సంతానోత్పత్తి అవయవాలు యిష్టానికి విడువబడ్డవి కావు. ఈ అవయవాలు ఒక్క తరంలోనే పని చేయకపోతే, తరువాత తరం ఉండదు.

> కష్టాన్ని గ్రహించాలంటే, ఈ అవయవాలు లేక ఈ అవయవముల సంయుక్త విధానం ఎనిమిదవ వంతో లేక పదహారో వంతో వృద్ధి పొందిందని ఊహించాలి. అలాటప్పుడు ఆకస్మిక సంభవం పని చేసే రూపమంతటితో ఒక్క తరంలోనే పుట్టించిందనడం అసంభవమని ఒకడు గుర్తించవలసి ఉంటుంది. మరియు దానిలో ఏ భాగమైనా పని చేయాలంటే ఆ ఏర్పాటంతా ఉండి తీరాలి.[6]

కందిరీగ మిడుతను పట్టుకొని దానిని కుట్టినప్పుడు, జీవపరిణామం సహా పొడవబడుతుంది. కందిరీగ పిల్లలకు తిండి ఆ మిడుత దేహంలోనికి అది కొండితో కుట్టి లోనికి పంపిన దానిమీద ఆధారపడి ఉంటుంది. తన కొండాన్ని పరిపూర్ణం చేసికొనడానికి కావలసిన సహాయకరమైన వేలకొలది మార్పులు జరిగేవరకు దాని పిల్లలు వేచియుండలేరు. మిడుత స్పృహ పోయేలా మాత్రమే కుట్టబడుతుంది గాని చచ్చేలా కాదు. అప్పుడు కందిరీగ మిడుతను పాతిపెట్టి దాని ప్రక్కనే గుడ్లు పెడుతుంది. తల్లి మరెన్నడూ చూడని, పుట్టని కందిరీగలకు ఆహారంగా ఉంటున్నట్లు దుర్బలంగా చేయబడిన మిడుత వేచియుంటుంది. ఎందుకంటే అది ఆ రంధ్రాన్ని కప్పివేసి తన పిల్లలు పుట్టక ముందే దాన్ని విడిచిపెట్టుతుంది. తల్లి కందిరీగ ఈ పనియంతటిని ఖచ్చితంగా తొలి తరంలోనే చేయాలి – మరియు ప్రతి తరంలో – ఆ జాతి ఉనికిలో కొనసాగడానికి అదే మార్గం.

## ఒక మిక్కిలి పెద్ద ప్రయత్నం

డార్విన్ యొక్క పుస్తకం ప్రచురింపబడిన తరువాత, చాలంజెర్ అనే ఓడ నాల్గు సంవత్సరాల నౌకాయానం చేయడానికి బ్రిటిష్ నౌకాదళాధిపత్యం చాల ధనం ఖర్చు చేసింది. 1872లో ఆరంభించి, పరిణామాన్ని రుజువు చేయడానికి గాను కనబడని లింకుల కొరకు ఓడ సిబ్బందివారు గాలింపు చేశారు. "సముద్రాల లోతైనా మూలలలో, యుగాల తరబడి మార్పు పొందనివి," భూమి యొక్క ఉపరితలంలో దొరకనివి బయలు పరచబడతాయని వారు నమ్మారు: సజీవమైన శిలారూపమైన జంతు, వృక్షజాతులు లేక అచ్చమైన కనబడని లింకులు యింకా ఉనికిలో ఉన్నాయని వారి నమ్మిక. ఆ కాలంలో, సముద్రపు అడుగు భాగాన్ని గాలించడానికి తీవ్రమైన కృషి జరిగింది. ప్రకృతి సిద్ధాంతవాదుల బృందం 69,000 సముద్రయానపు మైళ్లు తేలుతూ వెళ్లిన పరిశోధనా శాలలో పయనించారు, వందలకొలది లోతుల వివరాలు తెలిసికొన్నారు, ఫలితాలను రికార్డు చేయడానికి ఏభై వాల్యూములను నింపారు. ఇంగ్లాండ్‌వాడైన థామస్ హెచ్. హక్స్‌లేయు, స్విట్‌జర్‌లాండులో జన్మించిన గొప్ప జీవశాస్త్ర కృషీకారుడైన లూయిస్ ఆగాసిస్సును బహు నమ్మికతో ఉండిపోయారు. "ఆరంభంలో నాలుగు మైళ్ల త్రాడు అడుగునుండి పైకి ఏమి తెస్తుందోనని పని పిల్లవాడు సహితం చూడ ముసురుకున్నాడు." ఏది యెలాగున్నా, క్రమేణా ప్రేక్షకులు కొద్ది మంది అయ్యారు. ప్రత్యేకించి భోజన సమయంలో సముద్రపు అడుగునుండి ఇసుకను వగైరాలను తోడే యంత్రం పైకి వస్తే, విజ్ఞాన శాస్త్ర బృందంలోని సభ్యులు కూడా చూడనలక్ష్యం చేయనారంభించారు. ఏడు కాళ్లు (స్పర్శావయవములు) కలిగి సముద్రములో నివసించే ప్రతి చేప యొక్క అమరిక లేక రూపము ముందు ఎరిగిన వాటికంటె వ్యత్యాసంగా ఉందేమోనని ఒత్తి చూచారు. నాలుగు సంవత్సరాల అనంతరం కార్యాన్ని ఉద్దేశించే చేసిన సాహస ప్రయాణానికి డైరెక్టరుగా ఉండిన సర్ చార్లెస్ థామ్సన్ నిరాశ చెందాడు. చేయబూనిన పనివలన నిరూపింపబడిన ఒకే విషయం – శిలారూపాలుగానే మిగిలిపోయినట్టు భావింపబడిన జంతువులలో కొన్నింటిని కనుగొన్నారు.[7]

## బైబిలుతో విభేదము

పరిణామము, లేఖనాలు వ్యతిరేకమైన ధ్రువాలని బైబిలు విశ్వాసులు త్వరలోనే గుర్తించారు. పరిణామం – నరుడు జంతువులలోనుండి వచ్చాడని చెప్తుతుంది, బైబిలైతే నేలమట్టితో నరుడు నేరుగా సృజింపబడ్డాడని చెప్పింది (ఆది. 2:7). మనిషి యొక్క భార్య జంతు వంశ పారంపర్యం కలిగియున్నదని చెప్పింది, ఆదికాండమైతే నరుని ప్రక్కటెముకలోనుండి నిర్మింపబడిందని అంటుంది (ఆది. 2:22). తమ స్వజాతిని పుట్టింపని జంతువుల ఫలితంగా నరుడు వచ్చినట్టు పరిణామం చూస్తుంది, బైబిలైతే, జంతువులు తమ స్వజాతినే పుట్టిస్తాయని చెప్తుతోంది (ఆది. 1:21, 25). నరుడు ఉదయించిన మృగం అన్నట్టు పరిణామం చిత్రిస్తుండగా, నరుడు దేవుని స్వరూపమందు, దేవదూతలకంటె కొంచెము తక్కువవాడుగా చేయబడినట్టు బైబిలు చూస్తుంది (ఆది.

1:26, 27; కీర్తన. 8:1–5; KJV). పరిణామ వాదులు నరుడు సంపూర్ణంగా మర్త్యుడని నమ్ముతారు, అయితే దేవుని గ్రంథం వానిని అమర్త్యునిగా చేస్తుంది (ఆది. 5:24; మత్తయి 10:28). జ్ఞానంచే నడిపింపబడని విశ్వం యొక్క ఎరుగలేని ఆరంభాన్ని పరిణామం వర్ణిస్తుంది, బైబిలు మాత్రం చక్కగా ప్లాన్ చేయబడిన, సృష్టికర్తచే నిర్మింపబడిన సృష్టిగా చిత్రిస్తుంది (ఆది. 1:1–5).

ఆ రెండు స్థితులు ఎంత విరుద్ధాలంటే, జీవ పరిణామాన్ని నమ్మితే, ఆత్మ యొక్క అమరత్వాన్ని గాని దేవుని యొక్క ఉనికినిగాని నమ్మడం అసాధ్యమౌతుంది. "మిగిలిన పాలిచ్చే జంతువుల వరుసలో మానవుని పరిణామం రుజువైనప్పుడు, ఆత్మ యొక్క అమరత్వము, స్వేచ్ఛాచిత్తము, మరియు దేవుడు, దాని చివరి ఆధారాన్ని కోల్పోయినట్టే"యని జర్మనీ దేశపు జీవ శాస్త్రవేత్తయైన (Ernst Haeckel) హేకెల్ అన్నాడు.[8] ప్రాణం యొక్క పరిణామంలో, "మానవాతీత కారణత్వానికి తావులేదు" అని జూలియన్ హక్స్లే అన్నాడు.[9] జీవ పరిణామం యొక్క "కారణం మరియు నిజంగా పని తీరు" అనేవి యింకను అర్థం కాకుండగనే ఉన్నాయి, అయితే ఆ వాస్తవం యింకను "వాదింపదగినది కాదు" అని ప్రొఫెసర్స్ జె. విల్లిస్ స్టోవల్ మరియు హవ్వార్డ్ ఇ. బ్రౌన్ వ్రాశారు.[10]

వారి మాటల్లో ఉండే యుక్తిని గమనించు: "నిజంగా" అనే పద ప్రయోగము, పరిణామం జరుగుతుంది కాని కేవలం కన్పించదు అనే భావాన్ని వ్యక్తపరుస్తుంది. మరియు "యింకను" అనే పద ప్రయోగంలో, అభివృద్ధి జరుగుతుంది, అర్థం కాని స్థితి త్వరలోనే తొలిగిపోతుందని గుప్తం చేయబడింది. "ప్రకృతి ఏరి తీసికొనడంవలన జీవుల పరిణామం జరుగుతుందనేది "యికమీదట సిద్ధాంతమై ఉండదు కాని" అది ఎంత అధికంగా వీలగునదంటే చట్టబద్ధమైన దాని చెల్లుబడిని వాదించడం వ్యర్థంగా మారిపోతుంది" అని ప్రొఫెసర్ హడ్సన్ హోగ్‌లాండ్ అన్నాడు.[11] ప్రొఫెసర్ హెన్రీ ఎం. మారిస్ యొక్క మాటలు ఎంత భిన్నంగా ఉన్నాయో: "పరిణామం యొక్క చట్టరీత్యా చెల్లుబడికి అటు విజ్ఞాన శాస్త్రంలో గాని యిటు లేఖనంలోగాని చిల్లపెంకు అంత రుజువు కూడా లేదు."[12]

## ఆస్తికత్వపు పరిణామం

### రాజీ పడడం

దేవుని సృష్టి పరిణామం ద్వారా వచ్చిందని చెప్పడంవలన బైబిలును పరిణామాన్ని సమన్వయపరచడానికి ప్రయత్నాలు జరిగాయి. "ఆస్తికత్వపు పరిణామం" అని పిలువబడేది ఒక వైపు బైబిలుకు మరోవైపు ప్రస్తుతపు విజ్ఞాన శాస్త్ర ఊహలకు చేతులు కలిపేవారి వలన ప్రబలం చేయబడింది. అలాటి రాజీ అసాధ్యం.

దిక్చూపులేని ప్రకృతి – తన – మార్గాన కొనిపోయే విశ్వాన్ని పరిణామం యొక్క పద్ధతి రూపొందించినట్టయితే, అందులో దేవుని ప్రవేశపెట్టడం అనవసరం. నరుడు సంపూర్ణంగా మర్త్యుడై కేవలం పరిణామం చెందిన జంతువైయుంటే, పాపము, పరిహారము అనే సిద్ధాంతాలకు తావు ఉండనే ఉండదు. "విజ్ఞాన శాస్త్రంచే బోధింపబడినవారమై,

మానవ పతనమే లేదని, పైకెత్తుటయే ఉందని నేర్చుకొంటున్నాం" అని ఆలివర్ లాడ్జి అన్నాడు. పురోభివృద్ధి చెందే జంతువుకు మెప్పే కావాలి గాని పరిహారం అవసరముండదు. దేవుని స్వరూపమందు గాక, కోతి స్వరూపంలోనే నరుడు చేయబడినవాడై ఉంటే, మృగం పాపం చేయలేదు గనుక మతమంతా కూడా కావలసిన దానికంటెను ఎక్కువైనదై ఉంటుంది. పరిణామం "కుక్క–కుక్కను తినే" – పాలసీ మీద ఆధారపడినదై అర్హులు చనిపోకుండ మిగిలియుంటారనే దానిమీద ఆధారపడియుంటుంది; క్రైస్తవ్యమైతే యితరులకు బదులుగా శ్రమ అనుభవించే ప్రేమయైయుంది.

"ఆస్తికత్వపు పరిణామం" అసంబద్ధమైయుంది. నమూనా లేని ఆకస్మిక సంభవాలతో కూడిన పరిణామానికి వెనుకతట్టు దేవుని తగిలించడం "మంచివాడైన" చెడ్డ మనిషి అన్నట్టుంటుంది. ఆస్తికత్వపు పరిణామం ప్రకారం, దేవుడు గౌరవప్రదమైన తొలి కారణంగా, విశ్వాన్ని ఆరంభించి, తన దారిని అది పోయేలా వదలిపెట్టాడు అని చెప్పబడింది. ఈ విధానాన్ని ఆరంభించినవాడు దేవుడేయని ఊహించినా కొనసాగింపబడే విధానం మతి లేనిదిగా వర్ణింపబడింది. ఏదియెలాగున్నా, ఆస్తికత్వపు పరిణామ వాదులు, మెదడులేని ఛాన్సును గూర్చిగాని, ప్రకృతిలోని ఆకస్మిక సంభవాలను గూర్చిగాని, లేక ఉత్పత్తి కణాల్లోని అసహజమైన సంగతులను గూర్చిగాని నేరైన భాషలో మాట్లాడరు. జంతువులు ఆదాము హవ్వలకు పాలిచ్చినట్టు వారు చూడలేరు. కాని వారు "వెంటనే గమనింపవలసిన పరిణామం," "వృద్ధి చెందెదు సృష్టి క్రమము" లేక "శాస్త్రీయమైన సృష్టిక్రమము" అనే వాటిని గూర్చి మాట్లాడతారు.

### ఆస్తిక వాదాన్ని లోబరచడం

సంకల్పం లేని మార్పులకును మరియు (ఛాన్స్ ప్రోడక్ట్కును) తటాలున వచ్చిన ఫలితాలకును దేవుడు మూలమైనట్టు చేయ ప్రయత్నించేవారు నిజమైన ఆస్తికత్వపు కారణానికి సహాయం చేస్తున్నవారు కారు. ఇష్టం వచ్చినట్టు, ఆకస్మిక సంభవాలకు సంబంధించిన ప్రాణం అనేదానికి దేవుని పేరుకు నాయకునిగా చేయడం అంత మర్యాదైన పని కాదు. ఆలాటి తలంపు నరుని దేవదూతలకంటె కొంచెం తక్కువ వాడుగా చేయబడినట్టు కాక, ప్రయత్నము – తప్పులు అనే పద్ధతిలో మిగిలిపోయిన వానిగా చిత్రిస్తుంది. కోట్లకొలది సంవత్సరాల ఆకస్మిక సంభవాల తరువాత వచ్చిన నరుడు దేవునిచే ఆయన పోలికలో సృజింపబడినవాడు కాడు; కాని అదృష్టంవలన కలిగినవాడై ఉంటాడు.

నిజమైన పరిణామంలో నరుని ఆత్మకు తావు లేదు. పరిణామవాదుల ప్రకారం, విశ్వమంతా యాంత్రికంగా జరిగిపోయేదే. అది గట్టిగా భౌతిక శాస్త్రము, మనోతత్వ శాస్త్రం అనే వాటితో నిర్ణయించబడింది.[13] పరిణామవాదులచే సూచింపబడిన మానవ చిత్రాన్ని గూర్చి ఆలోచించు: నరుడు ఏమైయుండాలో అతడు అదే అయ్యుండాలి. తన మెదడును సిద్ధపరచిన రసాయనాలు తన ఆలోచననే తీర్మానం చేస్తాయి. అతనికి స్వాతంత్ర్యమనేది ఉండదు, మానవ ఉద్దేశం ఏమీ ఉండదు. అసలు అతడు వచ్చియుండేవాడే కాడు. కాని జంతువు యొక్క ఉత్పత్తి కణంలో జరిగిన ఆకస్మిక మార్పులే అతన్ని నరునిగా చేశాయి.

మానవుని ఉనికిలో తెచ్చిన అదే మార్పు సమకాలికంగా స్త్రీని కూడా లోకంలోనికి తెచ్చింది ఎంతటి అదృష్టమైయుంటుందో! ఆస్తిక పరిణామవాదుల ప్రకారం జంతువులైన తల్లిదండ్రులకు ఆదాము హవ్వలు అసహజమైన మార్పువలన పుట్టారు.

తిరిగి ఆలోచన చేస్తే, ఆదాము కాలంలో స్త్రీ జాతికి సంబంధించి అసహజమైన మార్పు జరగడం అదృష్టమా! (పరిణామ వాదులు తరువాత జీవితాన్ని గూర్చి నమ్మరు) సంపూర్ణంగా లేకుండ నాశనం అవ్వడంవలన, మానవుడు ఉనికిలో లేకుంటేనే మేలు కదా? మృత పదార్థంనుండి పరిణామం చెందిన ప్రాణికి ఏవైనా వాంఛలుంటాయా? చివరిగా దేవుడు ముందుకు వచ్చి ప్రాణంలోను, పరిణామంలోను సంకల్పాన్ని పెట్టి, ఆడకుండ పుట్టిన జంతువుయొక్క బిడ్డను, అసహజంగా మిగిలిపోయిన వానిని పరలోకం కొనిపోతాడా? ఆస్తికత్వపు పరిణామవాదులు పరలోకముందని విశ్వసిస్తారా? అలాగైనట్టయితే, పరిణామ సిద్ధాంతంలో ఉన్న దేనిని బట్టీ కాదు.

లుడ్విగ్ ఫ్యూరెబా (1804–72) అనేవాడు క్రైస్తవ్యానికి స్నేహితుడు కాడు. అయితే అతడు అంతర్గత దృష్టిగలవాడు. "ఈ రోజు నాస్తికత్వంగా ఉన్నది రేపు మతమౌతుంది" అని అతడన్నాడు.[14] తమ ఊహల యొక్క ఆరంభంనుండి నాస్తికత్వము, పరిణామము అనేవి ఏకంగా ఉన్నవే. ఇప్పుడు, మన కాలంలో, కొందరు మతస్థులు ఆస్తికత్వపు పరిణామ వాదులయ్యారు. నాస్తికత్వం ప్రక్క ఆగే చోటు లేకుండనా యిది జరిగింది. మతంలో ఉండే నాస్తిక వేదాంతానికే అది మళ్లుతుంది – అవి పరస్పర విరుద్ధాలు, అయితే, అది ఫ్యూరెబా ప్రవచనపు నెరవేర్పైయుంటుంది.

## ఇదో లేక అదో

పరిణామం (అది నాస్తికత్వానికి చెందినా లేక ఆస్తికత్వానికి చెందినా) మరియు బైబిలు అనేవాటిని సమాధానపరచ వీలుపడదు. పరిణామానికి, బైబిలుకు మధ్య ఉన్న ఏకీభావాలను లెక్కించుకొంటూ పోతే, చర్చ కేవలం భ్రమకలిగించడానికే తగియుంటుంది. ఆలాటి ప్రయత్నం ఈ క్రింది ప్రతిపాదనలో కన్పిస్తుంది: "అటు ఆదికాండము యిటు జీవశాస్త్రము అనేవి ప్రయోజనం లేని వాటినుండి ఆరంభిస్తాయి, రెండును అల్పమైన దానినుండి చిక్కైన దానికి సాగుతాయి, రెండును నరునితో శిఖరాగ్రము చేరుకుంటాయి." ఏది యెలాగున్నా, ఆ ప్రతిపాదన హీనమైనది మనస్సుకు వచ్చినట్టు ఆలోచించేది. ఆల్గే, ఫెర్న్నుండి 300 మిలియన్ల సంవత్సరాల అభివృద్ధి తరువాత భూమిమీదకి గడ్డి వచ్చిందని పరిణామ సిద్ధాంతం అంటుంటే, ప్రాణం గడ్డితోనే ఆరంభమైనట్టు బైబిలు అంటుంది (ఆది. 1:11–13).

వాస్తవంగా బైబిలుకు పరిణామాన్ని సమన్వయపరచాలనుకుంటే, బైబిలును మార్చి వేయడమే మార్గం. ఈ విధానం కూడా ప్రయత్నించబడింది. ఆదికాండ గ్రంథం నూతన శాస్త్రీయ తర్జుమా చేయబడింది. ఎందుకంటే, "ఆదాము హవ్వల యొక్క ఉదాత్తమంతా పరిణామంతో సరిపోదు." డుర్హామ్ యూనివర్సిటీ శాస్త్రవేత్తయు, చర్చ్ ఆఫ్ ఇంగ్లాండు సభ్యుడునైన డా. బ్రెయిన్ పాంపలిన్ ఇలా తర్జుమా చేశాడు: "గనుక, నరుడు స్త్రీ పురుషులుగా, దేవుని ఆత్మద్వారా పెద్ద జంతువులనుండి పరిణామం చెందాడు." డా. పాంపలిన్

మరో మార్పును యిలా చేశాడు: "పరమాణువులనుండి పదార్థమును, శక్తియు మిలియన్లలో ఉండునుగాకని పలికెను, మరియు ఆ ప్రకారమాయెను."[15]

**తప్పుడు నిరీక్షణ**

డార్విన్ భూగోళాన్ని పరిశోధించాడు – భూమి, సముద్రము, వాయువును పరీక్షించాడు – రెండు జాతుల మధ్యనున్న ఏదేని జంతువును కనుగొనాలని – మనిషికి వాని జంతు పితరులకు మధ్య "లోపించిన లింక్" దొరుకుతుందనే నిరీక్షణతో గాలించాడు. దక్షణ అర్జెంటైనాలోని పెంటగోనియలో ఇండియన్స్ అనే ఒక జాతిని డార్విన్ కనుగొన్నాడు. వారు ఎంతగా అనాగరికులుగా ఉన్నారంటే, తప్పు ఒప్పుల మధ్య వారికి తేడా తెలియదని అతడు తలంచాడు. వారు మానవులైయుండి, అయినా, నైతిక విచక్షణ లేనివారైయుంటే, మనిషికి, మృగానికి మధ్యగల లింకుకు ఉదాహరణగా ఉంటారనేది భావం. ఆ ఇండియన్స్‌ను డార్విన్ ఎలా ఉపయోగించుకో బోతున్నాడో ఏలెన్ గార్డినర్ విన్నాడు. గార్డినర్ పని విరమణ చేసిన నౌకాదళంలో అధికారి. అతడు దక్షిణ ఆమెరికా మిషినెరీ సొసైటీని నిర్వహించి, తాను స్వయంగా ఇంగ్లాండునుండి పెంటగోనియాకు వెళ్లాడు. అనాగరికులుగాను, హంతకులుగాను ఉన్న ఇండియన్స్ మారిన దాన్ని చూచేవరకు అతడు బ్రదికియుండలేదు గాని, గార్డినర్ తరువాత అతని స్థానంలోనికి వచ్చినవారు దేవుని వాక్యం బోధింపబడడంవలన ఆ ఇండియన్స్‌లో జరిగిన నైతిక విప్లవాన్ని చూడగలిగారు. డార్విన్ ఆశ్చర్యపోయి అంగీకరించాడు, యింకను అతడు దానిని అభినందించాడు. ఆ సొసైటీకి తాను విరాళం పంపి, తన్ను గౌరవ సభ్యునిగా చేసుకోవాలని విన్నవించుకున్నాడు.[16]

**పరిణామం చెందని విశ్వం**

నవీన విజ్ఞాన శాస్త్రం యొక్క మరొక ఊహ పరిణామాన్ని వ్యతిరేకిస్తుంది. పరిణామం చెందుకొంటూ అభివృద్ధి చెందే విశ్వం అనే భావన – విశ్వం క్రమేణా వ్యయపరచ బడుతుందనే నవీన ఉద్దేశంతో సరిపోదు. ఒకసారి "కీ" యిచ్చిన గడియారం మరు కీ యివ్వబడకుండ తిరుగుతున్న దానికి విశ్వం పోల్చబడింది. నక్షత్రాలు మెల్లగా అయితే నిజంగా కాలిపోతున్నట్టును, వాటి శక్తి అంతరిక్షంలోనికి విరజిమ్ముతున్నట్టును చెప్పబడింది. విశ్వం శిథిలమైపోతుంది. ప్రకృతి పరిణామానికి బదులు చెదరగొట్ట బడుతుంది లేక రద్దు చేయబడుతుంది. ప్రకృతి ఒక దిశగుండా మాత్రమే వెళ్లుతుంటే, అందులోనూ అది వ్యర్థం చేయబడే దిశగుండా వెళ్లుతూ ఉంటే, ఏ విధమైన పరిణామమైనా (ఆస్తికమైనదో, నాస్తికమైనదో) ఎలా నిలబెట్టబడుతుందో గ్రహించడానికి కష్టంగా ఉంటుంది.

సూచనలు

[1]*The Credibility of Creation* అనే హ్యూగో మెక్కార్డ్ రచననుండి ఈ విషయంలో ఎక్కువ సేకరించబడింది (Nashville: 20th Century Christian, n.d). [2]Jean Rostand, *A Biologist's View* (Melbourne: William Heinemann, Ltd., 1956), 16, trans. from Ce *Que Je Crois* (Paris: Editions Bernard Grasset, n.d.). [3]Ibid., 10. [4]Ibid., 7-18. [5]Ibid., 20. [6]William H. Davis, *Philosophy of Religion* (Abilene, Tex.: Biblical Research Press, 1969), 23. [7]Loren Eiseley, *The Immense Journey* (New York: Random House, 1962), 27-29. [8]Alfred W. McCann, God - *or Gorilla* (New York: Devin-Adair Co., 1922), 310-11. [9]J. D. Thomas, *Facts and Faith* (Abilene, Tex.: Biblical Research Press, 1965), 126. [10]J. Willis Stovall and Howard E. Brown, *The Principles of Historical Geology* (Boston: Ginn and Co., 1954), 48.

[11]Hudson Hoagland, "Some Reflections on Science and Religion," *Science Ponders Religion* (New York: Appleton-Century-Crofts, 1960), 24. [12]Philip E. Hughes, "Current Religious Thought," *Christianity Today* (25 September 1964): 61. [13]This is reflected in the works of Benedict de Spinoza, Thomas Hobbes, and Sigmund Freud. [14]John Hick, ed., *Classical and Contemporary Readings in the Philosophy of Religion* (Englewood, Cliffs, N.J.; Prentice-Hall, 1965), 32. [15]Associated Press, London, 18 June 1962. [16]Robert H. Glover, *The Progress of World-wide Missions* (New York: Harper and Brothers, 1925), 282-83.

# పరిణామ సిద్ధాంతం నమ్మదగినదేనా?

ఓ తిమోతీ, నీకు అప్పగింపబడినదానిని కాపాడి, అపవిత్రమైన వట్టి మాటలకును, "జ్ఞానమని" అబద్ధముగా చెప్పబడిన విపరీతవాదములకును దూరముగా ఉండుము. ఆ విషయములో ప్రవీణులమని కొందరనుకొని విశ్వాస విషయము తప్పిపోయిరి. కృప మీకు తోడైయుండునుగాక (1 తిమోతి 6:20, 21).

క్రైస్తవులను శోధించడానికి విశ్వాసానికి హానికరమైన సిద్ధాంతాలు వస్తాయని సర్వశక్తిగల దేవునికి తెలుసు. అందులో కొన్ని సిద్ధాంతాలైతే న్యాయంగా ఉన్నట్టు కనబడడానికి "విజ్ఞాన శాస్త్ర" సంబంధమైన ముసుగుతో "వ్యర్థమైన డంబపు మాటలు పలుకు"తూ దర్శనమిస్తాయి (2 పేతురు 2:18). అందువలన, తన శాశ్వతమైన గ్రంథములో, " 'జ్ఞానమని' అబద్ధముగా చెప్పబడిన విపరీతవాదములకు దూరముగా ఉండుడని" తండ్రి తన పిల్లలను మెలుకువగా ఉంచాడు.

క్రైస్తవులు నిజమైన జ్ఞానమునకు వ్యతిరేకులు కారు. నిజమైన విజ్ఞాన శాస్త్రానికి దేవుడు కర్త, ఎందుకంటే విజ్ఞాన శాస్త్రము జ్ఞానమునిస్తుంది. దేవునియందును, ఆయన క్రీస్తునందున "**బుద్ధి జ్ఞానముల** సర్వసంపదలు గుప్తములై యున్నవి" (కొలస్సీ. 2:3; ఒత్తి పలకడం నాది). ప్రకృతిలోని దేవుని జ్ఞానం ఆయన బయల్పాటులోని (బైబిలు) జ్ఞానంతో ఏకీభవిస్తుంది; వాటి మధ్య ఎన్నడును సంఘర్షణ ఉండనేరదు. ప్రకృతిని గూర్చిన మానవ ఊహలు దేవుని ప్రత్యక్షతతో సంఘర్షణ కలిగియుండవచ్చు, కాని నమ్మకమైన క్రైస్తవులు మానవ ఊహలను నిజమైన విజ్ఞాన శాస్త్రంనుండి ఎప్పుడును వేరుచేస్తూనే ఉంటారు. మానవుడు ఎరిగిన దానికిని, తాను ఎరిగినట్టు తలంచేదానికిని వ్యత్యాసముండవచ్చు. మానవ అభిప్రాయాలను బట్టి క్రీస్తు ప్రభువు యొక్క శిష్యులు బైబిలును పారవేయడానికి సిద్ధంగా లేరు.

క్రైస్తవులు విజ్ఞాన శాస్త్రం పట్ల యథార్థతలేనివారుగాను, ద్వేష బుద్ధిగలవారుగాను అనేక సార్లు నిందింపబడ్డారు. అది అబద్ధముగా పలికే చెడ్డ మాట. అదే నిజమైయున్నా, పరిణామవాదులు అదే నేరానికి లోనైయున్నారు. వారిలో ఒకడు, కనీసం పక్షపాతియైన మనిషిని సయితం తృప్తిపరచగల వాస్తవాలను ప్రకృతిలో కనుగొనలేకపోయినా, వాస్తవానికి తప్పుగా రూపింపబడిన సమాచారాన్ని "పరిణామానికి" రుజువుగా ఉపయోగించాడు. ఎర్నస్ట్ హేకెల్ "పిండముల యొక్క ఉదాహరణలను తప్పుగా రుజువు చేయడం మాత్రమేగాక గతంలో వాటికున్న పేర్లను తీసివేసి క్రొత్త పేర్లు యిచ్చాడు. దానివలన ప్రొఫెసర్ ఆన్‌టన్ హిస్‌ను ప్రేరేపించి, హేకెల్ అబద్ధమాడుతున్నట్టు బహిరంగంగా

ప్రకటించేలా చేశారు. నేరుగా సంపాదించిన ఖచ్చితమైన జ్ఞానంనుండి 'నేను ఈ నేరారోపణలు చేయగలను,' ఎందుకంటె 'హేకెల్ కొరకు నిజమైన డ్రాయింగ్స్ నేనే చేశానని' " (ప్రొఫెసర్ ఆర్‌నాల్డ్ బ్రాస్) అన్నాడు.[1] విజ్ఞాన శాస్త్రవేత్త అని పిలువబడే అతను తానే మోసగింపబడి, "నా డయాగ్రాముల్లో కొన్ని నిజంగా ఫోర్జెరీలేనని నేను వెంటనే దీనంగా ఒప్పుకుంటాను ..."[2] తమ పాయింటును రుజువు చేసికొనడానికి బైబిలు విశ్వాసులు నకిలీపనులు చేసిన దోషులు కారు. సత్యానికి అలాటి సపోర్టు ఏదీ అక్కర లేదు.

ఏదియెలాగున్నా, పరిణామ సిద్ధాంతం మాత్రం మోసాన్ని లేక తంత్రాన్ని ఆధారంగా చేసికొన్నందుకు కలతపడలేదు. పరిణామ సిద్ధాంతాన్ని నమ్మే ఆరాధకులకు కారణాలేమున్నాయ్? సత్యం సత్యమే గనుక, పరిణామ సిద్ధాంతులు యివ్వగల బలీయమైన రుజువులను బట్టి మేము భయపడమని క్రైస్తవులు గప్పాలు కొట్టడం లేదు. ఒకవేళ పరిణామమే రైటైయుంటే (కాదనుకో), దానితో పోరాడడంవలన క్రైస్తవులకు వచ్చే మేలేమీలేదు.

## బహు బలీయమైన రుజువులు

(1) **పోలికలు.** పరిణామం పట్ల బహు సాధారణమైన వాదమేమంటే "కోతి మనిషిని పోలియున్నట్టు నీవు చూడడం లేదా?" మనిషి కోతిలోనుండి పరిణామం చెందాడనడానికి అదే రుజువైయుంటే, కాడిలాక్ (Cadillac) కారు ఫోర్డ్ (Ford)లోనుండి పరిణామం చెందిందని చెప్పవచ్చు ఎందుకంటె వాటికి కూడా కొన్ని పోలికలున్నాయి. నరునికిని, జంతువులకును కొంతవరకు పోలికలున్నాయనే దానికి ఎక్కువ తార్కికమైనది, "ఒకే గొప్ప దేవుడు సమస్తాన్ని సృజించినవాడు" అనేదే.

(2) **మరు జ్ఞాపకాలు.** నవమాసాల గర్భకాల సమయంలో మానవ పిండము లక్షల కొలది సంవత్సరాల పరిణామ చరిత్రను "జ్ఞాపకం" చేస్తుందనే భావనను కొందరు యింకను నమ్ముతారు – అంటే అది చేపనుండి ప్రాకెడు జంతువుకు, పక్షికి పాలిచ్చువాటికి మారుకొంటూ వస్తుందని వారంటారు. అదంతా వెర్రి ఊహ మరియు పరిహాసాస్పదమైనదై ఉంది. ఎందుకంటె (ఎ) "మరు జ్ఞాపకాల" చట్టం వృక్షాలకు వర్తించదు. వాటికి కూడా ఒకే పితరులున్నారని ఉద్దేశింపబడిందిగదా? (బి) కోతి పిండం యొక్క పుర్రె కోతికంటెను ఎక్కువగా మానవ పుర్రెను పోలియుంటుంది. అంటే, (మరు "జ్ఞాపకాల" ప్రకారం) కోతి మనిషి అయ్యి తిరిగి కోతిగా మారిపోతుందని దాని అర్థం.

(3) **రక్త పరీక్షలు.** రక్త పరీక్షలలో ఉన్న తప్పు చూపిన నిజం ఏమిటంటే, పరీక్షింపబడిన ముప్పై నలుగురు మనుష్యులలో ఏడు మాత్రం మానవ "సంబంధంగా" గుర్తింపబడ్డాయి మూడు "మధ్యస్థంగా" ఉండిపోయాయి.[3] ఆపై పరీక్షలు ఫలితాలు ఎనిమిది కోతులకు సంపూర్ణంగా మానవ రక్తముందట. అందువలన, పరీక్షలు నమ్మదగినవై ఉన్నట్టయితే, కొంతమంది మనుష్యుల కంటే కోతులే ఎక్కువ మనుష్యులుగా ఉన్నట్టున్నారు! ఈలాటి పరీక్షలవలనను పందికి బహు సమీప బంధువు తిమింగలం, యింకను అలాటి పరీక్షలే తిమింగలానికి అతి సమీప బంధువు గబ్బిలం!

(4) **పోషకులు చేసిన ఉత్పత్తులు**. పెంపకం చేసినవారు శ్రేష్ఠమైన పని చేసే గుర్రాలను, పందెపు గుర్రాలను పెంపొందించినా, లేక మాంసం కొరకు, పాలకొరకు జంతువులను పెంచినా – వారు కేవలం గుర్రాలను పశువులను తప్ప మరి ఏ యితరమైన వాటిని – ఏ క్రొత్త జాతిని ఉత్పత్తి చేయలేదు. ఎన్ని సార్లు గుర్రాలను దాటించి పెంచినా, వారికి గుర్రాలు తప్ప మరేమీ రాలేదు. వారు గట్టిగా రెండు శతాబ్దాలు కృషి చేశారు. పరిణామానికి విరుద్ధమైన తీర్మానాలే ఎక్కువగా వచ్చాయి. కృత్రిమమైన పెంపకం క్రొత్త జాతులను పుట్టించలేనప్పుడు, నడిపింపబడని, ఆలోచన లేని పరిణామం ఎలా చేయగలదు? ఒకడు గుర్రాలను గూర్చి ఆలోచిస్తుండగా, పాత మొండి కంచరగాడిద పరిణామ వాదుల మార్గంలో అడ్డగోలుగా నిలిచింది. ఒకే విధమైన రెండు జాతులను పెంచడంలో, గుర్రము గాడిదకు సంకరజాతి జంతువైన కంచరగాడిద వచ్చింది. అయితే, ఆ కంచరగాడిద తనకు తానే పుట్టించుకోలేదు. క్రొత్త జాతి తయారయ్యే మార్గమే లేదు. ప్రకృతియంతా కంచరగాడిదలా మొండిగానే ఉంటుంది. మరో తరం విజ్ఞాన శాస్త్రవేత్తల క్రొత్త ఊహలతో సహజత్వం మార్పు చెందడానికి నిరాకరిస్తుంది.

(5) **అవసరం లేని అవయవాలు**. మానవుని అపెండెక్స్ (పేగుతోక), పినీయల్ గ్లాండ్స్, థైరాయిడ్ గ్లాండ్స్ పరిణామం చెందే పూర్వ దేహంలోని అణగిపోయిన అవయవాలేనని పరిణామవాదులు తలంచుతారు. ఆ అవయవాలకు ఉండే ప్రయోగాత్మ కమైన ఉద్దేశాలను వారు ఎరుగనందున, వాటిని పట్టుకొని పరిణామాన్ని రుజువు చేయడానికి పూనుకున్నారు. వారు తమకు వచ్చిన ఊహలను ఊహించారు. దేవుడు ఆ అవయవాలకు నియమించిన ఉద్దేశాలను ఒక దానివెంట ఒకటి నిజమైన విజ్ఞాన శాస్త్రం కనుగొంటుంది. థైరాయిడ్‌నుండి ఊట అయోడీన్‌తో ఎక్కువగా కూడినది ఆరోగ్యానికి తప్పనిసరిగా అవసరమని తెలియబడింది. పీనియల్ గ్లాండ్ మూడవ కంటి శేషమైయుండక, అది దేహం యొక్క ఎదుగుదలను అదుపులో ఉంచేదిగా తెలుపబడింది.[4] అపెండెక్స్ సహితం విలువైన అవయవమైయున్నట్టు జాన్ హప్కిన్స్ యూనివర్సిటీకి చెందిన డా. హవ్వార్డు ఎ. కెల్లీ అన్నాడు: “పేగులు అంతర్భాగంలోని చెమ్మగా ఉంచి (రసాల) ఊటను, (ఆహారం) పీల్చుకొనడాన్ని అధికం చేస్తుంది.”[5]

(6) **భూమిలో శిలారూపాలుగా మిగిలినవి**. బండలలో జంతు జాతుల కళేబరాలు శిలా రూపాలుగా మిగిలిపోయినవి పరిణామాన్ని రుజువు చేస్తాయని అనేకులు ప్రయత్నించారు, ఏదియెలాగున్నా, అలా మిగిలిపోయినవి బాగా వృద్ధిచెందిన రూపాలే – ఒక దానిని మరొకటి కలిపే లింకులు అంటే, సగం పిల్లులు, సగం కుక్కలులాంటి మధ్యంతరంగా కన్పించేవి ఏవీలేవు. ఉత్పత్తి నేడు ఎలాగుందో ఎల్లప్పుడు అలాగే ఉందని శిలా రూపాలు తెలిపాయి: ప్రతి జాతి తన స్వజాతిని పుట్టించినట్టు తెలుపుతాయి.

(7) **పొట్టి గుర్రం**. గుర్రపు ఎముకలను పోలి గొర్రె పరిమాణంలో ఉన్న ఎముకలు కన్పించినందున, (అయిదు వేళ్ళున్నాయి) నవీన గుర్రం యొక్క పరిణామానికి వారికి రుజువు (లేక) ఉదాహరణ ఉన్నట్టు అన్నారు. అయినా, చిన్న జంతువులలోనుండి గుర్రం పరిణామం చెందినట్టు వారికి ఎలా తెలుసు? చిన్న జంతువు ప్రక్కనే పెద్ద గుర్రం జీవించలేదని వారికి ఎలా తెలుసు?

(8) **కన్పించని లింకులు.** దేవుడులేని పరిణామపు భక్తులు – మనిషికి, కోతికి మధ్య గల లింకులను కనుగొన్నట్టు చాలా తరచుగా చెప్పుతూ ఉంటారు. మానవులలో ఖ్యాతినొందిన నీయందర్ థల్ జాతి మనిషికి, కోతికి మధ్య కోట్లకొలది సంవత్సరాల క్రిందున్నట్టు, దాని చరిత్ర కొరకు జర్మనీలో ఒక పుర్రెను కనుగొన్నారు. పరపక్ష ద్వేషులైన పరిణామవాదులు చెప్పని విషయమేమంటే, వారు కనుగొన్న పుర్రెవంటి పుర్రెగల మనుష్యులు నేడు కూడా ఉన్నారనేది. జాలీ మనిషి అని ఎరుక చేయబడ్డవానికి (*Pithecanthropus erectus*) ("తిన్నగానున్న కోతి–మనిషి") అని పేరు యివ్వబడింది. దీనికి విస్తృతమైన గుర్తింపు నివ్వడానికిగాను వాని గూర్చి తమకు లభ్యమైనదంతా పుర్రెలో భాగం, రెండు దంతాలు మరియు తొడ ఎముక ఒకటి మాత్రమే. వాటిలో ఒక దంతము, తొడ ఎముక మాత్రం మనిషికి చెందిందిగాను, వాటికి (రమారమి యాభై అడుగుల దూరంలో కనుగొన్న) పుర్రెలోని భాగము, మరియు ఒక దంతము కోతికి సంబంధించినదని నేడు విజ్ఞాన శాస్త్రవేత్తలకు తెలుసు. అలా ఎముకలను కలిపి, అంటే, కోడి కళేబరం మీద మనిషి యొక్క పుర్రెను పెట్టి, కోళ్లుకూడా ఒకప్పుడు మనుష్యులలో చేరినవై ఉన్నాయని ఒకడు నిరూపింప ప్రయత్నించవచ్చు. కొన్ని చింపాంజీ ఎముకలను, కొన్ని మానవ ఎముకలను ఇంగ్లాండులో కనుగొని, వాటిని కలిపితే వచ్చిన అస్థిపంజరం యొక్క ఆకారంమీద పరిణామ వాదులు *eoanthropus* అని పేరు పెట్టారు.

## కారణమునకు నిలువనివి

క్రీస్తు మృతులలోనుండి లేచాడని క్రైస్తవులు స్థాపించితే, పరిణామవాదులు దానికి నవ్వి "కారణానికి నిలువనిది లేక జరుగనిది! అది ప్రకృతికి విరుద్ధం" అని అంటారు. అయితే అమెరికాలోని మొసలి యొక్క పొలుసులు ఈకలుగా మారిపోయాయంటే అది అసంభవం కాదు. కప్ప యొక్క చల్లని రక్తము కోడి యొక్క వేడి రక్తంగా మారడం కూడా నమ్మడానికి అశక్యమైనది కాదు. సముద్రపు తాబేలు యొక్క కాలు ఎర్ర పక్షియొక్క రెక్కగా మారిందని వారు ఎంతో సునాయాసంగా చెప్పుతారు!

ఊహించబడే కొన్ని మార్పులు జరగడం అసాధ్యమని ప్రతి ఒక్కనికి విదితమై యుంటుంది. ఉదాహరణకు, చేప భూజంతువుగా మారడంలో, పెట్టే గుడ్లలో మార్పు తెచ్చిందని ఊహించబడుతుంది. సముద్రంలో, గుడ్డునకు చాలినంత ఘన పదార్థముంది కాని ద్రవం లేదు, ద్రవాన్ని సముద్రం యిస్తుంది. భూమిమీదనైతే, గుడ్డు పెంకుకట్టి ఉండాలి. నీటినుండి తెల్ల జనను వేరుచేయడానికి యాసిడ్ ఉండాలి, పిండం యొక్క దేహంనుండి పనికిరాని వాటిని తొలిగించడానికి నీరు ఉండాలి, పనికిరానివాటిని నిలువజేసే వేరైన చోటు ఉండాలి. పైగా, పైనున్న పెంకును పగులగొట్టడానికి పిండమే ఒక ముక్కను తయారు చేయాలి. ఇదంతా కూడ తెల్లవారేలోపల జరగాలి లేకుంటే ఆ మాదిరి సజీవంగా ఉండలేదు![6] పది లక్షల సంవత్సరాలలో జరిగే పరిణామంగా అనిపిస్తుందా?

వేలాది సంవత్సరాల పరిణామంలో, తన చంటి మొనచుట్టు, పసి తిమింగలం "ముక్కును గట్టిగా పట్టి, పాలతోపాటు నీరు కలవకుండేలా ఒక సంచివంటిది తిమింగలానికి వచ్చేవరకు, తిమింగలపు పిల్ల పాలకొరకు ఏమి చేస్తుంది?"[7] తిమింగలపు పిల్లను కనడానికి దానికి పాలివ్వడానికి మధ్య ఎంత కాలం పడుతుంది?

పాలిచ్చే జంతువులు ప్రాకెడు జంతువులనుండి పరిణామం చెందితే, తల్లి పిల్ల కలిసి ఒక్క తరంలోనే పిల్లలకు పాలిచ్చే విధానం పాలిచ్చే జంతువులలో పరిణామం చెందాలి. తల్లికి చంటి మొనలు రావాలి, పిల్లలకు మెత్తనైన కండరపు పెదవులు పరిణామం చెందాలి.

పరిణామపు ఊహల్లో కారణాలకు నిలువని వాటిని చూపడానికి పై ఉదాహరణల్లో ఏదైనా లోపించిందేమో ఆలోచించు. పరిపూర్ణుడైన ఒకే మనిషి, స్వార్థపరత్వమనే ఛాయ లేనివాడు, మానవుని యొక్క అత్యంత ఆశీర్వాదమైయున్న యేసు కోతినుండి వచ్చాడని పరిణామ సిద్ధాంతమంటుంది!

## వ్యతిరేకంగా నిలిచిన వాస్తవాలు

మనుష్యులు 9,00,000 జంతు జాతులను కనుగొన్నారు, రమారమి 30 లక్షల పెంపకాలున్నాయి, "ప్రతిదీ తన స్వజాతినే పుట్టిస్తుంది." ఎంత దట్టమయిన సాక్ష్యమది![8] సర్వశక్తుడు ఎలా శాసించినట్టు మోషే చెప్పాడో అవి అలాగే చేస్తున్నాయి: "దేవుడు – వాటి వాటి జాతి ప్రకారము జీవముగల వాటిని, అనగా వాటి వాటి జాతి ప్రకారము పశువులను పురుగులను అడవి జంతువులను భూమి పుట్టించుగాకని పలికెను; ఆ ప్రకారమాయెను" (ఆది. 1:24). ప్రకృతి పరిణామాన్ని సత్యనిరూపణను గావించలేక పోతుంది. కాని అనుదినము లక్షల కొలది మార్గాల్లో సూక్ష్మజీవి మొదలుకొని తిమింగలమువరకు, మోషే సత్యాన్ని చెప్పాడని ప్రకృతి తెలుపుతుంది.

పరిణామానికి విరుద్ధంగా నిలిచిన మహత్తరమైన వాస్తవం నరుడే, నరుని జంతువులలో ఒక తరగతిగా నిలబెట్టడం న్యాయం కాదు. భౌతికమైన రూపులోనే నరునికిని, కోతికిని ఏమైనా పోలికలు ఉన్నాయని చెప్పదలచుకొంటే, నరుడైతే శరీరము, మనస్సు మరియు ఆత్మగల వ్యక్తియైయున్నాడు. తన శరీరం ఎంత వాస్తవమో తన ఆత్మయు అంతే వాస్తవం. ఈ విషయాలు మొండి వాస్తవాలు. మానసిక విధానంలో నరుడు ఏ మాత్రమును జంతువును పోలియుండడు. ఒక కోతి ఎంపైర్ స్టేట్ బిల్డింగ్ లేదా క్వీన్ మేరీలాంటి ఓడను కట్టగోరినప్పుడు, దాని మనస్సును, మానవ మనస్సుతో పోల్చ వీలుంటుంది.

జంతువులు ఏ విధమైన పురోభివృద్ధిని కనుపరచలేదు, అదే చెట్లలో జీవించుతూ, చరిత్ర అంతటిలో అవే పనులు చేస్తున్నాయి. ముందుకు పోగలిగిన ప్రాణి నరుడు ఒక్కడే. నరునికి మాటలాడే శక్తి ఉంది. భాషలమీద "ప్రొఫెసర్ మాక్స్ ముల్లర్ వ్రాసిన తన పుస్తకంలో, 'ఏ జంతువును దాట జాలని నది రూబికన్ నది' " అని అన్నాడు.[9] చంపినందుకు గాను ఏ గొరిల్లాయు చెరలో బంధింపబడలేదు. ఎందుకంటే నరునికి

కలిగియున్న మనస్సాక్షి, నీతి, (సత్ప్రవర్తన) తప్పు ఒప్పుల జ్ఞానం దానికి లేదు. వీటన్నిటిని నరుడు కలిగియున్నాడనేది వాస్తవం. అతనికి రెండు కాళ్లున్నాయనేది ఎలా వాస్తవమో యిది కూడా అంతే వాస్తవం. అంతే కాదు ఈ లక్షణాలు అతనికి గొరిల్లానుండి గాని మరి ఏ యితర జంతువునుండి గాని సంక్రమించినవి కావు. ఎందుకంటే వాటికి అలాటి లక్షణాలు లేవు గనుక. నరుని జంతువులతో జమకట్టకూడదు. భూమికంటే ఆకాశము ఎంత ఎత్తుగా ఉన్నదో, అలాగే, నరుడును జంతువుకంటె అంత ఉన్నతమైనవాడైయున్నాడు. వినయముతో కూడిన ఆరాధనలో ఏ జంతువును హెచ్చయిన శక్తికి మ్రొక్కదు; దానికి ఆరాధన అంటే ఏమో కూడా తెలియదు. నరుడు చేస్తాడు; నరులందరు చేస్తారు. ప్రతి మనుష్యుడు ఏదో ఒక దానిని ఆరాధిస్తూ ఉంటాడు. అయితే ఏ జంతువూ దేనినీ ఆరాధించదు. అది వాస్తవం; కాదన వీలులేనిది కూడా. ఈ ఆరాధించే స్వభావం, అతనికి అలాటి ఏదీ లేని కోతి తండ్రినుండి సంక్రమించలేదు అనేది కూడా అంతే నిశ్చయం. నరుడు కార్బన్, సోడియమ్, హైడ్రోజన్, మిగిలిన యితర రసాయన పదార్థాల కలయిక అయిన మాట వాస్తవం. కాని శరీరం అత్యంత అల్పమైనది. దానికంటె "ఎక్కువైనది" మనిషికుంది, దానిని గురించి ఆదికాండం 2:7లో వివరించబడింది: "దేవుడైన యెహోవా నేలమంటితో నరుని నిర్మించి వాని నాసికారంధ్రములలో జీవవాయువును ఊదగా నరుడు జీవాత్మ ఆయెను" అనే దానికి మించిన వివరణ ఎన్నడూ యివ్వబడలేదు.

## దాని ఫలితాలు

పరిణామం జీవితానికి ఏ ఉద్దేశం లేకుండ చేస్తుంది. నరునికి ఆత్మయే లేకుంటే, పునరుత్థానం లేదు మరియు పరలోకమే లేదు. పరలోకం లేకుండ, నీవు ఎంత త్యాగం చేసినా, యితరులకు సహాయం చేయడంలో నీవు ఎంతగా ప్రయాసపడినా, పందికంటె నీకు లభించే ఎక్కువైన బహుమానం ఏమీ ఉండదు. నరకం లేకుండ, నరుడు ఎంతటి దుర్మార్గుడుగా మారినా – జంతువులు చేయని కార్యాలు సహితం చేసినా – రాబోయే శిక్ష ఏదీ ఉండదు. దేవుని వాగ్దానాలు లేకుండ, జీవితం వ్యర్థమైయుంటుంది. నిరీక్షణ ఒక నక్షత్రాన్ని చూడకపోతే, ఆలకించుతున్న ప్రేమ ఒక రెక్క యొక్క శబ్దం వినలేక యున్నట్టయితే సమస్త జీవులలో నరులు బహు దౌర్భాగ్య స్థితిలో ఉంటారు.[10] పరిణామ సిద్ధాంతమే రైటైయుండినట్టయితే, అప్పుడు జీవితానికి అర్థం లేకుండా పోయేదే. మరియు మనలను చేసిన పరిణామపు దేవత మనలను నిందిస్తూ పరిహాసం చేస్తూ ఉండేదే: జీవించడమంటే ఏమో రుచి చూపింది, నిరంతరం జీవించాలనే వాంఛపెట్టింది, తరువాత ఒక కుక్కకు పట్టే గతివంటి గతి మనకు కలిగేలా తుంచివేసింది. పరిణామం యొక్క ఉద్రేకం కలిగించే ఆనందదాయకమైన నిరీక్షణా సందేశమదే.

పరిణామం యేసును అసత్యమైనవానిగాను, అబద్ధమైనవానిగాను చేస్తుంది. విషయాన్ని అది బహు బలీయంగా వ్యక్తపరచుతుందా? లేదు. క్రైస్తవ్యానికిని, పరణామానికిని మధ్య నిలిచియున్న అగాధాన్ని జనులు వెంటనే చూస్తారు. త్వరలోనే పరిణామానికి పట్టులేకుండా పోతుంది. ప్రభువైన యేసు ఆదికాండమును విశ్వసించి అందులోనుండి ఆయన కోట్

చేశాడు (ఆది. 2:25; మత్తయి 19:5; మార్కు 10:7లను చూడు). ఆదికాండం సత్యం చెప్తుతున్నట్టు పరిణామవాదులు నమ్మారు. అందువలన ఆదికాండం నిరాకరించడం అంటే క్రీస్తును నిరాకరించడమే. మోషే సందేశాన్ని నిరాకరించి క్రీస్తును వెంబడించడం ఒకేసారి అసాధ్యం. ఎందుకంటే ప్రభువు యిలా అన్నాడు: "అతడు నన్ను గూర్చి వ్రాసెను గనుక మీరు మోషేను నమ్మినట్టయిన నన్నును నమ్ముదురు. మీరతని లేఖనములను నమ్మని యెడల నా మాటలు ఏలాగు నమ్ముదురనెను" (యోహాను 5:46, 47).

నరుడు కేవలం ఒక హెచ్చయిన జంతువు మాత్రమే అయ్యుంటే, అప్పుడు యేసు మరణం కేవలం అవమానకరమైనది మాత్రమేగాక – అది వెర్రితనం అయ్యుండేదే ఎందుకంటే కేవలం జంతువులకు విమోచన అక్కరలేదు. ఆ సందర్భంలో క్రీస్తు యొక్క జాగ్రత్తగా సంకల్పింపబడిన జీవితం, మానవులందరి పాపములకొరకు మరణించడానికి ఆయన యెరూషలేము వెళ్లడం – ఏ ఉపయోగం లేనిదే అయ్యుంటుంది. పరిణామపు ఉపదేశమే రైటైయున్నట్టయితే, నరులకు పాపం లేదు, వారిని అక్కడనుండి రక్షించడానికి నరకం కూడా లేదు. పరిణామం యొక్క ఫలితాలు ఎంత ఘోరమైనవి ఎంతటి దూరం కొనిపోయేవంటే – అటు యేసు ద్వారాగాని పరిణామం ద్వారాగాని ఆరాధించుతామని ఎవడూ చెప్పుకోడు.

## అది గతించిపోతుంది

కొద్ది కాలంలోనే "జ్ఞానమని" అబద్ధముగా చెప్పబడిన ఈ చపల చిత్తం తక్కిన అటవి ఊహలవలె గతించిపోతుంది. విజ్ఞాన శాస్త్ర సంబంధమైన సిద్ధాంతాలు ఊహలు వస్తూ పోతూ ఉంటాయి. నేడు ఉపయోగింపబడే పాఠ్య పుస్తకం రేపు అపహాస్యం పాలౌతుంది. దేవుని గ్రంథానికి విరుద్ధమైన సమస్త ఊహలు గడ్డి పువ్వువలె ఉన్నాయి. "గడ్డి ఎండును దాని పువ్వును రాలును, అయితే **ప్రభువు** వాక్యము ఎల్లప్పుడు నిలుచును" (1 పేతురు 1:24బి).

సూచనలు

[1]Alfred W. McCann, *God - or Gorilla* (New York: Devin-Adair Co., 1925), 154-55. [2]Quoted in Douglas Dewar, *Difficulties of the Evolution Theory* (London: Edward Arnold & Co., 1931), 39. [3]Ibid., 31. [4]*Oliphant-Smith Debate* (Nashville: Gospel Advocate Co., 1952), 128. [5]Ibid., 132. [6]Dewar, 68-69. [7]Ibid., 86. [8]Adapted from W. W. Otey, *Creation or Evolution* (Austin: Firm Foundation Publishing Co., 1930), 110. [9] E. M. Roberts, *The Mystery of Life* (St. Louis: Publicity Service Co., 1933), 511. [10]Adapted.

# "ఏమి లేని దానిలోనుండి ఏదీ రాదు"

వర్షమునకు తండ్రియున్నాడా?
మంచు బిందువులను పుట్టించువాడెవడు?
మంచుగడ్డ యెవని గర్భములోనుండి వచ్చును?
ఆకాశమునుండి దిగు మంచును ఎవడు పుట్టించును? (యోబు 38:28, 29).

దేవుని ఉనికికి గల కారణాలన్నిటిలో అతి స్పష్టమైనది – ప్రతి కార్యానికి కారణం ఉండాలి అనేదే. తార్కికంగా అది కలిగింపబడని హేతువు వద్దకు నడిపిస్తుంది.[1]

## ప్రతిపాదింపబడిన వాదన

"దేవతల"యందు విశ్వాసముంచడానికి ప్లాటో మూడు కారణాలు తెలియజేశాడు. అయితే, "మొదటి స్థానంలో" అతడు "భూమి, సూర్యుడు, నక్షత్రాలు, విశ్వం యొక్క ఉనికి"నే సూచించాడు. "సూర్య చంద్ర నక్షత్రాలను దేవతలు ఉత్పన్నం చేసినట్టు" అతడు చెప్పాడు.[2] 19వ కీర్తనను పాటగా రూపు దిద్ది, ఆకాశ గోళాలు "పలికే మహిమాయుక్తమైన స్వరాన్ని" తాను వినగలుగుతున్నట్టు జోసఫ్ ఎడిసన్ యిలా అన్నాడు:

తమ్మును నిర్మించిన హస్తము దేవునిదేయని
అవి ప్రకాశించుతూ ఉండగా నిరంతరం పాడుతున్నాయి.[3]

చంద్రుడు దేనిచే నిర్మించబడ్డాడు? 1969 జూలై 2న ఆమెరికా దేశపు అస్ట్రోనాట్స్ నీల్ ఆర్మ్‌స్ట్రాంగ్, ఎడ్విన్ ఆల్డ్రిన్ 48.5 పౌన్ల చంద్ర సంబంధమైన పదార్థాలను సేకరించారు. 1. నునుపుగా ఉన్న రాళ్లు (బండలు), 2. మధ్య రకంగా ఉన్న నాపరాళ్లు, 3. మొనలు తిరిగిన రాళ్లు (అతికించబడినవి), 4. నున్నని పదార్థాలు (సన్న పదార్థాలు). ఈ పదార్థాలను విడదీసి చూస్తే, భూమిమీదనున్న పదహారు మూల పదార్థాలు వాటిలో ఉన్నాయి. వాటిలో ప్రధానమైనవి – టిటానియమ్, సిలికాన్, అల్యూమినమ్, యినుము, మెగ్నీషియం, కాల్షియం, సోడియం, మరియు పొటాషియమ్ అనేవి. భూమికి అంతగా వ్యత్యాసం కాని నిజమైన పదార్థంతోనే చంద్రుడు నిర్మించబడ్డాడు. కారణం లేకుండ పదార్థం తనంతట తానే ఉత్పన్నం కాదని తార్కిక వివేచన అంటుంది. శూన్యంలోనుండి స్వయంగా ఏదీ రాదు.

శాంత సముద్రంపైన దృఢమైన చంద్రుని సంబంధమైన బండల మీద ఈగల్

నిలిచిందన్నది వాస్తవం. ఈ వాస్తవం తగిన హేతువును కోరుతుంది. చంద్రుడు కనుక నిజమైన పదార్థంతో కూడి ఉంటే, దానిపై దిగ గలిగి, భూమికి తిరిగి తీసుకుని రాగలిగిన వస్తువులను కలిగి ఉన్నట్టయితే చంద్ర గ్రహానికి నిర్మాత ఉండాలి. అస్ట్రోనాట్స్‌వలన సేకరింపబడిన ఆధారం, చంద్రుని నిర్మాత ఎలాగున (లేక) ఎందుకు ఉనికిలోనికి వచ్చాడన్న సంగతికి రుజువు కాదు. అనంతమైన నిర్మాతలను ఊహించకపోతే, ఎక్కడో ఒక చోట, నిర్మింపబడని నిర్మాత ఉండియుండాలి. అందువలన సృజింపబడని సృష్టికర్త ఉండి తీరాలని తార్కిక జ్ఞానం అంటుంది.

సృష్టికర్త సృజింపబడనివాడైతే, ఆయన ఎల్లప్పుడు ఉండవలసియుంటుంది. అంటే ఆయన నిత్యుడని, సృష్టికర్తగా ఉండే సామర్థ్యాన్ని తాను ఎక్కడనుంచో పొందినవాడు కాడు. తాను స్వతంత్రుడు, స్వయంభవుడు. చంద్రుని ఉనికియే, స్వతంత్రుడును నిత్యుడునైయున్న సృష్టికర్త ఉన్నాడనడానికి యోగ్యతా పత్రమిస్తున్నట్టు గోచరిస్తుంది.

సృష్టి అనే గృహంలో చంద్రునివంటి అనేక వస్తువులు భాగమైయున్నట్టు అనేక మంది ప్రజలు ఆలోచిస్తారు. ప్రతి యిల్లు ఎవడో ఒకనిచే కట్టబడునని వారు ఆరాతీస్తారు. సమస్తమును కట్టినవాడు దేవుడేనని వారు తీర్మానిస్తారు (హెబ్రీ. 3:4 చూడు). ఆయన అక్కడ ఉన్నట్టు నిర్మాతను లేక కట్టువానిని ఎవరూ చూడనక్కరలేదు. ఎందుకంటే, ఆయన చేతి పనియే ఆయన చేసిన పనిని చాటుతోంది. లోకము యొక్క సృష్టి, ప్రకృతి యొక్క యిల్లు, "సృజింపబడినదైయుంది." అవిశ్వాసులకు కాపుదలగాని, జవాబు యివ్వగల శక్తిగాని అది లేకుండా చేస్తుంది (రోమా 1:19, 20).

చంద్రునియొక్క ఉనికి, దాన్ని చేసినవాని అవసరతను సూచించడం మాత్రమే గాక, ఖగోళంలోని దాని కదలిక, కదలికను పుట్టించిన వానిని కూడా సూచిస్తుంది. కదిలించేవారు అనంతంగా ఉన్నారని ఒకడు వాదించకపోతే, దాని కదలికను ఆరంభించ డానికి అలా కదిలించినవాడు ఏ విధమైన సహాయము అవసరము లేనివాడైయుంటాడు. అలా కదిలించినవాడు వస్తువులను కదిలించడానికి తనయందే శక్తిగలవాడై ఉంటాడు. పైగా, ఆ కదలికను ఆరంభించడానికి, ఏమీలేని స్థితిలోనుండి లేక శూన్యంలోనుండి అది కదిలింపబడే శక్తి రానట్టయితే, అలాటప్పుడు అలా కదిలించిన వాడు శాశ్వతంగా కదిలించేవాడైయుంటాడు. కదిలించేవారు అనేక మంది ఉంటారనేదాన్ని తార్కిక వాదం స్థిరపరచదు, కాని కనీసం ఒకనివైపు అది సూచిస్తుంది. విశ్వంలో ఉన్నట్టు గోచరిస్తున్నది ఒకటే ఒకటుంది. పైగా విశ్వంలో ఉన్నట్టు కన్పిస్తున్న ఏకత్వం ఒకే ఒకని సూచిస్తుంది. "లోకం చెడ్డగా పాలింపబడడానికి నిరాకరిస్తుంది; 'అనేకుల పాలన చెడ్డగా ఉంటుంది; ఒకే ఏలిక ఉండును గాక.' "[4]

## వాదన నిరాకరించబడింది

"ఏమీలేని దానిలోనుండి ఏమీ రాదనే" – ప్రాచీన వాదన ఎంతగా ఒప్పించేదైయున్నా అది భూమిని నరుని సృజించినవాని వద్దకు నడిపించేదైయున్నా – కొందరు పండితులు భూమినిగాని, నరునిగాని సృజించినది ఏదీ లేదని చెప్పడానికి పూనుకున్నారు. కేంబ్రిడ్జి

సెయింట్ జాన్ కాలేజీ ఫెలోషిప్ మరియు ప్రొఫెసరైయున్న ఫ్రెడ్ హోలీ, భౌతిక శాస్త్రవేత్తయై ఉన్నాడు. విశ్వానికి తల్లియైనది (హైడ్రోజన్ గాస్) ఏదీలేదు, నిత్యముండే ఆకస్మిక సంభవానికి పిలుపునిచ్చింది[5] అని అతడన్నాడు. మరొక ఆర్థర్ షూజర్ (1788–1860) అనే తాత్విక పండితుడు "గుడ్డి చిత్తము" విశ్వాన్ని సృజించుకొంటూ పోతుందన్నాడు,[6] మరియు హెన్రీ బెర్గ్సన్ (1859–1941) సృజించే పరిణామాన్ని గూర్చి, "స్పృహలేని వివేకం" యొక్క పరిణామాన్ని అతడు తెలిపాడు.[7] "తెలివిగల మతి హీనత" అనేది ఎంత అసంబద్ధమో ఆ ప్రయోగం కూడా అంత అసంబద్ధమైయుంది. తమ మనస్సులో దేవునికి చోటియ్యనొల్లకుంటే మనుష్యులు ఎంత దూరం పోగలరో దీని ప్రయోగం సూచిస్తుంది.

డేవిడ్ హ్యూమ్ అనేవాడు స్కాటిష్ తాత్వికుడు (1711–76), "ఏమి లేని దానిలోనుండి ఏమి రాదు" అనే ప్రతిపాదననుండి బలం పుంజుకొనడానికి అతడు శాయాశక్తుల ప్రయత్నించాడు. నాస్తికుడుగా, ఆ ప్రతిపాదన యొక్క బలమేమో హ్యూమ్ స్పష్టంగా ఎరిగియున్నాడు. అది అతన్ని ప్రోత్సహించింది ఎందుకంటే, విశ్వానికి కారణముందని ఆ ప్రతిపాదన చెప్పుతోంది. "ప్రాచీన తత్వశాస్త్రంలో అది సదాచారములేని ప్రతిపాదనగా" అతడు దానిని విసర్జించి, అలాటి సదాచారములేని ప్రాచీన తత్వశాస్త్రపు లోకోక్తితో ఏదైనా "దేనినైనా ఉత్పత్తి చేయగల సమర్థవంతమైనదిగా కన్పించవచ్చు" బహు "విపరీతమైన ఊహ నిర్ణయించే ఏదైనా సాధ్యపడుతుంది."[8] ఏదియెలాగున్నా, కొన్ని సార్లు హ్యూమ్, "ఈలాగున దాదాపు విజ్ఞాన శాస్త్రాలన్నీ ప్రజ్ఞ లేనివై మొదటి వివేకముగల కర్తను గుర్తిస్తాయంటూ, ఎక్కువ న్యాయ బుద్ధిగలవాడైనట్టు కన్పిస్తాడు."[9]

హ్యూమ్ యొక్క రీజనింగును కొట్టివేస్తూ, మారిస్కల్ కాలేజి, అబెర్డీన్‌లో 1770లో ప్రొఫెసర్‌గా ఉండిన జేమ్స్ బీటి యిలా అన్నాడు: "గనుక, (ఉండనారంభించినదేదైనా ఒక హేతువునుండి కలుగుతుంది) అని అంగీకరింపబడిన సిద్ధాంతం సామాన్య జ్ఞానం యొక్క సూత్రాల్లో ఒకటియని మేము తిరిగి చెప్పుతున్నాం. దానిని తార్కిక వివేచనగల ప్రతి మనస్సు నిజమని గుర్తిస్తుంది, గుర్తించి తీరాలి; అది నిరూపింపబడగలదని కాదు, కాని రుజువు లేకుండగనే ప్రకృతి యొక్క చట్టం దాన్ని నిర్ణయిస్తున్నదాన్ని బట్టి మనం నమ్మాలి, దానికి భిన్నంగా చూడడం సంపూర్ణంగా కారణానికి నిలువనిది, అసాధ్యమైనది మరియు ఊహింపకూడనిది."[10] తప్పు పట్టాలనే వాడి బహు బలీయమైన ప్రయాస అనంతరం కూడా, మానవ నిర్మితమైన ఒక చిన్న ఇల్లేకాని లేక ప్రకృతి యొక్క బ్రహ్మాండమైన యిల్లేకాని, దానికి ఒక నిర్మాణకుడున్నాడు.

కల్తీలేని వివాదం లేక కారణం ఏమి చేయగలుగుతుందో, అనుభవం ఏది ప్రదర్శించుతుందో అనేవాటి మధ్య వ్యత్యాసాన్ని చేయడంలో కూడా డేవిడ్ హ్యూమ్ కీర్తి గడించినవాడే. ఒక బంతి రెండవ బంతిని కొట్టినప్పుడు, రెండవ బంతి కదులుతుంది. ఆలాటి సంగతి జరిగినట్టు ఆదాము ఎన్నడూ చూడకుండ ఉండినట్టయితే, కేవలం అతని వివాదం వలన కారణ కార్యమే (causality) వివరణయని స్థిరపరచలేడని హ్యూమ్ స్థాపించాడు. ఉండనారంభించిన దేదైన ఏదో ఒక హేతువునుండి వస్తుందనే ప్రతిపాదనలో ఆ భాష ఉన్నట్టు చూప హ్యూమ్ తీర్మానించుకున్నాడు.

హ్యూమ్ యిలా అన్నాడు: "ఏ హేతువునుండైనా ఏ (కారణంవలన కలిగిన) ఫలాన్నైనా మనస్సు ఎల్లప్పుడు భావించగలదు, మరియు నిజంగా మరొకదాని మీద ఏ సంఘటన యైనా వెంట వస్తుంది; మనం దేన్ని భావించగలిగినా అది సాధ్యమౌతుంది, కనీసం భౌతికాతీతమైన భావంలో"[11] అతడింకను యిలా అన్నాడు: "అందువలన, ఉనికియొక్క ఆరంభంనుండి హేతువునుండి అనే ఉద్దేశాన్ని వేరుచేయడానికి ఊహకు స్పష్టంగా సాధ్యమే."[12]

సిద్ధాంత రీత్యా, మొదట బంతియొక్క శక్తి యివ్వకుండగనే మోదిన క్షణంనుండి రెండవ బంతి తనంతట తాను కదులుతున్నట్టు, ఊహించడం సాధ్యమే; అయితే అలాటి ఊహ అర్థరహితమై ఉంటుంది. అలాగే, సిద్ధాంతరీత్యా, విశ్వం హేతువులేనిదైనట్టు ఒకడు ఊహించగలడు, కాని అలాటి ఉద్దేశం అవివేకమైయుంటుంది. హ్యూమ్ యొక్క సాంకేతిక వివాదము తెలివిలేనిది, మరియు దేవుని యొక్క ఉనికిని రుజువు చేయడానికి ఉపయోగించే కారణ కార్య వాదము బలమైనదని అతని వివాదం రుజువు చేస్తుంది. పౌలు యొక్క నిజ జీవితపు హెచ్చరికకు అతని వివాదం ఒక ఉదాహరణనిస్తుంది: "ఆయనను అనుసరింపక మనుష్యుల పారంపర్యాచారమును, అనగా ఈ లోక సంబంధమైన మూల పాఠములను అనుసరించి మోసకరమైన నిరర్థక తత్త్వ జ్ఞానముచేత మిమ్మును చెరపట్టుకొని పోవువాడెవడైన ఉండునేమో జాగ్రత్తగా ఉండుడి" (కొలస్సీ. 2:8ఎ).

ఆయన లేడనే దాన్ని ఊహించవచ్చును గనుక దేవుని ఉనికియొక్క రుజువును ఏది అనుసరించదో, ఆయన ఉన్నాడని ఊహింపవచ్చును గనుక దేవుని ఉనికి లేదని రుజువు చేయడాన్ని అదే విధమైన లాజిక్ శాశ్వతంగా నిషేధిస్తుంది. అలాటి వివాదం స్తంభించిన స్థితియై ఉంటుంది. దానికి ఒకే పరిష్కార మార్గం కారణ కార్యమనే చట్టమే. ఈ చట్టము "నైతిక వివేచనకు పునాదియైయుంది. మానవ తెలివిలో ఎక్కువ భాగాన్ని యిది నింపుతుంది, మరియు సమస్త మానవ కార్యములకు ప్రవర్తనకు మూలమైయుంది."[13] ఈ విధంగా, గ్రహణ శక్తిగల, పరిశీలనగల పక్షపాతపు మనస్సులు చేయగల దానంతటి తరువాత, దేవుని ఉనికి కారణ కార్య వాదన చెక్కుచెరగకయే ఉంది.

మొదట కదలింపజేసిన వానిగూర్చి ప్లాటో వ్రాశాడు. తనంతటతానే చలించడం అనేది జరుగకముందు ఒక దానిమీద మరొకటి ఆధారపడిన తొమ్మిది రకాలైన చలనాలను అతడు పేర్కొన్నాడు. "తక్కిన వాటన్నిటికి పదివేల రెట్లు శ్రేష్ఠమైనదని" అతడు దానిని పొగిడాడు. ఎందుకంటే అది "తనంతట తానే చలిస్తుంది" – "అది సమస్త చలనాలకు ఆరంభమైయుంది."[14]

"కోట్లకొలది (bodies) వస్తువులు ఆ తరువాత చలనంలో పెట్టబడియుండినా," "సమస్త చలనములకు ఆరంభమైయున్న" "స్వయం చలనపు సూత్రం" అవసరమని ప్లాటో నిలదీశాడు. వెనుకకు నెట్టి అనంతంగా చలింపజేసేవారిని తార్కికంగా నిలుపలేమని అతడు భావించాడు. (అంటే, ఈ కదలిక గొలుసుగుండా ఒకడు వెనుకతట్టుకు చూస్తే, చిట్ట చివరకు ఏదో ఒకటి తొలి చలనాన్ని కలిగించాలి, అది కూడా మరి దేనిచేతను కదలింపబడనిదైయుండాలి.) అరిస్టాటల్ యిదే లాజిక్‌ను తిరిగి చెప్పి, మొదట చలనం కలిగించినవాడు నిత్యుడైయుండాలి అని అన్నాడు. "ఏదీ శాశ్వతంగా ఉండకపోతే, అప్పుడు

ఏదీ సంభవించేది ఉండదు; సంభవించే విధానం జరగాలంటే ఏదో ఒకటి ఉండి తీరాలి, అంటే, దానినుండి వస్తువులు ఉనికిలోనికి వస్తాయి ఈ వరుసలో చివరిది ఉత్పత్తి చేయబడనిదైయుండాలి, ఎందుకంటే ఈ వరుస ఏదో ఒక దానితో ఆరంభం కావాలి, (ఎందుకంటే) ఏమీ లేని దానిలోనుండి ఏమీ రాదు గనుక."[15]

హ్యూమ్ తన వాదనపై అత్యధికంగా వ్రాసిన పిమ్మట, దేనికి అతడు "నవ కల్పికుడని"[16] చెప్పుకున్నాడో, దాని విషయమై తన స్థితిని వెనుకకు మల్చుకొంటున్నాడు చూడు,

> ఒక యింటిని మనం చూచినట్లయితే, ... అత్యంతమైన నిశ్చయతతో, దానికి శిల్పి లేక నిర్మాణకుడు ఉన్నాడని మనం తీర్మానిస్తాం. ... అయితే విశ్వం యింటివంటి పోలిక కలిగిందనే దాన్ని తప్పక నీవు స్థాపించలేవు. కొంత నిశ్చయతతో అలాటి హేతువును మనం ఊహించగలం, లేదా అలాటి పోలిక యిక్కడ పూర్తియైనది, పరిపూర్ణమైనది. సాదృశ్య లేమి ఎంత స్పష్టమైనదంటే, యిక్కడ ఏదైనా నీవు నటించగలిగితే, అలాటి హేతువుకు సంబంధించి ఒక ఊహ, ఒక అనుమానం, ఒక నమ్మకమే, ...[17]

ఏదియెలాగున్నా, అతడు తిరిగి వచ్చిన వాదనకు అర్హత కలుగునట్లు, "అలాటి జీవి తప్పక ఉన్నాడని" చెప్పలేము అని వ్యక్తపరచాడు. "సాధ్యమైన ఫలితాలన్నింటికి కారణంగా పని చేసే చాలినంత జీవియొక్క ఉనికిని ఒకడు అంగీకరించినట్టయితే," కారణ కార్యపు వివాదంనుండి ఒకడు చెప్పేదంతా అదే. "సర్వానికి చాలిన అవసరమైన హేతువు"నుండి లోకం వచ్చినట్టు ఇమ్మానుయేలు కాంట్ అనే జర్మనీ తాత్వికుడు (1724–1804) అంగీకరిస్తాడు. అయితే అలా మాట్లాడడంలో, అతడు మాటను నిలబెట్టుకొని, "ఆ ఉనికి దానికి అదే అవసరం" అని అన్నాడు.[18]

"సర్వానికి చాలినంత అవసరమైన హేతువు" యొక్క "ఉనికి దానికి అదే అవసరమయ్యింది" అలా కానట్టయితే, "తనకు తానే అవసరమైన ఉనికి" మరి యొక ఉనికినుండి వచ్చునదైయుంది. ఆ విధంగా "తనకు తానే అవసరమైయున్న ఉనికిని" ఎదుర్కొనవలసి వచ్చినప్పుడు, అతడు కేవలం రోజును నెట్టి వేస్తున్నాడు. చివరికి, అతడు ఆ (Being) జీవిని కేవలం ఒక "క్రమపరచు సూత్రంగా" గుర్తించుతున్నాడు. అలాటప్పుడు అది "సర్వానికి చాలినంత అవసరమైన కారణం" ఎలాగైయుంటుందో అశ్చర్యంగా ఉంటుంది.

హ్యూమ్ యిలా వ్రాశాడు, "అన్ని రకాలైన అంశాలకు సంబంధించి," ఆలోచనకు, నమ్మికకు, మరియు ఆలోచనా శక్తికి మరియు నమ్మికతోను, భద్రతకు, సమ్మతికి సహితం పరిపూర్ణమైన అవసరత అనేదాని క్రింద పడియున్నాం.[19] "సందేహవాదినని" హ్యూమ్ తన్ను గూర్చి చెప్పుకున్నా, "లోపములేక నమ్మికయుంచు క్రైస్తవుడైయుండడానికి అది అతి ప్రాముఖ్యంగా అవసరమైన తొలి మెట్టని" అతడు చెప్పాడు.[20] "అడుగు భాగాన ఉన్న, అక్షర సంబంధమైన, ఖచ్చితంగా ఏదీ తీర్మానించలేని దానితో అంగీకరింపబడే"[21] అని అతడు చెప్పిన వివాదాలతో బహు వివేకముగల బుర్ర వ్యర్థపరచబడడం బహు విషాదకరం. దాదాపు ఏమీ లేని దాని గూర్చి జరిగిన అధికమైన అల్లరి అనంతరం, పవిత్రమైన భక్తి "మాత్రమే జీవితంలో ప్రాముఖ్యమైన గొప్ప ఆదరణయై ఉంటుందనియు; దురదృష్టాలు ఎదురైనప్పుడు వాటన్నిటి మధ్య ప్రధానమైన ఆధారం, మానవ ఊహకు

సాధ్యమయ్యే అత్యంత అంగీకారమైన ఆలోచన అసలైన ఆస్తికత్వమని చెప్పవచ్చు"ననే ప్రతిపాదనకు అతడు తిరిగి వచ్చాడు.[22] తన సందేహ వాదాన్ని అనుసరించి హ్యూమ్ వ్యతిరేకార్థముగా దీన్ని వ్రాసియున్నట్టయితే, దానిని అతడు యిక్కడ సూచించలేదు.

(శూన్యంలోనుండి ఏదో వచ్చిందనడం వలె) అర్థసహితం కానిది ఏది. "పరిపూర్ణమైన (Being) జీవి యొక్క అవసరత విషయమై మాట్లాడుతూ" హ్యూమ్ నిషేధించిన దాని వెంట ఇమ్మానుయేల్ కాంటు పడ్డాడు.[23]

అలాటి వాదనలో ఉన్న తప్పు త్రోవకు లాగే ఉద్దేశంతో కాంట్ జీవించలేకపోయాడు. మరియు తరువాత – "విశ్వాసము" వలన[24] "ప్రథమ జీవిని" ని "ఆయన," సర్వము నెరిగిన, నీతిమంతుడు, సర్వశక్తుడు, సర్వ శ్రేష్ఠుడు, నిత్యుడు, అన్ని చోట్ల ఉన్నవాడని[25] అతడు సూచించాడు.

అలాగే, హ్యూమ్ ఉత్సాహము లేని, తీవ్రమైన తన రీజనింగ్‌ను విడిచి వేసినట్టున్నాడు (కాదన వీలులేని అయితే అమలు చేయ సాధ్యము కాని తప్పు మార్గమునకు లాగు దానిని విడిచి) వ్యతిరేకార్థమును సూచించని "దేవుని సహజమైన గుణగణాలను" అతడు సూచించాడు.[26] "మన విశ్వాసం యొక్క దైవికమైన ఉద్దేశాన్ని" గూర్చి సహితం అతడు మాట్లాడాడు.[27]

ముందుగా హ్యూమ్, కాంటులచే వినియోగింపబడిన అదే ఖండితమైన రీజనింగును వాల్టర్ కఫ్మన్ ఉపయోగించి "అవసరత" అనే విశేషణం "జీవి" అనే నామ వాచకాన్ని మార్పు చేయనేరదు ఎందుకంటే అలాటిది "అక్రమమైన సముచ్ఛయం" అని అతడు బలపరచాడు. అలాటి రీజనింగ్ "సంపూర్ణంగా అక్షర సంబంధమైనది"[28] అని హ్యూమ్ తరువాత పేర్కొన్నాడు. కాంటేమో ముందుకు వెళ్లి దేవుని గుర్తించాడు. కఫ్మన్ అలా చేయడానికి నిరాకరించాడు.[29]

"ఇంద్రియ బోధక లోకంలో తప్ప ... కారణ కార్య సూత్రంలో అర్థం లేదని" కాంట్ వాదించాడు.[30] మనం సరిగ్గా నిలిచియున్నది అక్కడే, ఇంద్రియ బోధక లోకానికి లెక్క చెప్పుమని కారణ కార్య సూత్రాన్ని సహాయం కోరుతున్నాం. "కాస్మోలాజికల్ రుజువు అనేది ఆంటొలాజికల్ రుజువు యొక్క వాస్తవం మీద నిలుస్తుందని చెప్పబడే పూర్తి తీర్మానం యొక్క బలం కేవలం భావాలుగా రూపొందుతాయి"[31] అని అతడు వ్రాశాడు. ఎందుకంటె "సంపూర్ణంగా అవసరమైన జీవి" (Being) అవకాశం కలిగియున్న షరత్తులు "కల్తీలేని భావాల మధ్య వెదకడానికిగాను ఒకడు అనుభవాన్ని విడిచి పెట్టాలి."

"కాస్మోలాజికల్ రుజువులో దాగియున్న" "సమస్తమైన గూడు" అయ్యున్న ఊహలను కాంట్ క్రమబద్ధంగా ప్రదర్శించడానికి ప్రయత్నించిన తరువాత, అతడు తన మనస్సును మార్చుకున్నట్టు కన్పిస్తుంది. "సాధ్యమయ్యే ప్రతి విధమైన ఫలితాలకు కారణంగా పని చేయడానికి సంపూర్తిగా సరిపోయిన జీవి (Being) యొక్క ఉనికిని లోనికి రానిచ్చేలా సమ్మతింపవచ్చు."[32]

## ముగింపు

తీర్మానమేమంటే – చంద్రుని యొక్క ఉనికి, చంద్రుని నిర్మించినవానిని సూచిస్తుంది. మరియు చంద్రుని యొక్క కదలిక కదిలించిన వానిని సూచిస్తుంది. ఈ నిర్మాణకుడు/ చలింప చేసినవాడు స్వతంత్రంగా ఉన్నవాడై నిత్యుడైయుండాలని లాజిక్ అంటుంది.

---

సూచనలు

[1]సాధారణంగా ఈ రీజనింగును "కాస్మోలాజికల్ ఆర్గ్యుమెంట్" అంటారు. కాని యిందులోని విషయం "కారణం"నుండి వాదం పిలిచేలా కోరుతుంది. "కాస్మోలాజికల్" అనే మాటకు "క్రమమునకు సంబంధించిన" అర్థమిచ్చేది, "కారణం" నుండి చేసే వాదనకు సరిపోదు. "కాస్మోలాజికల్" అనే పదం *kosmeo* అనే పదం నుండి వచ్చింది, అంటే "పేర్చు లేక క్రమముగా ఉంచు" అనే అర్థమిస్తుంది. విశ్వం క్రమబద్ధంగా నిర్మించబడిందనే దానిలో దేవుని ఉనికికి చట్టబద్ధంగా చెల్లేవాదం కన్పిస్తుంది, కాని యిది మాత్రం కారణకార్య వాదమైయుంది. [2]Plato, *The Works of Plato,* Book X, *Laws,* trans. B. Jowett (New York: Dial Press, n.d.), 453. [3]Joseph Addison, "The Spacious Firmanent on High," *Songs of Faith and Praise,* comp. and ed. Alton H. Howard (West Monroe, La.: Howard Publishing Co., 1994). [4]G. R. G. Mure, ed., *Aristotle* (New York: Oxford University Press, 1964), 173. [5]James Oliver Buswell Jr., *A Systematic Theology of the Christian Religion* (Grand Rapids, Mich.: Zondervan Publishing House, 1962), 1:82. [6]Ibid., 1:84. [7]Ibid., 1:85. [8]David Hume, "An Enquiry Concerning Human Understanding," in *Hume Selections,* ed. Charles W. Hendel Jr. (New York: Charles Scribner's Sons, 1955), 191, 192n. [9]Hume, "The Dialogues Concerning Natural Religion," in *Selections,* 385. [10]James Beattie, *An Essay on the Nature and Immutability of Truth: in Opposition to Sophistry and Scepticism* (Edinburgh, Scotland: A. Kincaid and J. Bell, 1770), 111.

[11]David Hume, "An Abstract of a Treatise of Human Nature," in *An Enquiry Concerning Human Understanding,* ed. Charles W. Hendel Jr. (Indianapolis: Liberal Arts Press Division of the Bobbs-Merrill Co., 1955), 188. [12]Hume,"The Treatise of Human Nature," in *Selections,* 29. [13]Hume, *"Enquiry,"* 192. [14]Plato, *Plato Selections,* ed. Raphael Demos (New York: Charles Scribner's Sons, 1927), 429-30. [15]Aristotle, *Metaphysics,* quoted in John Hick, ed., *Classical and Contemporary Readings in the Philosophy of Religion* (Englewood Cliffs, N.J.: Prentice-Hall, 1965), 467. [16]Hume, "Abstract," 198. [17]Hume, "Dialogues," 304. [18]Immanuel Kant, *Kant Selections,* ed. Theodore Meyer Greene (New York: Charles Scribner's Sons, 1957), 258. [19]Hume, "Dialogues," 390n. [20]Ibid., 401.

[21]Ibid., 390n. [22]Ibid., 397. [23]Immanuel Kant, "Critique of Pure Reason," in *Kant Selections,* ed. Theodore Meyer Greene (New York: Charles Scribner's Sons, 1957), 244. (Emphasis his.) [24]Immanuel Kant, "Critique of Judgement," in *Kant Selections,* ed. Theodore Meyer Greene (New York: Charles Scribner's Sons, 1957), 525. [25]Ibid., 509. [26]Hume, "Dialogues," 390. [27]Ibid., 401. [28]Ibid., 390n. [29]Walter Kaufmann, *Critique of Religion and Philosophy* (New York: Harper & Bros., 1958), 111. [30]Kant, "Critique of Pure Reason," 255.

[31]Ibid., 254. కాస్మోలాజికల్ ఆర్గ్యూమెంటును చూడు. ontological ఆర్గ్యూమెంట్ ఉనికికి సంబంధించినది. కాంట్రుబరీవాడైన Anselm యొక్క యోచన ప్రకారం, ఉనికిలో లేని జీవిని గూర్చి ఎరిగినట్టుండడం అసాధ్యం; గనుక దేవుడున్నాడు. See the discussion of the cosmological argument in note 1 on page 15. The ontological argument pertains to the question of existence. According to the thinking of Anselm of Canterbury, it is impossible to be aware of a Being who does not exist; therefore, God exists. [32]Ibid., 255. (Emphasis his.)

# విశ్వం యొక్క క్రమాన్ని ఎలా వివరించగలం

ఈ మహా విశ్వం వెనుక, దాని అనేక భాగాలను బహు జాగరూకతతో అమర్చడానికి చాలిన సమర్థవంతమైన మేధస్సు (mind) కన్పిస్తుంది, ఆ అమరిక ఆకస్మిక సంభవం వలన సాధ్యం కాదు. విశ్వం క్రమాన్ని ప్రదర్శించుతోంది, ఏదో సంభవాల రూపాన్ని కాదు. అది వ్యక్త స్థితియేగాని అవ్యక్త స్థితి కాదు.[1] దానికి ప్లానింగ్ ఉన్నట్టు ఆధారాలను కలిగియుంది, గనుక ప్లాన్ వేసిన వానిని సూచిస్తుంది. మేధస్సు (mind) లేకుండ ఈలాటి అమరిక అసాధ్యమౌతుంది. అందువలన, (కారణ కార్యాన్ని దాటి) ఆస్తికత్వాన్ని అంగీకరించడానికి యిది రెండవ గొప్ప కారణమైయుంది.

## అక్షరమాలలోని అక్షరాలు

ఒకడు ఒక డబ్బాను తెరిచి, అక్షరమాల యొక్క అక్షరాలను[2] కనుగొనినప్పుడు, వాటిని చేసిన వానిని ఊహించి తీరాలి. ఆ అక్షరాలను ఒకడు ఒక పళ్ళెములో పోస్తే, అవి ఒక పద్యంగానో లేక 23వ కీర్తనగానో రూపు దిద్దుకోగలిగిన స్తోమత వాటికి లేదు. అక్షరమాలలోని అక్షరాలు పద్యం కాక మునుపు, మేధాశక్తి – అవసరం. ప్లాన్ చేసిన మేధస్సు, క్రమంగా నిలిపినవాడు అవసరం. అలాగే అక్షరమాలయొక్క అక్షరాలు, సంఖ్యలు నిఘంటువులు కూర్చడం టెలిఫోను డైరెక్టరీ ముద్రణ శాలలో జరిగిన ప్రేలుడు వల్ల ఏర్పడవు.

## ఉక్కు ముక్కలు

చిన్న ఉక్కు ముక్కలు గడియారంగా రూపొందడంలో అమరిక గోచరిస్తుంది అనే వాదం యొక్క శక్తి పోకడను డేవిడ్ హ్యూమ్ ఒక తీర్మానంతో ఎదుర్కొన్నాడు. కలిపి పారవేసిన “కొన్ని ఉక్కు ముక్కలు,” ఆకారంగాని రూపంగాని లేనివి, “గడియారంగా తమంతట తామే రూపొందలేవు,” అలాటి పనికి కేవలం “మానవ మేధస్సే” కావలసి వస్తుందని హ్యూమ్ అంగీకరించాడు. “మెదడు యొక్క ఈ చిన్న ఆందోళనాన్ని మనం యోచన అని పిలుస్తాం.” అయితే విశ్వం యొక్క సృష్టి వెనుకనున్న మేధస్సు (mind)తో పోలికగా ఎంచడానికి యిది బహు స్వల్పమైనది మరియు బహు అసంపూర్ణమైనది[3] అది ఎంతటి అల్పమైనా లేక అసంపూర్ణమైనా – గడియారాన్ని నిర్మించడానికి మానవ మేధస్సు యొక్క ఆలోచన అవసరమైనప్పుడు విశ్వాన్ని నిర్మించడానికి ఎంత ఎక్కువైన మేధస్సు అవసరమో!

# మానవ దేహం

రసాయన శాస్త్రవేత్త ఎవరో ఒకరు మానవ దేహాన్ని నిర్మించడానికి 64 మూల పదార్థాలను ఏకంగా సమ్మేళనం చేశాడు. ఆ అరవైనాలుగు - యథాతథంగా కాక ఆయారూపాల్లో (అస్థిపంజర, కండర, శ్వాస, ప్రచురణ, విసర్జన సంబంధమైన ఏర్పాట్లు కలిగి), అద్భుతమైన సంయోజనతోను, బహు భద్రంగా క్రమ తీరులో కలుపబడ్డాయి. ఒక దేహంలో వెయ్యి మైళ్ల రక్త కణాలు, 15 లక్షల చెమట గ్రంథులు, 70 కోట్ల ఊపిరి తిత్తుల కణాలు, 3 లక్షల కోట్లు నరాలకు సంబంధించిన కణాలు, 180 లక్షల కోట్లు ఎర్ర కణాలు, వగైరాలను ఎవరో ఒకరు అన్నిటినీ అమర్చాడు.

ఈ 64 మూల పదార్థాలు తమంతట తామే ఉనికిలోనికి వచ్చాయి, అవన్నీ వాటికవే కలవడం తటస్థించింది, తమ్మును తామే అమరిక చేసికొని, వీధిలో నడిచిపోతున్న మనిషిగా రూపొందించుకున్నాయని ఆలోచించే వ్యక్తితో తార్కికంగా మాట్లాడడం కష్టం. భౌతిక శాస్త్రవేత్త (గాలెన్) వద్దనుండి నేర్చుకున్న ఒక వింతైన భాగాన్ని డేవిడ్ హ్యూమ్ వర్ణించడం ఆశ్చర్యంగా ఉంది, మానవ దేహంలో తాను అన్వేషించిన దాన్ని బట్టి నాస్తికత్వంనుండి మారినవాడు గాలెన్. నలభైరెండు పైబడిన "ప్రత్యేకమైన ఉద్దేశాల"తో, "అత్యధికమైన ఉపాయముచే ప్రదర్శింపబడిన," "284 ఎముకలను అతడు లెక్కించాడు" అని హ్యూమ్ అంటాడు. చర్మాన్ని, ఎముకలను చేర్చికట్టే తెల్లని నరాలను, మరియు నాళాలను, "సంఖ్యకును, భాగముల యొక్క చిక్కుకునుగల అనుపాతంలో కల్పితంగా చక్కదిద్దబడిన" వాటిని అతడు ఆలోచిస్తుండగా ఆశ్చర్యమే కలిగింది! అని హ్యూమ్ అన్నాడు. వివిధ రకాలైన ఆరువందల కండరాలను అతడు శ్రద్ధగా గమనించమన్నాడు! "వాటిలో ప్రతి ఒక్కటి వివేచనతో పెట్టబడి 6000 (కంటె మించిన) ఉద్దేశాల కొరకు క్రమపరచబడ్డాయి." ఇంక మెదడు! గాలెన్ యొక్క వర్ణనతో హ్యూమ్ ఎంతగా కదిలింపబడ్డాడంటే, "సూపర్ ఇంటెలిజెన్స్‌ను యిప్పుడు ఎవడు సందేహించగలడు?" అని సందేహవాదియే ఆశ్చర్యపోయాడు. విశ్వాసి అయ్యేంతవరకు దగ్గరకు వచ్చిన తరువాత, అతడు సందేహంలో తిరిగి పడిపోయాడంటే, ఎవడైనా అతని విషయమై విచారించకపోడు.[4]

మానవ దేహంలో భద్రంగా లేక శ్రద్ధగా చేయబడిన అమరికకు మానవ దేహంలోని యితర ఉదాహరణలలో మాంసకృత్తులు చేర్చబడ్డాయి. "ప్రతి విధమైన జీవకణం, దేహంలోని ప్రతి అవయవము, ప్రత్యేక రకమైన మాంసకృత్తులను తనకొరకు చేసి కొంటుంది." మరియు జీవులలోని ప్రతి జాతిలోను యివి వేరు వేరుగా ఉంటాయి. ఈ మాంసకృత్తులు అమినోయాసిడ్స్‌చే కూర్చబడి ఉంటాయి. దాదాపు ఇరవై అమినోయాసిడ్స్ యొక్క వ్యత్యాసమైన అమరికను బట్టి ప్రతి రకమైన మాంసకృత్తి కణం - ఒకదాని కొకటి భేదం చేయబడుతుంది. దేహంలోని ప్రతి అవయవం కొరకు సరియైన మాంసకృత్తిని తయారు చేయడానికిగాను ఆ అమినోయాసిడ్స్ యొక్క సరియైన కలయిక మీద ప్రతి ప్రాణియు ఆధారపడియుంటుంది. "మాంసకృత్తి తీసికోగల రూపాల అవకాశం ఎంత విస్తారమైనదంటే, సంఖ్యకు సంబంధించిన దృష్ట్యా, తప్పక సంభవించునట్టిది జరుగక

పోవచ్చునని గణిత శాస్త్రపు బుర్ర తేల్చవచ్చు." ఇన్‌సులిన్ అనే హార్మోను చిన్న మాంసకృత్తి యొక్క భాగమైయుంది. అది పదహారు అమీనోయాసిడ్స్‌తో కూడివుంది ఇన్‌సులిన్ అనే హార్మోను పోలికలో చిన్న మాంసకృత్తిలో ఒక భాగమైయుంది. అది పదహారు అమినోయాసిడ్స్‌తో తయారయ్యింది. ఇన్సులిన్ హార్మోను "పెద్ద సంఖ్యతో సాధ్యమయ్యే యితర రూపాలను నిరాకరిస్తుంది ... సరిగ్గా అదే మొత్తాలను అదే పాళ్లలో అది తీసికొనియుండవచ్చు" (పదహారు యాసిడ్స్) సాధ్యమయ్యే అమరికల మొత్తం యొక్క సంఖ్య "ఆరు" దానితో 59 సున్నాలు. ఇన్ని అవకాశాలలో కేవలం ఒక్కటి మాత్రమే ఇన్సులిన్ హార్మోనును తయారు చేస్తుంది.[5]

## ఖగోళ చట్టాలు

"చక్కని ఋతువుల యొక్క క్రమము సంవత్సరములు నెలలుగా చేయబడే విభజన దేవతలున్నారనడానికి ఋజువులను యిస్తున్నాయని" ప్లాటో అన్నాడు.[6] "వెదకాలము కోతకాలము శీతోష్ణములు వేసవి శీతకాలములు రాత్రింబగళ్లు" యొక్క క్రమబద్ధతను న్యాయవేత్త వివరించవలసిన అవసరం ఉంది (ఆది. 8:22).

ఎడ్మండ్ హేలీ అనే ఒక ఆంగ్ల రాజ ఖగోళ శాస్త్రవేత్త, 1682లో ఒక తోకచుక్క గమనాన్ని కనిపెట్టాడు. ఖగోళ చట్టాల మీద తనకున్న నమ్మికను బట్టి అదే తోక చుక్క తిరిగి 76 సంవత్సరాల తరువాత మరల ప్రత్యక్షమౌతుందని జోస్యం చెప్పాడు. అతడు 1742లో చనిపోయాడు, కాని అప్పటినుండి నాలుగు సార్లు (1758, 1835, 1910, 1986) హేలీ యొక్క తోకచుక్క కన్పించింది.

పెర్సివల్ లోవెల్ అనే ఒక అమెరికా ఖగోళ శాస్త్రవేత్త, గ్రహాలు చట్టబద్ధమైనవనే సంపూర్ణ విశ్వాసంతో, ఎంతో దూరంగా ఉన్న గ్రహం సూర్యుని చుట్టిరావడానికి 248 సంవత్సరాలు పట్టుతుందనే జోస్యం చెప్పాడు. ఫ్లాగ్‌స్టాఫ్, ఆరిజోనాలోని అతని దూరదర్శిని ద్వారా 1905నుండి తాను మరణించేవరకు ఆకాశాలను పరిశీలించాడు, 1916లో నిరాశచెందాడు. 1930లో, ఫ్లాగ్‌స్టాఫ్ వద్దనున్న లోవెల్ ఖగోళ పరిశోధనా కార్యాలయం నుండి క్లైడ్ డబ్ల్యు. టాంబో మొదటిగా ఆ గ్రహాన్ని చూచి దానికి ప్లూటో అని పేరు పెట్టాడు.

1504లో జెమైకాలోని స్థానికులపై ఆధిపత్యాన్ని సంపాదించడానికి సహజ ప్రకృతి ధార్మికతను క్రిష్టోఫర్ కొలంబస్ ఉపయోగించాడు. "వారు తమ విరోధ భావంలోనే నిలిచియున్నట్టయితే, చంద్రుడు తన కాంతిని కోల్పోతాడని జెమైకా దీవిలోని సహకరించని స్థానికులను కొలంబస్ బెదిరించాడు. (1504 ఫిబ్రవరి 29న సంపూర్ణ చంద్ర గ్రహణం ఉందని ఖగోళ శాస్త్ర క్యాలండరునుబట్టి అతడెరుగు.) తాను చెప్పిన జోస్యం యొక్క నెరవేర్పు స్థానికులతో ఉన్న సమస్యను తీర్చింది."[7]

ఆకాశాలకు సంబంధించి, జూడియస్ ఫిలో అనే యూదుల తత్వ శాస్త్రవేత్త (c. 20 B.C. - A.D. c. 50) యిలా అన్నాడు: "ఆకస్మిక సంభవానికి ఏ చోటూ లేదు" కాని "ప్రతిదీ కూడా నిలకడగానున్న అతిక్రమింపజాలని చట్టాలచే పాలింపబడుతుంది."[8]

క్రమబద్ధమైన ఈ చట్టాల వెనుక మహా దేవుని చూచేదానికి బదులు, ముప్ఫై వేల దేవతలు లేక "అనేకమైన దేవతల సమాజాలు" ఉండవచ్చునంటూ హ్యూమ్ అన్నాడు. ఏదియెలాగున్నా, విశ్వం యొక్క సన్నిహితమైన పొందిక దానిని నడిపించే ఒకే ఒక మేధస్సును ఆలోచించేలా చేస్తుంది. క్రమబద్ధమైన అమరిక అనే దానిమీద కొట్టివేయలేని వాదన ప్రదర్శింపబడిందని త్రోసిపుచ్చడంలో లేక కాదనడంలో హ్యూమ్ ఈ విషయం చెప్పవలసివచ్చింది. అనంతమైన సాలెపురుగు తన గర్భంలోనుండి ఈ విశ్వమంతటిని అల్లిందని కొందరన్నారు. "ఎందుకు, క్రమమైన విధానాన్ని కడుపులోనుండియు మెదడులో నుండియు అల్లబడకపోవచ్చు," "అది సంతృప్తికరమైన హేతువు నివ్వడం కష్టం" అని హ్యూమ్ వాదించాడు.[9]

ప్రకృతి యొక్క యంత్ర శాస్త్రం గణిత శాస్త్ర సంబంధమైన చట్టాలపై ఆధారపడి చంద్రమండల యాత్రలు విజయవంతమయ్యాయ్. అపొల్లో 14లో వెళ్లినవారు – ఏలన్ బి. షెప్పర్డ్, ఎడ్గార్ డి. మిచ్చెల్, మరియు స్టువార్డ్ రోసా – 5-2-1971లో ఆరు దినాల ప్రయాణం తరువాత చంద్రమండలం మీద విజయవంతంగా దిగారు. సాంకేతిక లోపాలు ఎక్కువగా వచ్చినట్లయితే, ప్రయాణం పాడయ్యేదే, అందులో పయనించినవారు చనిపోయి ఉండేవారే (ప్రాణవాయువు టాంక్‌లోని ప్రేలుడు అపొల్లో 13లోని సిబ్బంది యొక్క ప్రాణాలకు అపాయం కలిగించింది, ఆ యాత్రను పాడుచేసింది). అపొల్లో 14 యొక్క ఖగోళ యాత్రికులు – "ఈ విషయంలో మమ్ములను మేము తమాషా" చేసికొనడానికి ప్రయత్నించలేదు అని కమాండర్ షెప్పర్డ్ అన్నాడు. ఏదియెలాగున్నా, ఒక విషయంలో వారు ఏ విధమైన తొందర లేకున్నట్లు చెప్పారు: ఆంటెరస్ అనే నక్షత్రంనుండి వచ్చే వెలుగుచేత ఫ్రా మౌరో అనే చోటికి (Fra Mauro) తమ పయనాన్ని సాగిస్తున్నట్టు చెప్పారు. ఆంటెరస్ అనేది మన సూర్యునికంటే రెండువందల రెట్లు పెద్దదై, స్కోర్పియో అనే దక్షణ నక్షత్ర రాసిలోని ఎర్ర నక్షత్రం. అది భూమికి రెండు క్వాడ్రేలిమ్ మైళ్ల దూరంలో (2,170,307,520,000,000 మైళ్లు) ఉంది. గగన యాత్రికుల కండ్లకు ఫిబ్రవరి 5, 1971న తాకిన దాని వెలుగు ఆంటెరస్‌నుండి 370 సంవత్సరాల క్రితం, 1601లో బయలుదేరింది. ఖగోళంలోని ఒక ప్రత్యేకమైన చోటునుండి వస్తున్న ఆ వెలుగువలన, గగన యాత్రికులు తమ ఓడను చంద్రునివైపుకు నడిపించుకొనగలిగారు, చంద్రునిలోవారు ఎక్కడ దిగాలనుకున్నారో సరిగ్గా అదే స్థలంలో దిగగలిగారు. అపొల్లో 14 యొక్క యాత్రను చిత్రించిన గగన యాత్రికులు, గణిత శాస్త్రవేత్తలు, ఖగోళ చట్టాలు నమ్మదగినవని ఎరుగుదురు. అలాటి విశ్వాసాన్ని బట్టి వారు తమ ప్రాణాలను రిస్కులో పెట్టుకొనడానికి వెనుకాడలేదు. మానవ మనస్సు చిత్రించినట్టు ప్రకృతి యొక్క చట్టాలు అలాగే ఉండకుండినట్టయితే, గగన యాత్రికులు చంద్రమండలానికి వెళ్లగలిగేవారు కాదు. వారి ప్రయాణపు నౌకలలో క్షేమంగా వారు భూమిమీదికి తిరిగి రాగలిగేవారు కూడా కాదు.

(హేసెన్ బర్గ్ "అనిశ్చయత సూత్రం" – ఆటమ్‌లోని ఎలక్ట్రానిక్స్ యొక్క చలనం అనిశ్చయం అంటూ) ఇరవైయవ శతాబ్దం యొక్క "నూతన భౌతిక శాస్త్రం" పరమాణువు లలో చట్టం లేనట్టున్న స్థితిని కనుగొన్నది. (మనోతత్వ శాస్త్రంలో తప్ప) సృష్టిలోని

మిగిలిన భాగాలన్నిటిలో నిశ్చలమైన చట్టంగా ఎరుకైన దానినుండి, భౌతిక శాస్త్రవేత్తలు తొందరపాటైన తీర్మానాన్ని చేయకుండ వెనుకకు తొలిగియుండడం సముచితమై ఉంటుంది. వాస్తవానికి, పరమాణువులలో అక్రమం (lawlessness) లేకుండ పోవచ్చు, చికాగోకు సమీపంలో అటామిక్ ఎనర్జీ కమీషన్ యొక్క పరిశోధనా కేంద్రం (Argonne National Laboratory)లో భౌతిక శాస్త్రవేత్తయైయున్న డాక్టర్ జాన్ హెచ్. మార్టిన్ యిలా అన్నాడు: పరమాణువుల్లోని అత్యల్ప భాగాలు "భౌతిక చట్టం యొక్క నూతన క్రమాన్ని సూచిస్తున్నట్టుంది ... కార్యాన్ని, ప్రతికార్యాన్ని క్రమమైన విధానంలోనే జరిగిస్తాయి." ఒక ఎలక్ట్రోన్ "రెండు వేరైన స్థలాలగుండా ఒకేసారి పంపించబడవచ్చు!" ప్రకృతిని మనం ఎరిగినంతమట్టుకు యిది చట్టానికి విరుద్ధం, అయితే అది ఎలక్ట్రానిక్స్ యొక్క చట్టమైయుంది.[10]

## ముగింపు

ప్రకృతి యొక్క హేతుబద్ధత మావన విచక్షణను అధిగమించాలి, ముందటి తెలివి లేకుండ ఏ విచక్షణ సాధ్యం కాదు. మానవుని వివేచన గాని, దేవుని వివేచన గాని కన్పించదు. అయితే దాని వాస్తవికత నిస్సందేహమైనది.

మహా గణిత శాస్త్రవేత్తయు, భౌతిక శాస్త్రవేత్తయునైనవాడు విశ్వం వెనుక ఉన్నాడన్న రుజువుపై, అమరిక వాదం ఆధారపడియుంది. అది ప్లాటో నాటికంటెను ఈ శతాబ్దంలో ఒప్పించగల అధిక రుజువులుగలదిగా ఉంది.

---

సూచనలు

[1]యెషయా 45:18. అవ్యక్త స్థితి అంటే, "ఈలాటి సంగతులు ఎన్నడు సంభవించనిది, ఏవీ తిరిగి రానిది, సార్వత్రికమైనవాటికి చోటు లేనిది, బాంధవ్యాలకు స్థిరత్వం లేనిది, విషయాల తీర్మానాలతో పొత్తులేనిది" (F. R. Tennant, *Philosophical Theology* [Cambridge: University Press, 1956], 2:60). [2]In some places, soup is sometimes made with pasta cut into shapes, such as the letters of the alphabet. [3]David Hume, "The Dialogues Concerning Natural Religion," in *Hume Selections,* ed. Charles W. Hendel Jr. (New York: Charles Scribner's Sons, 1955), 308-9. [4]Ibid., 385-86. [5]K. U. Linderstrom-Lang, "How Is a Protein Made?" *Scientific American* (September 1953): 100-6. [6]Plato, *The Works of Plato,* Book X, *Laws*, trans. B. Jowett (New York: Dial Press, n.d.), 453. [7]*Encyclopedia Americana,* 1965 ed., s.v. "Eclipse," by Eloise McCaskill. [8]Hume, 339. [9]Ibid., 345. [10]John H. Martin, *Scientists Who Believe* (Elgin, Ill.: David C. Cook Publishing Co., 1963), 42-43.

# ప్రాణాన్ని వివరించడం ఎలా

మనలోను మన చుట్టును "ప్రాణము" అని పిలువబడేది ఒకటుంది. అదేంటో ఎవనికి తెలియదు. "ప్రాణమంటే ఏమి?" అనే ఉపాధ్యాయుని ప్రశ్నకు ఒక నిద్రావస్తలో ఉన్న బాలుడు, "నాకు తెలుసు, అయితే నేను మరచిపోయాను" అని జవాబిచ్చాడట, "ప్రాణం అంటే ఏమో ఎరిగిన ఒకే ఒక వ్యక్తి దాన్ని మరచిపోయాడట. అది విషాదకరం కదా?" అని ఉపాధ్యాయుడన్నాడు. ప్రాణి జీవించియున్న గుర్తులను ఒకడు గమనించవచ్చు (జీర్ణించుకునే పని, ఎదుగుదల, స్వజాతిని పుట్టించడంలాంటి కార్యాలు ప్రాణికి సంబంధించినవే) అయితే ఖచ్చితంగా దాని స్వభావం మాత్రం గూఢంగానే ఉంటుంది. "ప్రాణానికి యిచ్చిన ఏ నిర్వచనమైనా తృప్తికరమైనదిగా ఎన్నడూ నిరూపింపబడలేదు"[1] లోకమందంతట చార్లెస్ డార్విన్ యొక్క ప్రకృతి పరిశీలనలు జరిగాక,[2] ప్రొఫెసర్ జార్జి డార్విన్ అనే అతని కుమారుడు యిలా అన్నాడు: "ప్రాణం యొక్క రహస్యము ఎప్పటివలెనే గ్రహింపలేనిదైయుంది"[3] రసాయన శక్తులవలన గడ్డి ఎదుగుతుందా అని తనతోటి విజ్ఞాన శాస్త్రవేత్తను లార్డ్ కెల్విన్ అడిగితే, "వృక్షశాస్త్రపు పుస్తకాలకంటె ఎక్కువగా ఏమి జరగదు" అని బరోన్ జస్టస్ వాన్ లియెబిగ్ అన్నాడు.

ప్రాణం, కేవలం పాక్షికంగానే నిర్వచింపబడగలిగినా, అది గౌరవాన్వితమైంది. ప్రాణాన్ని పుట్టించిన శక్తివైపు మనుష్యుల బుద్ధి మరలవలసి ఉంటుంది.

ముందుగా చెప్పినట్టే, పదార్థం యొక్క ఉనికి దానిని చేసినవానిని నిరూపించకుండా ఉండదు. సృష్టించినవానిని ఊహించకుంటే యాపిల్ చెట్టు కూడా మర్మంగా మిగులుతుంది. యాపిల్‌గా రూపొందిన రసాయన మూల పదార్థాలు తమంతట తామే సృజించుకో లేవు. మరియు యాపిల్‌లోని విత్తనంలో ఉన్నదాన్ని విభజించి పరిశీలించే రసాయన శాస్త్రం దాని చోటును నిర్ణయించలేదు. ఏదో ఒక మూలంనుండి చిన్న విత్తనం పగిలి దానిలోనుండి వ్రేళ్లను నేలలోనికి లోతుగా పోనిస్తుంది. వ్రేళ్లు కదలక నిలిపే పనిలో ఉండడంతోపాటు, నీళ్లను పోషక పదార్థాలను పీల్చుకోగల శక్తిని ఒక మూలము వాటికి ప్రసాదిస్తుంది. నీళ్లు ఎక్కడ బాగా లభ్యమౌతాయో ఆ దిశకు వాటిని ఏదో యొక శక్తి పంపుతుంది.

అదే చిన్న విత్తనం పైకి ఎదిగించే శక్తిగలదై యుంటుంది, అది నేలలోనుండి పైకి లేచి, సూర్యకాంతిలోనికి వస్తుంది. భూమ్యాకర్షణ శక్తికి వ్యతిరేకంగా, ఆ పైకి వెళ్లే ఎదుగుదల, తత్ఫలితంగా కొమ్మలు ఆకులు, నేలలోనుండి శక్తివంతమైన ప్రశస్తమైన ద్రవాలను భూమ్యాకర్షణ శక్తికి వ్యతిరేకంగా కొనిపోయే శక్తిని కలిగియుంటుంది. ఆకులు రసాయన యంత్రాగారంగా పని చేయడానికి ఏదో యొక శక్తి కారణమైయుంటుంది. సూర్యరశ్మిని వినియోగించుకొని బొగ్గు పులుసు వాయువులోనుండి కార్బన్ను లాగుకొని ఆకులు ఈ పని చేస్తూ ఉంటాయి, దానితో యాపిల్‌లోని కండ ఏర్పడుతుంది. యాపిల్‌ను

నీట్‌గా పాక్ (pack) చేయడం అంత చిన్న పనేమీ కాదు. ఆ యాపిల్ ఫ్యాక్టరీలోనుండి, చివరిగా, క్రొత్త విత్తనాలు రాబోయే ఆర్డర్స్ కొరకు అందులో దాచబడతాయి!

కేవలం పదార్థం యొక్క ఉనికినుండి వృక్ష జీవితంవరకు, అక్కడనుండి కీటకంయొక్క జీవితంవరకూ సాగిపోతూ ఉంటే, వివేకముగల చతురుడైన సృష్టికర్తయొక్క ఉనికిని తార్కిక జ్ఞానం కోరుతుంది. ఉదాహరణకు, చిన్న, బలహీనమైన నేల ఈగ డింభక దశ, ఎలాగో నైపుణ్యంగా ఎగిరే యంత్రంగా రూపొందుతుంది, దాని స్పర్శ చూచే మీసాలు (antennae, gyroscopes) అంటే ఏంటినా, గైరోస్కోప్స్ (వింగ్స్) రెక్కలు సంపూర్తిగా తయారు చేసికొని అది ఎగురుతుంది,[4] వింతైన ఆ గాలి ఓడ మానవ చక్షువు వెంటాడగలిగి నంతకంటె ఎక్కువగా ఎగురుతుంది, సగం రౌండు తిరిగి గోడమీద తల్లక్రిందులుగా ఆరు కాళ్లమీద వాలుతుంది. అక్కడనుండి, (runway) పరుగెత్తే మార్గం లేకుండగనే అక్కడనుండి వెంటనే లేచిపోతుంది. లార్వానుండి, ప్యూపాకు ఎదిగిన స్థితిని శాస్త్రవేత్తలు ఎలా వివరించలేరో, దాని గాలిలో ఎగురగల శక్తిని కూడా వారు వివరించలేరు. అంతరంగమందు పుట్టిన "నమూనాలు" లేక "DNA కోడ్ స్క్రిప్ట్‌నుండి" పొందే ఆజ్ఞలు అనేవాటిని గూర్చి వారు మాట్లాడినప్పుడు, వారు ఎంతవరకు వెళ్లగలరో అంతవరకు వెళ్లారని, "దేవుడు" అనే పద ప్రయోగం చేయకుండ జవాబు లేదని వారన్నారు.

వేలకొలదిలో మరొక ఉదాహరణ – (Cicada) సికాడ. లేక "పదిహేడేళ్ల మిడత" అని తరచుగా పిలువబడేది. సికాడాకు పలు విధములైన జీవిత చక్రాలు (cycles) ఉంటాయి. వాటిలో బహు దీర్ఘమైనదిగా ఎరుకైనది పదిహేడు సంవత్సరాలది. ప్రతి పదిహేడవ సంవత్సరపు, దాదాపు మే 24న, ఈ కీటకములు భూమి యొక్క 18 అంగుళాల లోతులో గడిపిన పదిహేడు సంవత్సరాల కాలంనుండి వెలుపలికి ప్రాకుకుంటూ వస్తాయి. అవి బయటికి వచ్చినప్పుడు కూడా ప్లాస్టిక్‌ను పోలిన వాటి రక్షణ కవచంలోనే కప్పబడి ఉంటాయి. స్పష్టంగా కన్పించే తన కవచాన్ని వదలివేసి, అంతకు ముందు ఎన్నడూ ఉపయోగింపని రెక్కలు గాలిలో ఆరబెట్టుకుంటాయి. సంయోగం జరిగిన తరువాత, పదునైన బ్లేడుచే సంసిద్ధమైనదై కొమ్మ యొక్క తోలుతీసి తన గుడ్లను పెడుతుంది. ఆ తరువాత చెట్టునకు గుడ్లకు తగలకుండ ఆ కొమ్మను నాల్గింటికి మూడొంతులు తొలుస్తుంది. ఆ కొమ్మ చచ్చి నేలను పడడంతో సికాడ గుడ్లు నేలను పడిపోతాయి. ఆ గుడ్లు పగిలినప్పుడు, లార్వా భూమిలోనికి దిగిపోయి తన పదిహేడేండ్ల సైకిల్‌ను ఆరంభిస్తుంది. వయస్సు వచ్చిన సికాడాలు కేవలం మూడు వారాలు మాత్రమే బ్రతుకుతాయి, మరియు అవి తమ పిల్లలను ఎన్నడూ చూడవు. అవి అలా ఎందుకు చేస్తాయి? తమ మూడు వారాల జీవితంలో అవి పక్షులచే తినివేయబడకుండ కాపాడుకొనడానికి నేలమీద గడిపే ఆ మూడు వారాల కాలంలో భరింపరానంత కిచకొట్టు శబ్దాన్ని చేస్తాయి. అరవై అడుగుల దూరానికి అవి చేసే శబ్దం యొక్క తీవ్రత 80నుండి 100 డెసి బేల్స్‌గా కొలవబడినట్టు డా. జేమ్సు. ఎ. ఫిమన్స్ అన్నాడు (Princeton University Auditory Research Laboratory) ఆ శబ్దము కర్ణభేరిని పాడు చేస్తుంది, పక్షి మరియు తక్కిన జంతువులను దూరంగా తోలుతుంది. "శబ్దం ఆపడానికి" కొంచెం ముందు దాని కర్ణభేరి అనుకోకుండగనే పడిపోతుంది.

ఎవరో సికాడకు చిన్న కండరం యిచ్చాడు. ఆ కండరం ఎలా పని చేస్తుందో సరిగ్గా శాస్త్రవేత్తలకు తెలుసు, కాని ఒక వసంతకాలంలో అది ఎలా పరిణామం చెందిందో, ఒక తరం సికాడాలు సంపర్కం చేసి, ఆ జాతిని ఎలా నిలబెట్టుకుంటున్నాయో, సికాడా అనే వన కన్య తనతో భూతలాల క్రిందికి తన పదిహేడేండ్ల జాతకాన్ని ఎలా కొని పోతుందో వివరించలేరు.

ఇలాటి యింకను ఎక్కువైన ప్రాణుల రూపాలు పక్షులలో కన్పిస్తాయి. 14నుండి 19 రోజులవరకు పావురాలలో గుడ్లమీద పగలు మగవి పొదుగుతాయి, రాత్రుల్లో ఆడవి పొదుగుతాయి – పావురాలు కేవలం రసాయనాల మూటే అయ్యుంటే, వాటి స్వాతంత్ర్యాన్ని 15 రోజులపాటు ఎందుకు పోగొట్టుకొంటాయో అశ్చర్యంగా ఉంటుంది. చక్రవర్తి పావురాల మధ్య, కేవలం మగ పావురం మాత్రమే మేత లేకుండ ఆరు దినాలు పొదుగుతుంది. రసాయనపు వివరణ ఇంటరెస్టింగా ఉంటుంది. పసుపు ఈకల పాడే పక్షులు ఏకాంతంగా, పెంచబడి, వాటి పితరులు కట్టినట్టే గూళ్లు ఎందుకు కడతాయో ఎవరికి తెలియదు. వానకోవెల కాలిఫోర్నియాలోని శాన్ జువాన్ కాపిస్ట్రానోను దాదాపు ఆక్టోబరు 23న మట్టి గూడును విడిచి దక్షిణాన శీతాకాలాన్ని గడిపి, మార్చి 19న తిరిగి వస్తుంది. లేబోరటరి పరిశోధనలు దీన్ని వివరించలేకపోతున్నాయి. స్కాండినేవియాలోని పాడెడు పక్షులు ఆకురాలు కాలంలో వ్యక్తిగతంగా దక్షిణ ఆఫ్రికాకు ఎగిరిపోయి, అవి వాటి తొలి వలసయైనా వసంత కాలానికి తిరిగి వస్తాయి.

ఆర్కిటిక్ టెర్న్స్ ఆర్కిటిక్నుండి అంటార్కిటిక్వరకు 7,200 మైళ్లు బహు దూరంగా ఎరుకైన వలస ప్రయాణం చేస్తాయి. "ఈ సామర్థ్యంలో ఉండే పని తీరు (మెకనిజం) తెలియకుండగనే మిగిలిపోయింది."[5] వాటికి "మాగ్నెటిక్ సెన్స్" ఉందని, లేక "వాటి జాతి చరిత్రలో మళ్ళీ మళ్ళీ జరిగే సంఘటన" లేక తమ "పితరుల గృహానికి తిరిగి వస్తున్నాయి" అంటూ ఊహలు మాత్రమే చెప్పబడుతున్నాయి. ఈ ఊహలు కేవలం విజ్ఞాన శాస్త్రపు తడబడే నడకలే. ఐర్లాండులోని నీటి పక్షికిగల నౌకాయానపు నేర్పరితనం మనుష్యులకు లేదు. మస్సచుసెట్సులో 3,200 మైళ్ల దూరాన 12 1/2 రోజులకు ముందుగా వదలితే వేల్సులోని తన గూటివద్ద తిరిగి ప్రత్యక్షమౌతుంది. ఈ పక్షులు దిక్కులను, వాటి కాలాలను ఎలా కనుగొనగలుగుతాయో ఆస్తికుడు అర్థం చేసికోగలడేగాని, భౌతికవాదికి వీటి విషయమైన వివరణయే లేదు.

వృక్షాల్లో గాని, క్షుద్ర జంతువులలోగాని, వాస్తవానికి పెద్ద జంతువులలోని ప్రాణాన్ని గ్రహించడం అంత తేలిక ఏమీ కాదు. ప్రతి పెద్ద ప్రాణియొక్క రూపం – దాన్ని నిర్మించినవాడు తానే యింక ఘనమైన జీవియైయున్నాడని స్పష్టంగా రుజువు చేస్తుంది.

ఊదాహరణకు, ఈ సంగతిని ఆలోచించు. 180 పౌన్ల బెర్నాడ్ కుక్క తన యజమానురాలి ప్రాణాన్ని కాపాడడానికి తన ప్రాణానికి రిస్కు తీసికొంది. ఆలస్కాలోని డెనాలిలో, ఏప్రిల్ 1969లో శ్రీమతి డేవిడ్ గ్రాటియస్ ఇంటి వెనక తట్టునుండి ఒక శబ్దం విన్నది. తన 180 పౌన్ల బెర్నాడ్ అనే కుక్కను వదలిపెట్టి, వెనుక తట్టు తలుపు తీసి, తన రెండు సంవత్సరాల కుమార్తె మేల్కొని లేస్తే ఆ శబ్దం వినిపించేలా దాన్ని తెరచి ఉంచి వెళ్లింది. ఇంటి వెనుక భాగంలో అడవి ఎలుగుబంటి పిల్లను ఆమె చూచింది.

అంటే ఆ ఎలుగుబంటి తల్లి సమీపంగానే ఉంటుందని ఎరిగి, తన బిడ్డ వద్దకు చేరడానికి ఆమె పరుగెత్తింది. అయితే అలా వెళ్లలేకుండ తల్లి ఎలుగుబంటి తన యింటి మూలన ఆమెను అడ్డుకొంది. మంచు గడ్డమీద కాలు జారి ఆమె పడిపోయింది; అలా పడిపోవడంతో, భయంకరమైన పెద్ద ఎలుగుబంటి ఆమెమీద పడబోతుంది. భయాన్ని బట్టియు, పడిపోయినప్పుడు కారిపోయిన రక్తాన్నిబట్టియు ఆమె స్పృహతప్పి పడిపోక ముందు, తన కుక్క ఆ ఎలుగుబంటిని ఎదిరించడం చూచింది. బహు నేర్పుగా వచ్చి, పడిపోయిన స్త్రీకిని, ఎలుగుబంటికిని మధ్య నిలిచింది. చివరికి, ఆ ఎలుగుబంటి ఆశ నిరాశ చేసికొని వెళ్లిపోయింది. తిరిగి ఆ స్త్రీకి స్పృహ వచ్చినప్పుడు కుక్క ఆమె ముఖాన్ని నాకుతుంది.[6] ఒకని తత్వశాస్త్రం యాంత్రిక తీర్మానపు నియమానికే పరిమితి చేయబడినట్టయితే, 180 పౌన్ల రసాయనాలు ఎందుకు అలా ప్రతిచర్య జరిగించాయో అతడు వివరింపలేడు. విడువని విశ్వాసము, ధైర్యము అనేవి కార్బన్, కాల్షియంల స్వభావ లక్షణాలు కానేరవు.

ఆ 180 పౌన్ల రసాయనాలు ప్రాణాన్ని ఎలా కలిగియున్నాయి అనేది ఒక జ్ఞానయుక్తమైన ప్రశ్నయైయుంటుంది. ఆరంభంలో ఉన్న మడుగులలో ఒరిజినల్‌గా రసాన్ని పోలిన సజీవపు కణ సముదాయాలున్నాయని ఎక్కువమంది శాస్త్రవేత్తలందరు, భౌతిక రసాయన ప్రతిచర్య జరగడంవలన, కుదురుకున్న జీవ పదార్థంగా లేక కంపనం కలిగిన ద్రవము మీద మష్టుగా రూపొందింది, మరి అకస్మాత్తుగా ప్రొటోప్లాస్మా ఉన్న కణంగా మారిందట. శాస్త్రవేత్తలకు స్పష్టమైన భాషా పదాలు మాత్రం ఉన్నాయి కాని, రుజువు లేదు. ఒక నాస్తిక జీవ శాస్త్రవేత్త అలాటి స్థితి ఎంత అస్థిరమైయ్యిందో యిలా చూస్తాడు: “రసాయన శాస్త్రవేత్త తన పరిశోధనా కేంద్రంలో వినియోగించే ఎరుకైన అణువులే నిజంగా ప్రాణాన్ని ఆలోచనను పుట్టిస్తాయంటే నేను యింకా సందేహపడతాను” అని ప్రొఫెసర్ జాన్ రోస్టండ్ అన్నాడు.[7] ఇంతకు ఆరంభంలోని మడుగులు ఎలాగున వచ్చాయో వారు మనకు తెలుపవలసియుంది. మరియు జీవ కణాలు అక్కడ పుట్టేలా చేసిందెవరో మనకు బయలుపరచాలి. ఆ మడుగులు, కణాలు శూన్యంలోనుండి ఊడిపడియైనా ఉండాలి, లేక అవి సృజింపబడియైనా ఉండి తీరాలి.

పైగా పదార్థం ఎలాగున దాని నిర్మాణతను సూచిస్తుందో, అలాగే ప్రాణం కూడా దాని సజీవుడైన సృష్టికర్తను సూచిస్తుంది. శ్రేష్ఠుడైయున్న ఆ జీవికి (Being) పదార్థంలోనికి ప్రాణాన్ని ప్రేరేపించగల (చొప్పించగల) శక్తియున్నట్టయితే, ఆయన జీవించు ప్రాణికంటే ఏ మాత్రం తక్కువవాడై ఉండ వీలులేదు.

సూచనలు

[1]*Encyclopedia Americana*, 1954 ed., s.v. “Life.” [2]Charles Darwin (1809-82) was the English naturalist who formulated the Theory of Evolution by Natural Selection. He authored the well known and much debated *Origin of Species*. [3]Sidney Collett, *All About the Bible* (New York: Fleming H. Revell Co., n.d.), 212. [4]Ruth-

erford Platt, “Those Remarkable ‘Two-Animal’ Animals,” *Reader’s Digest* (July 1970): 33-40. [5]*Encyclopaedia Britannica* (1969 ed.), s.v. “Migration, Animal,” by C. B. Williams. [6]*Daily Oklahoman,* 18 August 1970, 12. [7]Jean Rostand, *A Biologist’s View* (Melbourne: William Heinemann, Ltd., 1956), 23, trans. from *Ce Que Je Crois* (Paris: Editions Bernard Grasset).

# వివేకము, మనస్సాక్షి అనే వాటిని ఎలా వివరించగలం?

## వివేకము

కదిలే చంద్రుడు వస్తువులను కదిలించగల సృష్టికర్తను సత్యమని నిరూపిస్తుంది, మరియు ప్రాణులు సజీవులుగా చేసినవానిని సత్య నిరూపణ చేస్తున్నాయి, వాస్తవికతకు మరో మెట్టు – పదార్థానికి మిన్నయైనది, కదలికకు మిన్నయైనది, ప్రాణానికి మిన్నయైనది వివేకము. వివేకాన్ని ప్రసాదించినవాడు వివేకము లేనివాడైయుంటాడనేది స్పష్టమైన ఆలోచన కాదు.

మానవుని వివేకము ప్రాణానికంటె ఎంత శ్రేష్ఠమైనదో ప్రాణము పదార్థంకంటె అంత శ్రేష్ఠమైనది. మానవ మనస్సు ఆశ్చర్యకరమైనది, దానియందు దాగియున్న శక్తి అగోచరం. ఇవాన్ ఎఫ్రిమోవ్ అనే రష్యా దేశపు పండితుడు యిలా వ్రాశాడు:

> అంత్రపోలాజి, సైకాలజీ, లాజిక్, మరియు ఫిజియాలజీలలో ఇటీవల కనుగొన్నవి – మానవ మనస్సు యొక్క శక్తి సామర్థ్యం ఎంతో గొప్పది. మానవ మెదడు యొక్క నిర్మాణం, దాని పనిని గూర్చి ఆధునిక విజ్ఞాన శాస్త్రం తెలిపిన తరువాత దాచియుంచగల దాని ఘనపరిమాణంచే నివ్వెరపోయాం. మనిషి తన పని, జీవితం అనే సగటు పరిస్థితుల్లో, తన ఆలోచనా సామాగ్రిలో కేవలం చాల చిన్న భాగం మాత్రమే వినియోగించుకుంటాడు. మెదడుకు ఉన్న శక్తిలో కేవలం సగమైనా పనికి ఉపయోగిస్తే, ఏ విధమైన కష్టం లేకుండ 40 భాషలను నేర్చుకోగలం, ఎన్‌సైక్లోపీడియాను మొదటినుండి చివరివరకు కంఠత పెట్టగలం డజన్లకొలది కాలేజీలు ఆవశ్యకంగా, కోరే కోర్సులను ముగించగలం.[1]

మానవ మెదడు ప్రకృతి సిద్ధమైన కంప్యూటర్. అది 14 లక్షల కోట్లు అంతర్గత సమాచారాన్ని పంపే యూనిట్స్ కలిగియుంది. ఆశ్చర్యకరంగా, ఈ కంప్యూటర్ ఒక్కటి మాత్రమే ప్రకృతి యొక్క ఆకస్మిక సంభవాలవలన ఏర్పడిందని నిపుణులంటారు. ఒక ఫ్రెంచ్ తాత్వికుడును, గణిత శాస్త్రవేత్తయునైన బ్లెయిసే పాస్కల్ యిలా వ్రాశాడు: “మనిషి రెల్లు వంటివాడు, ప్రకృతిలో బహు బలహీనుడు; అయితే అతడు యోచించే రెల్లు ... విశ్వం అతన్ని చంపవలసి వస్తే, తన్ను చంపిన దానికంటె మనుష్యుడు ఘనుడై ఉంటాడు, ఎందుకంటె తాను చస్తానని అతడెరుగు; తనపై విశ్వానికున్న ఆధిక్యత, దాన్ని గూర్చి విశ్వానికేమియు తెలియదు. ఈ విధంగా సమస్త గౌరవం ఆలోచనలో ఉంటుంది.”

మానవ మనస్సుకు గల సామర్థ్యము చార్లెస్ డార్విన్ను దాదాపు నాస్తికుడుగా మార్చినట్టుంది. “మానవ మనస్సు ఎంతో వెనుకకు ఎంతో భవిష్యత్తులోనికి చూడగల

ఆశ్చర్యకరమైన సామర్థ్యముగలది" అని డార్విన్ వ్రాశాడు. కొంతమేరకు "మానవ వివేకపు మనస్సును పోలిన తొలి హేతువును ఊహించేలా అది బలవంతపెట్టుతుంది." "నేను ఆస్తికుడనుగా పిలువబడడానికి తగుదును" అని అతడన్నాడు. ఏదియెలాగున్నా, "అత్యల్ప జంతువులు కలిగియున్న మనస్సునుండి మానవ మనస్సు వృద్ధి పొందుకుంటూ వచ్చిందని" అతడు ఆలోచించినప్పుడు, నమ్మదగినవైనట్లు మనుష్యుడు నడిపింపబడిన, "ఆ గొప్ప తీర్మానాలను" అతడు సందేహించాడు.[2] అలాగని అతని మనస్సు చెప్పిన దానిని డార్విన్ నిరాకరించాడు ఎందుకంటె ఆలాగు చెప్పగల సామర్థ్యం తన మనస్సుకు ఉన్నట్టు అతడు తలంచలేదు.

మనస్సు దేనితో కూర్చబడింది? "ప్రాథమిక అణువులనుండి" మానవ వివేకము ఉద్భవించినట్టు ఒక విజ్ఞాన శాస్త్రవేత్త ఊరకే అన్నాడు. (ఇది ఆరంభాన్ని గుప్తం చేస్తుందా?) స్వత సిద్ధమైన "మానసిక గుణ లక్షణాలతో" "హీనమైన రకం మరియు బలహీనమైన తీవ్రత" అనేది ఆరంభాన్ని గుప్తం చేస్తుందా? అలాటి గుణగణాలు ఊహించబడ వలసిందేయని డార్విన్ అంటాడు. "లేకుంటే, ఏ పదార్థ విధానంలోనైనా స్పృహ ఎలాగు వస్తుందో నేను గ్రహించలేకపోతాను."[3] "విద్యావంతమైన" మరొక సిద్ధాంతమేమంటే, "మానవ స్పృహ" చరిత్ర కాలముకంటె ముందున్న మొరటైన జీవన ప్రకాశం (అంటే పరిణామపు రవ్వ) యొక్క శుద్ధి చేయబడిన సంతతియైయుంది. అలాటి భాష లోతైన ముద్రను కలిగింపవచ్చును, కాని పరిశోధించే మనస్సుకు అది ఏ జవాబులను చెప్పదు.

రెనె డేకాట్స్ (1596–1650) మాటల్లో పరిశోధించే మనస్సుకు పాక్షికమైన జవాబులు లేవు: దాని "అంతంలో ఏది ఉన్నా, నా ఉనికికి నియమింపబడిన హేతువు, అది జ్ఞానంగా ఆలోచించేదైయున్నట్టు అనుమతించాలి."[4] ఆ జీవి ఆలోచించునదైయుంటే, తప్పక వాని సృష్టికర్తయు అలాగే చేయువాడైయుండాలి. "కనీసం ఫలితం (effect)లో ఉన్నంత వాస్తవం దాని హేతువు (cause)లో ఉండి తీరాలి"[5] అని డేకార్ట్స్ అన్నాడు. డేకార్ట్స్ కంటె యింకా నవీనమైన రచయిత యిలా అన్నాడు: మానవ వివేకము; వ్యక్తిత్వాలనేవి తన నిర్మాత యొక్క "వివేకాన్ని, వ్యక్తిత్వాన్ని మనకు బయలుపరుస్తాయి"[6] మనుష్యుడు దేవుని గూర్చిన అవగాహన లేక తెలివిగలిగి ఉన్నప్పుడు, దేవుడు మనుష్యుని గూర్చిన తెలివి లేనివాడని చెప్పడం అర్థ రహితమైయుంటుంది. తెలివి మరియు వ్యక్తిత్వములు దేవుని వ్యక్తిత్వంకంటే తక్కువను నిరూపించవు.

## మనస్సాక్షి

కదులుచున్న చంద్రుడు దేవుడు సజీవుడని చూపదు, కాని ఒక వృక్షం ఆ వాస్తవాన్ని తెలుపుతుంది. దేవుడు వ్యక్తియని ఒక చెట్టు కనుపరచదు, అయితే, మానవ వ్యక్తిత్వం ఆ విషయాన్ని ప్రదర్శిస్తుంది. అలాగే, మానవ మనస్సాక్షి, అతని బాధ్యతా భావన, దేవుడు విలువలు గల వ్యక్తియని చూపుతుంది. నైతిక విలువలను పంచి యిచ్చినవాడు నైతిక వ్యక్తియైన వానికంటె తక్కువైయుండడు.

మానవ నైతిక స్వభావం జంతువులలో కన్పించదు. తమ జీవితాలపై చట్టబద్ధంగా

చెల్లే క్లెయిమ్ ఉన్నట్టు నరులు ఎరిగినవారైయుంటారు, “అతీతమైనది అధికారపూర్వక మైనదియు, సంపూర్ణమైనదియునై ఉన్నట్టు కోరుతుంది”[7] ఒకవేళ చింపాంజీ మాటలాడ గలిగితే, “నాకు కావాలి” అని చెప్పుతుంది; మనిషియైతే, “నేను చేయాలి” అని అంటాడు.

అవిశ్వాసియైన థామస్ హక్స్లే (Thomas H. Huxley, 1825-95) యొక్క కుమారుడు చనిపోయినప్పుడు, అమరత్వమందు నమ్మకముంచడానికి నిరాకరించాడు. ఎందుకంటే “తొందరగా మాట్లాడి, సత్యాన్ని వదలుకొనడానికి” అతడు నిరాకరించాడు.[8] ఏదియెలాగున్నా, హక్స్లే కేవలం “ప్రైమోడియల్ ఊజే” యొక్క శిశువే అయ్యుంటే, తాను నమ్మినట్టు, సత్యం అతనికి ఏ భేదాన్ని చూపుతుంది? సత్యానికి హక్స్లే కనుపరచిన నమ్మకత్వం అతని మట్టి శరీరంనుండి వచ్చింది కాదు. యథార్థత అనేది ఒక రసాయనపు మాటకు తెలియనిది. నరునిలో నైతిక తత్వాన్ని పెట్టినవాడే నైతిక విలువలు లేనివాడని ఊహించడం తార్కిక విరుద్ధమైయుంటుంది.

అంతరంగపు మంచి చెడ్డల వివేచనను బెర్ట్రాండ్ రస్సల్ (1872–1970) గుర్తించాడు. అయితే ఈ విచక్షణను మానవునిలో పెట్టే శక్తికి ఆలోచింపగల సామర్థ్యం లేదని అతడు నమ్ముతాడు. “అది ఒక వింతైన మర్మం ఏమంటే ప్రకృతి, సర్వశక్తిగలదే కాని గుడ్డిది, … దృష్టితోను, మంచిచెడ్డల తెలివితోను, యోచన లేని తన తల్లి సమస్త కార్యమును విమర్శించు బుద్ధి కుశలతగల ఒక బిడ్డను ఎట్టకేలకు కన్నది.”[9] అతని ప్రకారం, వంశావళి ఎరుగని మతిలేని గుడ్డి తల్లి, చూచే, ఆలోచించే, నైతికమైన బిడ్డను కన్నది.

ఆకాశములు, నైతిక చట్టము అనేవాటిని గూర్చి ఇమ్మానుయేలు కాంట్ పట్టువీడని ఆశ్చర్యార్థకంతో అనేకమంది ప్రజల మనస్సులను ఒప్పించాడు. “–నక్షత్రాలతో కూడినదై వెలుపటనున్న ఆకాశములు, మరియు అంతరంగమందున్న నైతిక చట్టము. ఎంత దీర్ఘంగాను, ఎంత యథార్థంగాను నేను వాటిని గూర్చి ఆలోచిస్తుంటే అంతగా ఆ రెండు సంగతులు మానని అభివృద్ధి చెందుతున్న అభినందనతోను భయభక్తులతోను నన్ను నింపుతాయి.” “వలెను” (ought) అనేదాన్ని కాంట్ ఎంత రూఢియైన అవశ్యంగా చేశాడంటే, దేవుని ఉనికికి అతడు దానిని రుజువుగా ఉపయోగించునంత ప్రాముఖ్యమైనదిగా ఎంచాడు. దేవుని ఉనికికి ప్రామాణికమైన వాదనను అతడు బహూగా విమర్శించినా, మానవ నైతిక మంచితనాన్ని పూర్తిగావించడానికిని, దానిని బట్టి తన ఆనందానికిని, “ఈ ఫలితాన్నిచ్చే చాలినంత కారణం,” “వివేకానికి అత్యున్నతమైన వివేకం అవసరం” అని అతడు నమ్ముతాడు.[10]

ఆ జీవి (Being) యొక్క ఉనికిని అతడు అంత బలీయంగా చూడగలుగుతాడు. కార్య కారణ వాదాన్ని అదే పనికి వినియోగించినవారిని అతడు నిందించాడు: జ్ఞానేంద్రియాల లోకాన్ని అధిగమించి, పరిపూర్ణమైన మానసిక భావాలను అతడు చూచాడు. ఏదియెలాగున్నా, కార్య కారణ వాదాన్ని చేసేవారు – లోకముయొక్క నిర్మాణకుని ముందు లోకం యొక్క అర్థాన్ని వెనుకకు తిరిగి చూడడంలో “ఆంటొలాజికల్ ఫాలసీ” చేయలేదు – జ్ఞానేంద్రియ లోకాన్ని దాటి నైతిక మనుష్యుని యొక్క ఆనందాన్ని ఫలితంగా యిచ్చే అవసరమైన (Being) జీవిని కాంట్ చూడడంలో కూడా తప్పులేదు. ఆ జీవితో, కాంట్ ఆనందపారవశ్యం చెందినవాడై, “పరిశుద్ధమైన చట్ట ప్రదాత,” నీతిగల “న్యాయాధిపతి”

మరియు "మంచి అధిపతి" అని ఆయనను గూర్చి పలికాడు.[11]

స్వభావంలో ఎరిక్ ఫ్రాంక్ ఎంత వ్యత్యాసంగాను, ఎంత దైన్యమైన స్థితిలో ఉన్నాడు! "నైతిక అంతర్గత దృష్టి" ఉందని ఒప్పుకుంటాడు, కాని "పూర్తిగా భౌతికాతీత కొరత"లో అతడు తన్ను తాను నిలుపుకొంటూ ఉంటాడు. "కట్ట కడపటి సూత్రాన్ని నేను సంపూర్తిగా ప్రతిఘటిస్తాను. మరియు దాన్ని తృణీకరిస్తాను" అని అతడు ప్రకటించాడు.[12]

మానవాళి మధ్య మానవ జాతికి సహాయం చేయడానికి రూఢియైన అవశ్యకత యొక్క సార్వత్రిక సూత్రాలపై నిరంతరం పని చేసేవాని సద్భావన యొక్క విలువ మరియు దాని బలముచేత, ఏ మర్త్యునికంటెను కాంట్ బహు గాఢంగా కదిలింపబడినవాడై ఉండవచ్చు. వ్యక్తిగతంగా, లోకంలో అతి శ్రేష్ఠులైన మనుష్యులలో అతడు ఒకడై ఉండవచ్చు. ఏదియెలాగున్నా, విలువలపట్ల అతనికున్న ఉన్నతమైన భావన, పవిత్రంగా స్వార్థం లేకపోవడం, అనేవాటికి "మెత్తని, జెల్‌వంటి పదార్థం," "స్పందిస్తున్న మురికి," "ప్రై మోడియల్ ఊజ్" అనేవాటిలో వివరణయే లేదు.

ఒకవేళ పదార్థమే మంచితనము, దయ, మరియు ప్రేమ అనేవాటిని సృజింప గలిగినా, బాగా చాలినవాడే చావక బ్రదికియుంటాడని చెప్పుకునే పరిణామపు లోకంలో, దంతాలు, వంకర గోళ్లతో మృగ తుల్యముగా బ్రదకాలనే లోకంలో వాటికి స్థానముండదు. ఒకే సాధ్యపడే జ్ఞానయుక్తమైన వివరణ ఏమంటే – విలువ పట్ల తనకున్న ఉన్నత భావాన్ని కాంట్‌నందు ఉంచిన జీవి ఎవరో ఉండాలనేది అర్థసహితంగా ఉంటుంది. అప్పుడు చీకటివెంట పగలు వచ్చునట్లు, ఈ విశ్వ నిర్మాత యొక్క నిర్మాణకుడు కేవలం కట్టువాని కంటె మిన్నయైనవాడై ఉంటాడు: ఆయన సజీవుడు, ఆయన వివేకముగలవాడు మరియు ఆయన మంచివాడు.

## ఆయన ఏ విధమైన దేవుడైయున్నాడు?

"దేవుని గూఢాంశములను నీవు తెలిసికొనగలవా? సర్వశక్తుడగు దేవునిగూర్చి నీకు పరిపూర్ణ జ్ఞానము కలుగునా?" (యోబు 11:7). దేవుని యొక్క పరిమితులను కనుగొనగలవా అనే ప్రశ్నకు వాస్తవమైన జవాబు వ్యతిరేకమయ్యిందైయుండాలి, ఎందుకంటె, "ఆయన పరిశోధింపజాలని మహా కార్యములను లెక్కలేనన్ని అద్భుత క్రియలను చేయువాడు" (యోబు 5:9). అయినా, ఒకడు పూల తోటలోనుండి బడికి వెళ్లుతూ ఉండగా, అతడు తోటమాలిని చూడకపోయినా, ఆ తోటమాలిని గూర్చి ఖచ్చితమైన కొన్ని సంగతులను తెలిసికోగలడు. అదే విధంగా, ఆకాశంవైపు తేరి చూచే ఏ సాధారణమైన వ్యక్తియైనా, అది పగలే కావచ్చు రాత్రియే కావచ్చు, సృష్టికర్త మరియు నిర్మాతయైన వాని బలమైన చేతి పనిని అతడు చూడగలగాలి (కీర్తన. 19:1–3 చూడు).

నిర్జీవ పదార్థం యొక్క సృష్టిలో, ఒకని లేక ఎక్కువ శక్తిగల సృష్టికర్తలను ఒకడు చూడగలడు. గ్రహముల కదలికను నడిపిస్తున్న చట్టాలన్నిటి యొక్క విదితమైన ఏకత్వంలో, సృష్టికర్త ఒక్కడే అయ్యున్నట్టును, ఆయనకు అనేక మంది సహాయకులున్నా, ఒకడే సమస్తాన్ని నడిపిస్తున్నట్టును ఒకడు తీర్మానానికి రావచ్చు. పైగా ప్రాణంలో ఏ రూపానికి

సృష్టికర్తయైనా, ఆయన సజీవుడైయుండాలి. ఆ ప్రాణి స్వీయ పరిజ్ఞానం గలవాడైయుంటే, వాని సృష్టికర్త వానికంటె తక్కువ కాదని చెప్పవచ్చు. అలాగే, స్వయం జ్ఞానంగల వ్యక్తికి నైతిక వివేచన కలిగియున్నట్లయితే, అతనిని చేసినవానికి అవి ఏ మాత్రం తక్కువగా ఉండవని తార్కికంగా చెప్పవచ్చు. అంచెలంచెలుగా, నిజం యొక్క ఒక మట్టంనుండి మరియొక మట్టంవరకు, తాను ఎన్నడూ చూడని సృష్టికర్తను గూర్చి నేర్చుకుంటూ, యింకను ఎక్కువగా నేర్చుకొనడానికి ఆశపడతాడు.

దేవుడు కేవలం ప్రేమ లేక పవిత్రమైన ఆత్మీయత అని చెప్పేవాడు – మనోగోచరమైన ఆదర్శం (ప్లాటో), లేక గడ్డం పెంచుకున్న ముసలివాడు లేక మానవుని సృష్టి (జ్సెనోఫెనెస్) లేక మానవ మనస్సు యొక్క పొడిగింపు (లుడ్‌విగ్ ఫ్యూయర్బా) లేక పేరాశగల యోచన (సిగ్మండ్ ఫ్రాయిడ్) లేక చనిపోయాడు (ఫ్రెడెరిక్ నీఛే) లేక కేవలం మన ఉనికికి ఆధారం (పాల్ టిల్లిచ్) లేక మన బలహీనతా భావాలచే తాకబడేవాడుకాడు అనేవారు యివ్వబడిన ఆధారాలన్నింటిని, రుజువులన్నింటిని ఆలోచించినవారు కారు. “చెవులను కలుగచేసిన వాడు వినకుండునా? కంటిని నిర్మించినవాడు కానకుండునా” (కీర్తన. 94:9). మానవునిలో గాఢమైన మనోభావాలను కలిగించినవాడు, వాటిని కలిగియుండకుండునా?

---

సూచనలు

[1]Ivan Yefremov, “The Human Brain God Made,” *20th Century Christian* (August 1970): 8. [2]Francis Darwin, ed., *Life and Letters of Charles Darwin* (New York: D. Appleton & Co., 1911), 1:282. [3]D. F. Lawden, University of Canterbury at Christ-church, New Zealand; quoted in John Lear, “The Future of God,” *Saturday Review* (29 August 1964): 184. [4]René Descartes, *Descartes Selections,* ed. Ralph M. Eaton (New York: Charles Scribner’s Sons 1927), 123. [5]Ibid. [6]The *Encyclopedia Americana,* 1962 ed., s.v. “Theism,” by H. W. Wright. [7]John Hick, *Classical and Contemporary Readings in the Philosophy of Religion* (Englewood Cliffs, N.J.: Prentice-Hall, 1965), 471. [8]David Elton Trueblood, *Philosophy of Religion* (New York: Harper & Bros., 1957), 108. [9]Bertrand Russell, *Mysticism and Logic* (New York: Barnes & Noble, 1959), 48. [10]Immanuel Kant, “Theory of Ethics,” in *Kant Selections,* ed. Theodore Meyer Greene (New York: Charles Scribner’s Sons, 1957), 360-67.

[11]Ibid., 367. [12]Geddes MacGregor, *Introduction to Religious Philosophy* (Boston: Houghton Mifflin Co., 1959), 120.

# ప్రకృతి దేవుని ఏలా చిత్రిస్తుంది?

“అక్షయుడగు దేవుని మహిమను క్షయమగు మనుష్యులయొక్కయు, పక్షుల యొక్కయు, చతుష్పాద జంతువులయొక్కయు, పురుగులయొక్కయు, ప్రతిమా స్వరూపముగా మార్చిన” జనుల యొక్క ఆత్మ సంబంధమైన దృక్పథం ఎంత దారుణంగా ఉందో (రోమా 1:23). సృష్టికర్తను విడిచి సృష్టమును పూజించి సేవించేవారి స్థితి ఎంత విషాదకరంగా ఉందో!

ఐదు బంగారు గడ్డల రూపములను, ఐదు బంగారపు పందికొక్కులను చెల్లించి దేవుని శాంతిపరచజూచిన ఫిలిష్తీయుల గాధను చదువుతున్న ఒకని హృదయం పరితాపం చెందుతుంది (1 సమూ. 6:2–5ను చూడు).

సిరియనుల మనుస్సులో దేవుడు బహుగా పరిమితుడు, వక్రీకరింపబడినవాడునై యున్నాడు. ఒక దేవత పర్వతాలను మరొక దేవత లోయలను వశపరచుకొనియున్నట్టుగా వారు తలంచేవారు లేక భావించేవారు.

## దేవుని హేతుబద్ధంగా ఎరుగుట

తప్పుగా సమాచారం అందింపబడినప్పుడు, మానవ తార్కిక జ్ఞానంతో, సత్య దేవుని ఉనికిని, ప్రజలు ఎరుగగల సమర్థులైయుంటారు. బైబిలు లేకుండ కూడా వారాయనను గూర్చి పలు విషయాలు తెలిసికోగలరు.

### ఆయన సృష్టికర్త

అమెరికా దేశపు ప్రసిడెంట్ యొక్క నివాసమైన వైట్ హౌస్‌లోనికి ఒక టూరిస్టు నడిచిపోతున్నప్పుడు, అంతటి అద్భుతమైన నివాసాన్ని ఎవరో నిర్మించారన్న విషయం అతనికి చెప్పనవసరం లేదు. ఆలాటి విషయంలో స్వచ్ఛమైన తార్కిక వివేచన ఎంత స్పష్టంగా ఉంటుందంటే, హేతు బద్ధుడైన ఏ వ్యక్తియు మరో విధంగా దానిని ఆలోచింప లేదు. అలా చేయబడిన వస్తువుకు ఒక నిర్మాణకుడు ఉండాలి అనేదాన్ని జాయ్‌స్ కిల్మర్ వ్యక్తపరచినంత అమోఘంగాను, రమ్యంగాను ఎన్నడూ వ్యక్తపరచబడలేదు:

వృక్షంవంటి మనోహరమైన పద్యాన్ని;
నేనెన్నడు చూడనని నేననుకుంటాను
వేసవికాలంలో ఆ వృక్షము ధరింపవచ్చు
దాని కొప్పులో రాబిన్ యొక్క గూడును.

ఒక చెట్టు ఎవని గుండెలో కురియు మంచు పడింది,
అది వానతో సన్నిహితంగా జీవిస్తుంది;
ఒక చెట్టు దేని ఆకలిగొన్న నోరు ఒత్తిందో
భూమియొక్క మధుర ధారల రొమ్ముకు విరుద్ధంగా.

ఒక చెట్టు దినమంతా దేవుని వైపు చూస్తుంది
ప్రార్థించడానికి దాని ఆకు చేతులను ఎత్తుతుంది,
నావంటి అవివేకులచే పద్యాలు వ్రాయబడతాయి
అయితే దేవుడు మాత్రమే చెట్టును చేయగలుగుతాడు.[1]

**ఆయన మానవాతీతుడు**

నరమాత్రులు ఎవరో ప్రసాదించిన వస్తువులను వాడుకుంటారు, ఆకాశాన్నంటే గోపురాలు శబ్దంకంటే వేగంగా పయనించే విమానాలను నిర్మించుకోగలరు. ఏదియె లాగున్నా, లోకాన్నే నిర్మించే వ్యాపారంలోనికి వెళ్లడానికి మానవులు ఎన్నడు తెగించలేదు. మనం ఎరిగినట్టి విశ్వాన్ని రూపించగలవారు, నిజంగా, మానవాతీతులై ఉండాలి. స్పష్టంగా, సృష్టించిన దేవుడు మానవాళి కంటే అనంతంగా అధికుడైయుండాలి.

**ఆయన మహా శక్తిగలవాడు**

మహత్తరమైన గ్రహాలనుగూర్చి ఒకడు చదువునప్పుడు (మన భూమి 6,592,000,000,000,000,000,000 టన్నుల బరువు తూగుతుంది) అదృశ్యమైన హస్త బలముచే తమ గమనాల్లో నిలపబడతాయి. గనుక దేవుడు సర్వశక్తుడన్న విషయం బైబిలుచే చెప్పబడనవసరం లేదు. విదితంగా, దేవునికి ఎంత శక్తి ఉందో అంతటి వ్యక్తిని ఊహించడం నరమాత్రునికి కష్టతరమైయుంటుంది.

**ఆయన క్రమమైనవాడు**

రాత్రి, పగలు; వేసవి, శీతాకాలాలు తిరిగి రావడం, గ్రహణాలు ఎప్పుడు కలుగుతాయో ముందుగనే చెప్పగలగడంవంటి వాటిని ఒకడు గమనించినప్పుడు, "నేను దేవుణ్ణి ఎన్నడూ చూడకపోయినా, ఆయన ఎగుడు దిగుడైనవాడు కాడని నేనెరుగుదును; ఆయన క్రమము చట్టమునకు దేవుడైయున్నట్టు నేనెరుగుదును."

**ఆయన ఒక్కడే**

క్రమమైన యింటిగుండా ఒకడు నడచిపోతుండగా, కంటికి కనబడని యింటి వానిని గూర్చి కొంత తెలిసికొనియుండడం మాత్రమే గాక, ఒకనికి విరుద్ధంగా పనిచేసే మరియొకడు, అంటే, యిద్దరు కాపలావారు లేరని కూడా తెలుస్తుంది. ఆ యింటిని కాయువానికి ఎంతమంది సహాయకులున్నారో అతనికి తెలియకపోవచ్చు. అయితే ఒక మనస్సు, దాని నడిపింపు యింటి అంతటిలో అతనికి కన్పిస్తుంది. అలాగే, ప్రకృతిలో ఉన్న క్రమము, సంఘీభావము – దేవుడు ఒక్కడని ఆయనకు ఒకే మనస్సు ఉందని తార్కిక జ్ఞానం దృఢపరుస్తుంది.

### దేవుడు మంచివాడు

మానవ దృష్ట్యా, కొన్ని ప్రతికూలమైన సంభవాలు ప్రకృతిలో కలుగుతాయి – తుఫానులు, వ్యాధి బాధలు, మరణం వంటివి – వివరింప వీలుపడనివై ఉన్నాయి. ఏది యెలాగున్నా, దుఃఖకరమైన వాటిని అధిగమించి ఎంతో హెచ్చుగా మానవుని క్షేమాన్ని గూర్చి ఎవరో ఆలోచిస్తున్నారనే రుజువులున్నాయి. విత్తువానికి విత్తనం, తినడానికి ఆహారం, ఆకాశంనుండి వర్షం, ఫలవంతములైన రుతువులు, హృదయాన్ని ఆనందంతో నింపుతున్నాడంటే, ఆయన ఉత్తముడై, దయగలవాడై ఉండాలి. అలాటి దయగల అనుగ్రహం యొక్క గురుతులు దుష్టుడగు దేవునినుండి రావు గనుక – కీడుయొక్క ప్రశ్నలకు జవాబు చెప్పలేకపోయినా, – దేవుడు ఉత్తముడని ఒకడు చెప్పవలసియుంటాడు.

### ఆయన అందాన్ని యిష్టపడతాడు

ఆయన ఉత్తముడనే రుజువులవలెనే, దేవుడు అందాన్ని యిష్టపడతాడనే రుజువులు సృష్టి నిండా ఉన్నాయి. సృష్టిలో కొన్ని వికారమైనవి ఉన్నా – అవి తార్కిక జ్ఞానంతో వివరించడానికి వీలుపడకపోయినా ప్రకృతి సౌందర్యం ఎంత అధికంగా ఉందంటే – "దేవుడు అందమైన వాటిని ప్రేమిస్తాడు!" అని అశ్చర్యాన్ని వ్యక్తపరచక ఉండలేం. గులాబి నలుచదరంగా రంగు, సువాసన లేకుండ చేయబడవచ్చు, నైటెంగ్‌లు స్వరం లేకుండగనే చేయబడియుండవచ్చు; కండ్లు కొట్టబడకుండగనే నిర్మింపబడియుండవచ్చు, పెదవులకు చిరునవ్వులు లేకుండగనే బిగింపబడియుండవచ్చు. కొన్ని ప్రశ్నలకు జవాబు చెప్పలేక పోయినా, దేవుడు సౌందర్యాన్ని ప్రేమిస్తాడని దృఢపరచే ఎంతో ఎక్కువైన రుజువు ఉంది.

### ఆయన నీతిపరుడు

మానవ దేహానికి నిర్మాణకుడు ఎలా ఉండవలసియుంటాడో, మానవ మనస్సాక్షికి కూడా అలాగే నిర్మాణకుడు ఉండియుంటాడు. తప్పు, ఒప్పుల జ్ఞానం మృతతుల్యమైన పదార్థం పుట్టించినట్టు భావించ వీలుపడదు. అటువలెనే, మనస్సాక్షికి నిర్మాపకుడైయున్న దేవుడు తానే, తప్పు, ఒప్పులు జ్ఞానం లేనివాడని భావించ వీలుపడదు. మరల రుజువు స్పష్టంగా ఉంది: మర్త్యుడగు మనిషికి దేవుడు కన్పించకపోయినా, తనను నిర్మించినవాడు నీతిపరుడని నరునికి తెలుసు.

## బయల్పాటువలన దేవుని ఎరుగుట

ప్రకృతి యొక్క వెలుగులో దేవుని గూర్చిన అనేక సత్యాలు దృఢంగా తెలిసికోగలిగి యుండగా, దేవుని ఎలా సేవించాలనే సంగతి మాత్రం ఏ కొండ ప్రక్కన వ్రాయబడలేదు సరిగదా, అది ఆకాశంలో మెరిపించబడలేదు. ప్రత్యేకమైన ప్రత్యక్షత లేకుండ మానవారంభాన్ని గూర్చి కొంతవరకు తెలిసికోవచ్చును గాని, మానవ బాధ్యత, మానవ

గమ్యం అనేవాటిని మాత్రం అలా తెలిసికొన వీలుపడదు. మత సంబంధంగా, మార్గము నేర్పరచుకొనడం నరుని వశంలో లేదు.

ప్రకృతి నరుని అవసరతలను ముందుగా చూచినట్టుంది, అందులో వాని సంతృప్తి కొరకు భారీ ఎత్తున ఏర్పాట్లు చేయబడ్డాయి. గాలి ఊపిరితిత్తుల కొరకు, ఆహారము కడుపు కొరకు, ఒంటరి తనాన్ని పోగొట్టడం కొరకు భార్య అనే ఏర్పాట్లు జరిగాయి. అలాటి దయగల ప్రకృతి మానవుని మత సంబంధమైన అవసరతలు తీర్చకుండ విడువదు. మానవుని కొరకు ప్రకృతిలో యింత ప్రసాదింపబడగా, మానవుని మహా గొప్ప ఆవశ్యకతను తృప్తిపరచడానికి అవసరమైనవి లభ్యం కాలేదంటే ఒకడు బహుగా ఆశ్చర్యపడవలసి యుంటుంది.

ఒకడు ఎదురు చూచే విధంగానే, నరునికి దేవుడు ప్రత్యేకమైన విధానంలో తన్ను తాను బయలుపరచుకొన్నట్టు ఆధారపడదగిన చరిత్ర స్థిరపరుస్తోంది. తొలిగా యిది నోటి మాటద్వారాను, తరువాత కలలు దర్శనముల ద్వారాను, తరువాత రాళ్ళపై లిఖిత పూర్వక చట్టాల ద్వారాను, అటు తరువాత గ్రంథస్తం చేయబడిన చట్టాలు యివ్వబడ్డాయి. నరుడు తానుగా ఏమి ఎరుగలేడో దేవుడు దానిని వానికి క్రమంగా బయలుపరచాడు. కడకు, దేవునియొక్క ముందు అలోచన, మంచితనం, శక్తి, ప్రేమ అనేవి తన కుమారుని మానవ శరీరాకారంలో పంపడంవలన ప్రదర్శించాడు. దేవుని కుమారుడు ఇమ్మానుయేలు, "దేవుడు మనకు తోడు," అవతరించడానికి యిష్టపడ్డాడు. పైగా, ఆయన తన్ను తాను *Go'el* విమోచకుడుగా చేసికొని, మన అపరాధములకు పరిహారము కలుగుటకై మన అందరికొరకు మరణించాడు. ఆయన పునరుత్థానమును, జీవమును – సమృద్ధియైన జీవమైయున్నట్టు ఎంత ఆనందంగా మనం చదువుతాం!

## ముగింపు

మానవ ఆరంభం, బాధ్యత, మహిమ నిరీక్షణను పరిపూర్ణంగా బయలుపరచినవాని వద్దకు సాధారణ మానవ హృదయాలు ఈడ్వబడతాయి. అవి సిలువ దృశ్యంవలన పట్టబడి, పునరుత్థానము యొక్క వైభవముచేత తేజరిల్లుతాయి. ప్రకృతిలోని ఉత్తమమైన, రమ్యమైన ఈవులన్నీ అతి శ్రేష్ఠమైన agape ప్రేమారూపము క్రింద బలాదూరై ఉండి పోతాయి. అద్వితీయ సత్య దేవుడైన ఆయనను, ఆయన పంపిన యేసుక్రీస్తును ఎరుగుటయే నిత్యజీవం. మనం ఆరాధించే దేవుడు ఆయనే.

---

సూచనలు

[1]Joyce Kilmer, *TREES & Other Poems* (Garden City, N.Y.: Doubleday & Co., 1914), 19.

# జవాబు చెప్పబడని ప్రశ్నలు

నరుడు తన మనస్సును ఉపయోగించి దేవుడు ఉన్నాడని తెలిసికోగలడు. ఏది యెలాగున్నా, భూలోకానికి సమాచారాన్ని దిగుమతి చేసికొనకుండ, తన అతి ప్రాముఖ్యమైన ప్రశ్నలకు జవాబు లేని పేదగా ఉంటాడు.

## విశ్వం యొక్క ఆరంభం

ఏదైనా ఆధారములేక నరుడు, ఈ విశ్వం ఉనికిలోనికి ఎలా వచ్చిందో ఎరుగలేడనేది విదితమే. విశ్వం గుంజులోనుండి వచ్చిందని, మరియు భూమి రెక్కలుగల గుడ్డు పగలడంతో ఏర్పడిందని మోషే యొక్క ఐగుప్తు ప్రొఫెసర్లు బోధించారు. పదార్థం విశ్వానికి మూలమని అరిస్టోటల్ ఉపదేశించాడు. "తటాలున సంభవించునట్టి పరమాణువుల సమూహపు" ఫలితంగా విశ్వం ఏర్పడిందని ప్రాచీన గ్రీకు తాత్వికుడైన జెనో అన్నాడు. స్ప్రింగువంటి అస్పష్టముగానుండెడు మబ్బులు క్రమేణా గ్రహణమువలె ఘనీభవించాయని 1796లో ఫెరే లాప్‌లాస్ అన్నాడు. సూర్యునినుండి పడిపోయే ఎగురుడు పదార్థం క్రమేణా చల్లబడి గ్రహాలుగా ఏర్పాడ్డాయని 1900ల్లో ఎఫ్. ఆర్. మౌల్టన్ మరియు టి. సి. చాంబర్‌లిన్ స్థిరపరచారు. 1960లో, హైడ్రోజన్ వాయువునుండి విశ్వం పరిణామం చెందినదని స్థిరంగా చెప్పబడింది.

విశ్వానికి సంబంధించిన ఊహలన్నీ, పదార్థం యొక్క వృద్ధిగానే చర్చింపబడినట్టు గమనించవచ్చు. అయితే పదార్థం ఉనికిలోనికి ఎలా వచ్చిందో అది చర్చింపబడలేదు. పదార్థం గుజ్జో, రెక్కలుగల గుడ్డో, స్ప్రింగ్‌వంటి అస్పష్టమైన మబ్బులో, పరమాణువులో, లేక సూర్యునినుండి కూలివచ్చిన కుప్పో, లేక హైడ్రోజన్‌నో – ఏ ఒక్కడును ఆ పదార్థం ఎలా కలిగిందో వివరించలేడు. పలు రకాలైన వాయువుల "ప్రారంభపు అవ్యక్త స్థితి" నుండి పదార్థం వచ్చియుంటుందని పండితులు ఊహిస్తారే గాని, ఆ వాయువులకు ఆరంభమేదో వారు వివరింపలేదు. ఆ వాయువులు అక్కడ ఉన్న తరువాత ఏమి జరిగియుంటుందో వారు ఊహిస్తారు. హైడ్రోజను అసలైన వాయువు అని ఊహించి వారు దాన్ని గుర్తిస్తారు. "వాస్తవంగా, దానికి ముందుగా ఏదో ఉండి తీరాలి" దానికి ముందుగానున్న ఒకానొకటి ఏమి, అది ఎలా ఉనికిలోనికి వచ్చింది అనే విషయాలు విజ్ఞాన శాస్త్రవేత్తలకు తెలియదు. విశ్వం యొక్క ఆరంభాన్ని గూర్చి పండితులు ఏమి చెప్పారో చదివిన మీదట, తాను ప్రారంభించిన చోటునుండి పరిష్కారానికి సమీపంగా రానే లేదు.

పరిమితియైన మానవ వివేకంవలన మానవులకు లభ్యమయ్యే ఆధారాలతో సమస్య పరిష్కరింపబడలేదనే సాకు చెప్పబడవచ్చు. విశ్వం ఎలా వచ్చిందో తనకు తెలియదని

నరుడు అంగీకరించి తీరాలి. భూలోకానికి వెలుపటినుండి సమాచారం అందింపబడకుండ ఎరుగగలిగే మార్గం లేక నిరీక్షణ వానికి లేదు.

## నరుని ఆరంభం

తాను ఎలా ఉనికిలోనికి వచ్చాడో సహాయము లేకుండ మనిషి ఎరుగలేడని తెలుస్తుంది. "అవలక్షణమైన చిన్న పాలియోసినే ఎలుక" "మానవ జాతి యావత్తుకు పితామహుడైయున్నట్టు" ఇరవైయవ శతాబ్దంలో చెప్పబడింది. ఈ ఎలుకకు ముందటిది "బ్రతికి బ్రదకనట్టు ప్రాణమున్న మెత్తని పదార్థం" యొక్క పుట్టుపూర్వోత్తరాలు దాటింప బడతాయి. "ఈ మెత్తని పదార్థం జీవమున్న కణముల రసానికి సంబంధించిన," ఆరంభ కొలనులనుండియు, ఆ రసాలు నిర్జీవమైన రసాయనాలనుండియు, ఆ రసాయనాలు హైడ్రోజన్ వాయువునుండియు వచ్చినవన్నా, మానవుని ఆదికి సంబంధించిన ప్రశ్నకు యింకను జవాబు చెప్పలేదు. మనిషిని హైడ్రోజన్ దగ్గరకు కుదించామనుకో, హైడ్రోజన్ యొక్క ఆది ప్రశ్నతోనే మిగిలిపోతుంది. విశ్వాన్ని గూర్చిన ప్రశ్నకు ఎలా జవాబు చెప్పలేదో, నరుని ఆరంభాన్ని గూర్చిన ప్రశ్నకు అలాగే జవాబు చెప్పలేదు.

## నీతి - సన్మార్గం

తగిన ఆధారము లేక నరుడు సన్మార్గపు విధానాన్ని ఎరుగలేడని తెలుస్తుంది. స్వభావసిద్ధంగా, తప్పు, ఒప్పులను గూర్చిన కొన్ని వాస్తవాలు నరుడు ఎరుగును; అయితే అలాటి తెలివి మారెడు స్వభావముగలది, చాలనిదియునైయుంటుంది. నిజమైన నైతిక విధానాన్ని నిర్మించలేని మానవ అసమర్థత. నీతి విషయములో దేవుడు ఆజ్ఞాపిస్తాడని గ్రీకు తాత్వికులైన సోక్రటీస్, ప్లాటో అనేవారు నిరీక్షించేలా చేసింది.

తన సొంత తార్కిక జ్ఞానం యొక్క వెలుగుచే మనిషి నడిపించబడినప్పుడు, అతని చట్ట సముదాయం దాదాపు ఎల్లప్పుడు స్వార్థపరమైనదియు, స్వనాశనం చేసికొనునదియునై ఉంటుంది. అనేక జనములలో, పగ తీర్చుకొనడం, శత్రువులను నాశనం చేయడం ఆచరింపబడుతుంది. దయ చూపించడమనేది బలహీనతగా ఎంచబడుతుంది. అసత్యము లేక అబద్ధము కొన్ని సార్లు విజయంగా కన్పిస్తుంది. దోపిడి, మోసము, లోలోపల అంగీకారం పొందుతుంది కొన్ని సార్లు బహిరంగంగా కూడా అంగీకరింపబడుతుంది. త్రాగుబోతుతనం అవమానకరమైనదిగా ఎల్లవేళలా భావింపబడడం లేదు. మరియు జారత్వం లోలోపల అంగీకరింపబడుతుంది బహిరంగంగా చూచి చూడనట్టు జరుగు తుంది. వివాహపు వాగ్దానాలు మీరకూడనివి అని భావించబడడంలేదు. కొందరికైతే ఆత్మహత్య సద్గుణంగాను మరియు దీవెనగాను కన్పిస్తుంది. గర్భ విచ్ఛిన్నాలు, పిల్లలను విడిచి పెట్టడం అనేవి ఆదరణ పొందుతున్నాయి. కొందరి మధ్య భూస్థాపన కార్యాలు త్రాగితందనాలు ఆటలుగా మారిపోతున్నాయి. ప్రజలు ఎలా జీవించాలో అలా జీవించడం లేదు సరిగదా, కనీసం ఎలా జీవించాలో ఎరుగకుండానే బ్రదుకుతున్నారు. భూలోకపు

వెలుపలనుండి ఈ విషయంపై వర్తమానం రాలేదనుకో, అప్పుడు శ్రేష్ఠమైన నైతిక ప్రమాణం ఏదీ అనే ప్రశ్నకు జవాబు లేకయే నిలిచిపోతుంది.

## జీవిత గమ్యం

సహాయం పొందని నరుడు జీవిత గమ్యమేదో ఎరుగలేదని తెలుస్తుంది. జీవించడంలో ముఖ్య ఉద్దేశం అత్యున్నతమైన మేలు కొరకు వెదకడం అనేదానికంటె ఏ సమస్యయు ఎక్కువ శ్రద్ధను పొందలేదు. ప్రాచీనుల మధ్య, మనిషి యొక్క ఉనికికి గల కారణాన్ని గూర్చి దాదాపు మూడు వందల అభిప్రాయాలు రూపొందాయి. అన్వేషణ యింకను పరిశోధనా స్థాయిలోనే మిగిలిపోయింది. వెలుపటనుండి సహాయం లేకుండ, తాను యిక్కడ ఎందుకు ఉంటున్నాడో అనే ప్రశ్నార్థకంతోనే ఎల్లప్పుడు జీవించవలసియుంటాడు.

## దేవునితో సంబంధం

సహాయము పొందని నరుడు దేవుని ఎలా ఆరాధించాలో ఎరుగలేదని తెలుస్తుంది. వెలుపటి సహాయం లేకుండ దేవుడు ఉన్నాడని తెలిసికొనగలడు, కాని తన్ను ఆరాధించి సేవించడంలో దేవుడు ఏమి కోరుకున్నాడో అతడు ఎరుగలేడు. దేవుని ఆరాధించడంలో, మనుష్యుల విఫల ప్రయత్నాలు బహు ధైర్యంగా ఉంటాయి. వెలుపటి సహాయం లేకుండా, దేవుని అనేక దేవతలుగా మార్చే తత్వం మనిషి కలిగియుంటాడు. మన దేశంలో ముక్కోటి దేవతలున్నారని చెప్పుతారు. వెలుపటి నడిపింపు లేకుండ, పదార్థాన్ని ప్రాణమున్నదిగా, వ్యక్తిగా చేసే ఉద్దేశం నరునికి వస్తుంది. రాళ్లకు, చెట్లకు, మేఘాలకు ఆత్మ ఉన్నట్టు అలాటివారు నమ్ముతారు; చచ్చినవారినైనా, బ్రతికినవారినైనా మనుష్యులను పూజింప నారంభిస్తారు. దేవుని యొక్క బోధన లేకుండ, దేవాలయపు ఆరాధనలో జారత్వాన్ని ఒక భాగంగా మనిషి చేస్తాడు. కోపించినట్టు చెప్పబడిన దేవతలను శాంతింపజేయడానికి నరబలులు అర్పించినవాడుగా నరుడు తెలియబడ్డాడు. నరుని తన సొంత మూలాలకు వదలిపెట్టితే, దేవుని ఎలా ఆరాధించి సేవించాలనే ప్రశ్న జవాబు లేకుండానే మిగిలి పోతుంది.

## అమరత్వం

సహాయం పొందని నరుడు అమరత్వాన్ని గూర్చి ఏ నిశ్చయత లేనివాడుగా మిగిలి పోతాడని తెలుస్తుంది. మామూలుగా ఉన్న జనులందరు నిరంతరం జీవించ నిరీక్షిస్తారు, కాని వెలుపటి సహాయం లేకుండ, తరువాత జీవితాన్ని గూర్చిన ఏ యోగ్యతా రుజువు లేదు. యోబు 14:14లో జవాబు లేని ప్రశ్నను మనం యిలా చూస్తాం: "మరణమైన తరువాత నరులు బ్రతుకుదురా?"

## ప్రశ్నలు

మనుష్యుని యొక్క అతి ప్రాముఖ్యమైన ప్రశ్నలు – విశ్వం యొక్క పుట్టుక, నరుని యొక్క ఆరంభం, నీతి లేక సన్మార్గము, అత్యున్నతమైన మేలు, దేవునితో నరుని సంబంధము, అమరత్వము – అనేవాటికి సంబంధించినవై, ఈ ప్రశ్నలకు జవాబులు మానవ తెలివినుండి వచ్చేవి కావు. జీవితం యొక్క అర్థం తెలిసికొనడంలో సహాయం పొందని నరుడు నిస్సహాయుడైయుంటాడు. "తమ మార్గమునేర్పరచుకొనుట నరుల వశములో లేదనియు, మనుష్యులు తమ ప్రవర్తనయందు సన్మార్గమున ప్రవర్తించుట వారి వశములో లేదనియు" యిర్మీయా 10:23లో స్థాపించాడు. జీవితం యొక్క అతి ప్రాముఖ్యమైన ప్రశ్నలకు బదులు చెప్పడంలో మానవ అసమర్థతను గూర్చి లోకంలో మహా మేధావులలో సోక్రటీస్, ప్లాటో, సిసెరో, డెమోక్రిటస్, మరియు జాన్ లాక్ అనేవారు వ్రాశారు.

మానవ అసమర్థత పోటీపడలేనిదిగా కన్పిస్తున్నందున, మానవ భౌతిక అవసరతలను తృప్తిపరచడానికి అకాశమునుండి వర్షమును, ఫలవంతములైన రుతువులను యిచ్చు దేవుడు వాని మానసిక, నైతిక, ఆత్మసంబంధమైన అవసరతల విషయంలో నరుని దరిద్రునిగా విడువడని తార్కిక జ్ఞానం అంటుంది. అందునుబట్టి, వెలుపలనుండి దేవుడు పనికట్టుకొని దేవుని పరిమితి జీవుల అవసరతలను తీర్చడానికి తన సందేశాన్ని అందిస్తాడు. మరో విధంగా చెప్పాలంటే, నరుని పాదములకు దీపముగాను, వాని త్రోవకు వెలుగుగాను ఉండునట్లు మానవాతీతంగా దైవ ప్రేరేపితమైన బయల్పాటు లోకంలోనికి దిగివచ్చేలా చేస్తాడనడం న్యాయ సమ్మతం.

## జవాబులు

నరుడు తన కొరకు ఏమి సరఫరా చేసికోలేకపోయాడో, ఉపకారియైన సృష్టికర్త దానిని అందించాడని బైబిలును పరీక్షించితే తెలుస్తుంది. సాధారణమైన మనిషి జంతువు కంటే ఎంతో అధికుడు, అతడు రొట్టెవలన మాత్రమే జీవింపడు. అతని అత్యున్నతమైన అవసరతలు భౌతికమైనవి కావు; అతని అత్యున్నతమైన అవసరతల వైపుకు బైబిలు నడిపిస్తుంది. మానవ దేహానికి ప్రాణవాయువు అవసరమైనట్టే, మానవ ఆత్మకు బైబిలు కావాలి. జీవానికి, భక్తికి కావలసిన పోషక పదార్థాలన్నిటిని బైబిలు సరఫరా చేస్తుంది.

# దేవునికిని విజ్ఞాన శాస్త్రానికిని ఏకీభావముందా?

హార్డింగ్ యూనివర్సిటీ ప్రొఫెసరైయున్న బెంజమెన్ పియర్స్ యిలా అన్నాడు: "విజ్ఞాన శాస్త్రము, మతము" అనేవి "ఒక యింట పుట్టినవే, మరియు ఆ యిల్లు తనకు తాను వేరుపడినదై ఉండలేదు. వాటికి మధ్య గోచరమయ్యే సంఘర్షణ ఉంది, ఉంటుంది; అయితే, అది మానవ మూలంనుండి కలిగింది, మన తెలివిలోని లోపంనుండి కలిగిందే గాని దాని గొప్పతనంనుండి కలిగింది కాదు." రెండు సమాంతర రేఖలు కలిసికొనడం ఎంత అసాధ్యమో, నిజమైన విజ్ఞాన శాస్త్రం, నిజమైన మతం మధ్య సంఘర్షణ ఏర్పడడం అంత అసాధ్యం. సత్యము తన్ను తాను ఖండించుకోదు. దేవుడు సత్యవంతుడై ఉన్నాడు (ప్రకటన 6:10; యోహాను 14:6), దేవుడు విజ్ఞాన శాస్త్రవేత్తయై ఉన్నాడు, దేవుని కుమారుడు "విశ్వాసానికి కర్త దాని కొనసాగించువాడైయున్నాడు" (హెబ్రీ. 12:2).

ప్రకృతియంతటిలో, బిలాము ప్రవచనంలో ఉన్నట్టే, బలవంతపెట్టబడని అణచి వేయబడని ఆశ్చర్యార్థకముంది: "ఆయాకాలములందు దేవుని కార్యములు ... తెలియ జెప్పబడును!" (సంఖ్యా. 23:23బి). ఆకాశములు వాటిని చేసిన వాని మహిమను వివరిస్తున్నాయని కీర్తన. 97:6లో ఇశ్రాయేలు యొక్క కవి పాడాడు. "పగటికి పగలు బోధచేయుచున్నది" (కీర్తన. 19:2). మానవ విజ్ఞాన శాస్త్రవేత్తలు కనుగొనడంలో అశ్చర్యకరమైన ప్రగతిని సాధించారు. ఘనుడైన శాస్త్రవేత్తయేమో సమస్త పదార్థాలను, సమస్త చట్టాలను రూపించాడు. నరులలో అత్యంత గొప్పవారు సయితము సృష్టిని కావించలేరు; దేవుడు చేసిన వాటినే సాధనాలుగా వారు వాడుకోగలరు. "ఆయన తదుపరి దేవుని ఆలోచనలను వారు ఆలోచింపగలరు." దేవుని యొక్క అలోచనలను వారు ఎంతగా కనుగొంటారో, నేర్చుకోవలసింది యింకా ఎంతో ఉందని వారు ఆశ్చర్యపోతూ ఉంటారు. "–సంగతి మరుగుచేయుట దేవునికి ఘనత సంగతి శోధించుట రాజులకు ఘనత" (సామె. 25:2).

1903లో విల్బర్ మరియు ఆర్విల్లే రైట్ సోదరులు తొలి విమానాన్ని ఎగురజేశారు, వారు మెప్పుకు తగినవారే; అయితే ఎయిరో డైనామిక్స్‌ను ఏర్పాటు చేసిన దేవుడే అధిక మెప్పుకు తగినవాడు. విలియం హార్వే (1628) రక్త ప్రసరణను కనుగొన్నాడు, కాని ప్రాథమిక ఘనత రక్తాన్ని తయారు చేసినవానికి చెందుతుంది. కీర్తన రచయిత యిలా అన్నాడు: "నీవు నన్ను కలుగజేసిన విధము చూడగా భయమును ఆశ్చర్యమును నాకు పుట్టుచున్నవి అందునుబట్టి నేను నీకు కృతజ్ఞతాస్తుతులు చెల్లించుచున్నాను, నీ కార్యములు ఆశ్చర్యకరములు ఆ సంగతి నాకు బాగుగా తెలిసియున్నది" (కీర్తన. 139:14). విజ్ఞాన

శాస్త్రము, మతము ఎన్నడైనా వ్యతిరేకించుకుంటాయనే భావన ప్రకృతి విరుద్ధమైనది. విజ్ఞాన శాస్త్రపు దేవుని గూర్చిన తప్పు ఉద్దేశాలు, మతము యొక్క దేవుని గూర్చిన తప్పు ఉద్దేశాలు ఒకదానితో నొకటి – మోదుకోగలవు – మోదుకుంటాయి, అయితే సత్యం జయిస్తుంది. తన పిల్లలను బట్టి జ్ఞానము న్యాయమని రుజువు పరచబడుతుంది.

తప్పుడు తనం – కోపర్నికస్ యొక్క విధానం మీద తప్పుమోపి, గలిలెయో గలిలెయ్ పట్ల అనుసరించిన రోము యొక్క వైఖరిని బట్టి కొందరు విజ్ఞాన శాస్త్రవేత్తలు మతానికి వ్యతిరేకంగా దురభిప్రాయం పెంచుకున్నారు. కోపర్నికస్ యొక్క హెలియో సెంట్రిక్ (సూర్య – కేంద్రమైన) లోక విధానాన్ని గలిలెయో స్థిరంగా నమ్మాడు. అది 1543లో నికోలాస్ కోపర్నికస్చే ప్రతిపాదింపబడింది. "హోలీ ఆఫీస్" రోములోనుండి 1616లో కోపర్నికస్ సిద్ధాంతానికి విరోధంగా ఒక శాసనం జారీ చేసింది. ఎందుకంటే విశ్వానికి భూమి కేంద్రమైయున్నదనే కథోలిక్ సంఘం యొక్క గ్రహింపును (కోపర్నికస్) సిద్ధాంతం ప్రతిఘటించింది. గలిలెయో యొక్క రచనలు చట్ట విరుద్ధమైనట్టు ప్రకటింపబడ్డాయి, జీవిత కారాగార శిక్ష అతనికి విధింపబడింది – "తప్పు బోధను తీవ్రంగా అనుమానించి" – ఆ శిక్షావిధి త్వరలోనే యింట బందీగా మార్చబడింది.[1]

దీనికి భిన్నంగా, తప్పుడు విజ్ఞాన శాస్త్రవేత్తలు కొందరు మతస్థులను దూరం చేశారు. అది ఏ రంగంలోనైనా, సత్యం సత్యమే – అయితే దురభిప్రాయంవలనగాని లేదా విరోధ భావంవలనగాని అది తరచుగా ఆటంకపరచబడుతుంది. "అది ఎక్కడనుండి వచ్చినా, ఎంత ఖరీదైనా, సత్యాన్ని వెదకు" అని డా. స్పారో అన్నాడు. "మీరు సత్యమును గ్రహించెదరు, అప్పుడు సత్యము మిమ్మును స్వతంత్రులుగా చేయును" అని అతని కంటె అధికుడు వాగ్దానం చేశాడు (యోహాను 8:32). విజ్ఞాన శాస్త్రంలో ఉన్నట్టే, మతంలో ఉన్న సత్యము మనుష్యులను ఏమియు ఎరుగని స్థితినుండి మూఢ నమ్మకాలనుండి, వ్యాధినుండి మరియు అంధకారంనుండి విడిపించుతునే లేక స్వతంత్రులుగా చేస్తూనే ఉంటుంది.

మతంలో సత్యమనబడేదంతా క్రీస్తునుండి కలిగింది కాదు. అందువలన యోహాను యిలా హెచ్చరించాడు: "ప్రియులారా, అనేకులైన అబద్ధ ప్రవక్తలు లోకములోనికి బయలు వెళ్లియున్నారు గనుక ప్రతి ఆత్మను నమ్మక, ఆయా ఆత్మలు దేవుని సంబంధమైనవో కావో పరీక్షించుడి" (1 యోహాను 4:1). పేతురు కూడా అలాగే చెప్పాడు: "మరియు అబద్ధ ప్రవక్తలు ప్రజలలో ఉండిరి. అటువలెనే మీలోను అబద్ధ బోధకులుందురు; వీరు తమ్మును కొనిన ప్రభువును కూడ విసర్జించుచు, తమకుతామే శీఘ్రముగా నాశనము కలుగజేసికొనుచు, నాశనకరమగు భిన్నాభిప్రాయములను రహస్యముగా బోధించుదురు" (2 పేతురు 2:1). దేవుడు భూమిని క్రీ.పూ. 4004లో చేశాడని ఏ మతస్థుడైనా చెప్పినప్పుడు, రుజువు చేయలేని మాటలు చెప్పాడన్న మాటే, "ఆదియందు" దేవుడు దానిని చేసినట్టు ఆయన చెప్పాడు (ఆది. 1:1). ఎప్పుడైనా సరియైనది అదే.

అలాగే, విజ్ఞాన శాస్త్రంలో సత్యమని చెప్పబడినదంతా విజ్ఞాన శాస్త్రం కాదు. అందులో ఎక్కువ భాగం విజ్ఞాన శాస్త్రం (వాస్తవికమైన జ్ఞానం) కానట్టును, కేవలం అది మానవ ఊహ మాత్రమే అయ్యున్నట్టును కనుగొనబడింది. "తనంతట తానే ఉద్భవించెడి"ది

విజ్ఞాన శాస్త్రంగా భావింపబడిన కాలముంది. ఒకప్పుడు చూపునకు న్యాయమైనట్టు గోచరించిన సిద్ధాంతం ప్రకారం "కప్పలు, ఈగలు, రక్తం పీల్చే చిన్న యీగలు, బురద, మట్టినుండి వచ్చాయని; తేనెటీగలు దూడ మాంసంలోనుండియు; పేడపురుగు కంచర గాడిద మాంసంనుండియు; తేళ్లు ఎండ్రకాయలు లేక పీతలనుండియు వచ్చినట్టు" వి.జె. ఓబ్రియన్ సంక్షిప్తం చేశాడు. "బైబిలు యొక్క ప్రాణ సృష్టి అనే మాసిపోయిన కథ"ను నమ్మవద్దని వెలిగింపబడిన క్రైస్తవుడు తప్పు విజ్ఞాన శాస్త్రాన్ని అంగీకరించియుండి నట్టయితే, తన ప్రభువుకు అతడు కనుపరచే ప్రభు భక్తి విషయంలో మనం ఏమను కొంటాం? "అంగీకరింపబడిన విజ్ఞాన శాస్త్రాన్ని" తన దేవతగా – ఒకడు చేసికొన్నాడని – క్రీస్తు తన పన్నాగంలోనికి సరిపోయినట్టయితే, అతడు క్రీస్తును "అంగీకరింపబడిన విజ్ఞాన శాస్త్రం" వెనుకకు తన్ను తానే మరల్చుకొన్నట్టయితే, విశ్వాస రహితుడైనవాడు ఎంత కలవరపడతాడో!

విజ్ఞాన శాస్త్రం తల్లక్రిందులయ్యింది. తనంతట తానే ఉద్భవించుననునది నిరాకరింప బడింది. తాము తప్పే అని విజ్ఞాన శాస్త్రవేత్తలు అంగీకరించారు. వెనుకకు తిరిగిన ముఖాల్లో కొన్ని తమ నిరీక్షణకు విరోధంగా వెళ్లాయి, అయితే అది వారు చేయక తప్పలేదు. థామస్ హక్స్లే యీలా వ్రాశాడు, "ప్రాణం (జీవం) ప్రాణంనుండి వస్తుందన్న సిద్ధాంతం అన్నిటిలో విజయవంతమైయుంది." మనము ఎవనియందు "బ్రదుకుచున్నాము, చలించుచున్నాము, ఉనికి కలిగియున్నామో" ఆయననుండి సమస్త ప్రాణం వచ్చిందని బైబిలు బోధించినందున (అపొ. 17:28) ఆ దుష్టభావమైన విజ్ఞాన వాదాన్ని వారు నిరాకరించలేదు. కాని కేవలం సృష్టియొక్క నిరూపణవలననే వారలా చేశారు. క్రైస్తవునికి, సృష్టికి ప్రభువును మన సొంత సహోదరుడై పరిపూర్ణుడగు క్రీస్తునందలి విశ్వాసమే సత్యమంతటిని నిర్ణయించే ప్రమాణమైయుంటుంది. "అంగీకరింపబడిన విజ్ఞానము" నేడు క్రీస్తును వ్యతిరేకించితే, నమ్మకమైన శిష్యుడు కలతపరచబడడు. అది అంతకు ముందు అలాగే చేసింది; అయితే యేసు క్రీస్తు "నిన్న, నేడు, నిరంతరము ఏకరీతిగా ఉన్నాడు" (హెబ్రీ. 13:8).

నిర్దేవుడైన పైరే సింసన్ డి లాప్లాస్ (1749–1827) ఆదికాండంలో బోధింపబడిన సత్యాలను నిరాకరించి, వాటి స్థానంలో, సృష్టికి "నెబ్యూలార్ హైపోతసిస్"ను జోడించి నప్పుడు అనేకులు తబ్బిబ్బయ్యారు. అనేకమంది విజ్ఞాన శాస్త్రవేత్తలు దేవునితో నడిచేవారు కానందునను, ప్రకృతితో నడిచేవారైనందునను, మానవ రచనలు చదివినట్టు వారు అనుదినం బైబిలు చదవనందునను, వారు సంపూర్ణంగా ఈ క్రొత్త సిద్ధాంతంచేత పట్టబడ్డారు. కేవలం ఖగోళ శాస్త్రం బోధింపబడడం మాత్రమేగాక, భూగర్భ శాస్త్రం నిస్సందేహంగా దానిమీద ఆధారపడేలా చేయబడింది. "ఒక వంద సంవత్సరాలవరకు అది తీవ్రంగా ప్రశ్నింపబడలేదు" అని డబ్ల్యు. డబ్ల్యు. హెరింగ్ అన్నాడు. అయినప్పటికి, అణకువతోకూడిన బైబిలు విశ్వాసులు కలతచెందలేదు. ఎందుకంటే, "వారి విశ్వాసము మనుష్యుల జ్ఞానమును ఆధారము చేసికొనక దేవుని శక్తిని ఆధారం చేసికొని" యుంది (1 కొరింథీ. 2:5).

జ్యోతిష్యం ఒకప్పుడు విజ్ఞాన శాస్త్రంగా పిలువబడేది. ప్రతి ఆస్థానము ఆకాశాలను

వ్యాఖ్యానించే వానిని కూలికి పెట్టుకునేది. బొహిమెయిన్ దేశానికి చెందినవాడై ముఫైఏండ్ల యుద్ధంలో సామ్రాజ్య సైన్యానికి ఫీల్డ్ మార్షల్‌గా ఉన్న ఆల్‌బ్రిచ్ వాలిన్‌స్టిన్, "ఎల్లప్పుడు తన ప్రక్కనే ఉంచుకున్న జ్యోతిష్యునిపై ఎక్కువగా ఆధారపడినట్టు" – రోలిన్ టి. చాంబర్లిన్ రిపోర్టు చేశాడు. వాలిన్ స్టిన్ కొరకు గుర్తింపు పొందిన ఖగోళ శాస్త్రవేత్తయైన జోహెన్నెస్ కెప్లర్ సహితం ఒక జాతకాన్ని తయారు చేసి యిచ్చాడు. ఏదియెలాగున్నా, హెరింగ్ సూచించినట్టు, 1634లో ఎగెర్ వద్ద సంభవించిన తన హత్యనుండి ఆ జాతకాలు ఆ సైన్యాధిపతిని తప్పించుకునేలా హెచ్చరించలేకపోయాయి.

విజ్ఞాన శాస్త్రాన్ని గూర్చిన తప్పుడు భావాలు తీసిపడవేయబడడం మాత్రమేగాక, బైబిలు ఏమి బోధిస్తుంది అనేదాన్ని గూర్చిన కల్ల ఉపదేశాలు సహితం అలాగే చేయబడ్డాయి. మొదటి శతాబ్దంలోనే లోకం అంతమౌతుందని కొందరు తలంచినప్పుడు, క్రొత్త నిబంధన లేఖకులు ఏమి చెప్పారో దానిని వారు అపార్థం చేసికొన్న భావమేగాని, ఆ లేఖకులు నిజంగా చెప్పింది తప్పు కాదు. బైబిలు వారికి సపోర్టు చేస్తుందనే ఊహనుబట్టి లోకం క్రీ.శ. 1000లో అంతమౌతుందని అనేకులు తలంచినప్పుడు – వెంటనే వారు తప్పుగా నిరూపింపబడ్డారు – బైబిలు బోధించిందేమో నిజంగా వారు ఎరుగలేదు. 1843లో విలియమ్ మిల్లర్ యొక్క అనుచరులు ఆరోహణపు దుస్తులను ధరించుకున్నప్పుడు, జీవ పరిణామ వాదులు ఎంత నిజమైనవారైనట్టు, పండితులైనట్టు భావించారో వీరును అలాగే భావించారు. పరిణామ వాదులు సృష్టిని ఎంతగా తప్పు త్రోవకు త్రిప్పారో ఎడ్వెంటిస్టులు బైబిలుకు తప్పుడు వ్యాఖ్యానం చేశారు.

నిజమైన విజ్ఞాన శాస్త్రము, నిజమైన మతానికి సంబంధించి, ఏది అతి ప్రాముఖ్య మైయింది? విజ్ఞాన శాస్త్రం ఎంతటి ఘనకార్యాలను సాధించినా, అది మాత్రం జీవితానికి అంతిమ గమ్యమై ఎన్నడూ ఉండ నేరదు. విజ్ఞాన శాస్త్రము పరిమితమైనది, అది కేవలం ప్రకృతి సంబంధమైన వాటిని మాత్రమే సూచిస్తుంది. నరుడు జంతువుకంటె అధికుడై ఉన్నందున, ప్రకృతి శాస్త్రాలు మానవ అవసరతలన్నీటిని తీర్చలేవు. మతము, అన్నవలె, మానవుని తీసికొని, విజ్ఞాన శాస్త్రం తొట్రిల్లునప్పుడు, వాని ఆత్మ సంబంధమైన అవసరతలను నింపుతుంది లేక పూరిస్తుంది. ఏది చేయడానికి విజ్ఞాన శాస్త్రం సంసిద్ధంగా లేదో, మతం అది జరిగిస్తుంది. విజ్ఞాన శాస్త్రం ఘనమైనదే, మతమైతే, అంతకంటే ఎక్కువైనది. విజ్ఞాన శాస్త్ర వరాలను మనం ఆసక్తితో అపేక్షిస్తాం. అయితే దానికంటె శ్రేష్ఠమైన మార్గముంది. విజ్ఞాన శాస్త్రాన్ని గూర్చిన అపార్థాలు తన మతంనుండి దూరంగా నడిపించినట్టున్నూ, విజ్ఞాన శాస్త్రాన్ని గూర్చిన సరియైన జ్ఞానం తిరిగి మతంవైపుకు నడిపించి దాని శ్రేష్ఠతను గుర్తింపజేసినట్టున్నూ డా. హెన్రీ లింక్ అన్నాడు:

> మానవ జాతికి భౌతిక విజ్ఞాన శాస్త్రాలు ప్రసాదించిన గొప్ప ఉపకారాలు దీర్ఘాయువు, సుఖ జీవితం, భౌతిక బోధలనుండి ఎక్కువైన విముక్తి, అసంఖ్యాకములగు యిష్ట వస్తువులతోను విద్యతోను కూడిన అనుభవాలు ఎన్ని ఉన్నా – జనులు ఎక్కువ సంతోషంగా ఉన్నట్టు గాని, కుటుంబాలు ఎక్కువగా కలిసియున్నట్టు గాని, ప్రభుత్వాలు లేక రాజకీయ గుంపులు అధిక జ్ఞానం కలిగియున్నట్టు గాని, లేక దేశాలు యుద్ధాలకు వెళ్లే అవకాశాలు తక్కువైనట్టు గాని ఏ రుజువు లేదు.[2]

రెండువేల సంవత్సరాల తరువాత, స్వయం త్యాగంలో, అహం ఉపేక్షించుకొనడంలో మాత్రమే ఆనందం పొందవచ్చునని మనోతత్వ శాస్త్రం తెలుసుకుంది. ప్రభువైన యేసు ఎల్లవేళలా కోరినట్టే – స్నేహితులు కావాలంటే, ఒకడు స్నేహితుడైయుండి తీరాలి.

---

సూచనలు

[1]*The 1997 Grolier Multimedia Encyclopedia*, s.v. "Galileo," "Copernicus."
[2]Henry C. Link, *Return to Religion* (New York: Macmillan Co., 1936), 14-15.